ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
8-1-2026 గురువారం సంపుటి: 31 సంచిక: 338 పేజీలు: 12 వెల: 6.50

**చట్టాలు ఉల్లంఘిస్తే వీసాలు రద్దు చేస్తాం**
9లో
**ఉస్మాన్ హాదీ హత్యకు సింగపూర్‌లో ప్రణాళిక**

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సహకరించండి
కేంద్రమంత్రి అమిత్‌షాతో సిఎం విజ్ఞప్తి
కేబినెట్ విస్తరణలోనూ రాష్ట్రానికి అవకాశమివ్వండి
ఆర్థికమంత్రి నిర్మలతోనూ చంద్రబాబు భేటీ



# ఎపిని ఆదుకోండి!

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ఆదుకోండి. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి అమిత్‌షాను కోరారు. బుధవారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణపనులు పరిశీలన అనంతరం ఆయన రాజమండ్రి నుంచి ప్రత్యేక విమానం ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.అక్కడ ఆయన అమిత్‌షా ఆహ్వానం మేరకు డిన్నర్ బేటీకి వెళ్ళారు.ఈ సందర్భంలో తెలంగాణా, ఆంధ్రాల నడుమ జలవివాదాల గురించి ప్రస్తావించారు. తెలుగు రాష్ట్రాల నడుమ వివాదాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇదే సందర్భంలో వచ్చే నెలల్లో జరగనున్న కేంద్ర మంత్రి వర్గంలో ఏపీ ఎంపీలకు కనీసం రెండు మంత్రి పదవుల కేటాయింపు.అమరావతి పోలవరం ప్రాజెక్టులకు త్వరితగతిన నిధుల కేటాయింపు అంశాలు,ఏపీ రాజకీయ పరిస్థితులపై అమిత్‌షాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. సీఎం ఈ రోజే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కలిసి, ఫిబ్రవరిలో పార్లమెంటులో ప్రవేశపెట్టే ఆర్థిక ప్రణాళికలో ఏపీలో ఆయా రంగాలకు సంబంధించి నిధుల కేటాయుంపుపై మాట్లాడే అవకాశం ఉందంటున్నారు.

# భావోద్వేగాలతో ఆటలొద్దు

## నదీజలాలపై రాజకీయాలు చేయొద్దు

ఎపి జీవనాడి పోలవరం కలను సాకారం చేస్తున్నాం
వృధా జలాలను సద్వినియోగం చేసుకుందాం..
నదుల అనుసంధానంతో తెలంగాణకూ లబ్ధి
పోలవరం కుడి కాల్వ ద్వారా కొల్లేరు ప్రాంతాలకు నీరు
వచ్చే యేడాది మార్చికి పూర్తయ్యేలా చర్యలు
రాయలసీమ లిఫ్ట్ పేరుతో రాజకీయం సిగ్గు చేటు
మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు
పోలవరం నిర్మాణ పనులు, పరిశీలన, ఉన్నత సమీక్ష



పోలవరంలో ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న సిఎం చంద్రబాబు

**ఏలూరు/పోలవరం, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టును ఏదో ప్రాంతానికి పరిమితమైన ప్రాజెక్టుగా చూడకూడదని ఈ ప్రాజెక్టు తెలుగు జాతికి నెర్వ్ సెంటర్ లాంటిదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బుధవారం సిఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు సైట్ మొత్తం పర్యటించారు.. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న టన్నెళ్లను.. డయాఫ్రం వాల్, ఇసిఆర్ఎఫ్ డ్యాం పనులను పరిశీలించారు. ప్రాజెక్టు సైటులో అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ సందర్శించారు. నిర్మాణ పనులు ఎలా జరుగుతున్నాయోననే అంశాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించిన అనంతరం ముఖ్యమంత్రి ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అధికారులకు, కాంట్రాక్టు సంస్థకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో వివిధ సూచనలు చేశారు. అనుకున్న సమయానికంటే ముందుగానే పోలవరం నిర్మాణ పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం సిఎం చంద్రబాబు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వీలైనంత త్వరగా పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం. గతంలోనే డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తై ఉంటే రూ.440 కోట్లతోనే నిర్మాణం జరిగేది. ప్రాజెక్టు కూడా త్వరితగతిన పూర్తి అయ్యేది. 2019లో ప్రభుత్వం మారాక పోలవరం ప్రాజెక్టుకు చాలా నష్టం జరిగింది. డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కూడా నాటి ప్రభుత్వం దానిని గుర్తించడానికి చాలా సమయం తీసుకుంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి ఆరేడేళ్ల జాప్యం అయింది. జాప్యంకావడం వల్ల ఖర్చులు పెరిగాయి. డయాఫ్రం వాల్ నిర్మాణానికి అదనంగా రూ.1000 కోట్ల భారం పడింది. వచ్చే ఫిబ్రవరి 15 నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేస్తాం. పోలవరం మెయిన్ డ్యాం దాదాపు పూర్తి అయింది. ఎంబాంక్‌మెంట్ పనులు ఈఏడాది జూన్ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈసీఆర్ఎఫ్ డ్యాం గ్యాప్2 పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించాం. ఇక పోలవరం ప్రాజెక్టులో ప్రధాన పనులను అన్నింటినీ వచ్చే ఏడాది మార్చి >>2



# అదుపులోకి బ్లోఅవుట్

## రంగంలోకి ఓఎన్‌జిసి నిపుణుల బృందం

**రాజోలు, జనవరి 7,ప్రభాతవార్త:** మల్కిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో ఓఎన్జిసి మోరి 5 బోరుబావి నుండి గ్యాస్ లీకేజీ మంటలు అదుపులోకి వస్తోండగా ప్రజారక్షణ పై ఓఎన్జీసి నిరక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహావేశాలు పెలుబుకుతోన్న పరిస్థితి డాక్టర్ బిఆర్ అంబెద్కర్ కోన సీమ జిల్లాలో నెలకొంది. బ్లోఔట్ ప్రాంతానికి రోడ్డు అవసరమని ఓఎన్జీసీ నిపుణుల బృందం కోరడంతో తక్షణమే స్పందించిన అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి రాత్రికి రాత్రి రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. దీంతో ప్రమాద స్థలంలోని శకలాలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇరుసుమండలో గ్యాస్ లీకేజీ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ నెల 9న కోనసీమ బ్లో ఔట్ ప్రాంతాన్ని సందర్శించి... ఏరియల్ సర్వే చేయనున్నట్టు తెలిసింది. ఓఎన్జిసి మోరి 5 బోరుబావి నుండి గ్యాస్ లీకేజీ మంటలు అదుపులోకి వచ్చాయని త్వరలో క్యాపింగ్ పనులు పూర్తవుతాయని ఇరుసుమండ గుబ్బల వారి పాలెం, చింతల పల్లి లక్కవరం గ్రామ ప్రజా నీకానికి పూర్తిగా ముప్పు బెడద తప్పిందని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ రాజోలు శాసనసభ్యులు దేవవరప్రసాద్, ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు విక్రమ్ సక్సేనా, శాంత నూరు దాస్ లు సమావేశం నిర్వహించి గ్యాస్ లీకేజ్ సంఘటన ప్రస్తుత స్థితిగతులపై వివరించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ నరసాపురం నుండి ప్రత్యేక రిగ్గును స్థానికంగా తీసు కుని వచ్చి నియంత్రణ చర్యలు 5 పంపులతో వాటర్ అంబ్రెల్లా గా ఏర్పరచి ముందుగా వేడి తీవ్రతను అరికట్టడం జరి గిందని, నేటి సాయంత్రానికి పూర్తిగా >>2

భూ మాతను రక్షించుకుంటూ

# రైతుల ఆదాయం పెంచాలి

## ఉద్యాన సాగులో వైవిధ్యం.. భూమికి రక్షణ కవచం



విభిన్న రకాల పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలి
గ్రీన్ కవర్ ప్రణాళికల అమలులో ఉద్యానశాఖ కీలకం
అటవీ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులతో డి.సిఎం పవన్

**విజయవాడ, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** భూ మాతను రక్షించుకుంటూ, రైతుల ఆదాయం పెంచే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పండ్ల తోటల్లో విభిన్న జాతుల మొక్కలు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచడంతోపాటు వాతావరణాన్ని రక్షించుకోవచ్చని తెలిపారు. బుధవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో 50శాతం గ్రీన్ కవర్ ప్రణాళికలపై అటవీ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50శాతం గ్రీన్ కవర్ అంశాలపై టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చర్యల్లో భాగంగా ఈ సమావేశం జరిగింది. గ్రీన్ కవర్ పెంపులో ఉద్యాన శాఖ పాత్ర, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం తదితర అంశాలపై పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ "గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 2047 నాటికి రాష్ట్రంలో 50శాతం గ్రీన్ కవర్ సాధన అంశాలను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకోసం అన్ని ప్రభుత్వ రంగ శాఖలు అటవీ శాఖతో సమన్వయంతో ముందుకు వెళ్లాలి. గ్రీన్ కవర్ ఏర్పాటులో ఉద్యానవన శాఖ పాత్ర కీలకం. ఉద్యాన పంటల సాగులో వైవిధ్యం తీసుకురావడం ద్వారా అటు రైతుకీ, ఇటు భూమికీ ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలి. ఒకే పంటలో వివిధ రకాల జాతుల మొక్కలు అంతర పంటలుగా సాగు చేసే విధంగా రైతులను పోత్సహించాలి.సింథటిక్ మందుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించాలి. తద్వారా భూమికి చేవ పెరుగుతుంది. జీవవైవిధ్యాన్ని రక్షించుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, రైతు సాధికారిత సంస్థ ఎగ్జికూటివ్ డైరెక్టర్ విజయ్ కుమార్, నాచురల్ ఫార్మింగ్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు,పిసిసిఎఫ్ పి.వి. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# వెనిజులా చమురు మేమే అమ్ముతాం

9లో

రష్యా, చైనా ఇరాన్‌తో సంబంధాలు తెంచుకోండి: వెనిజులాకు ట్రంప్ వార్నింగ్
యుఎస్ నుంచి చమురు నౌకలను రక్షించడానికి రష్యా జలాంతర్గామి ఎంట్రీ



బుధవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

శాంతిభద్రతలలో

# రాజీలేదు

కఠినంగా వ్యవహరిస్తాం, మహిళలను కించపరిస్తే సహించేది లేదు
అమరావతి, విశాఖ, తిరుపతి ఎకనామిక్ రీజియన్ల సమగ్ర అభివృద్ధి
విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాఫిట్‌లో నడవాలి, మీడియా సమావేశంలో మంత్రి లోకేష్

**విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. 'చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదు. ఆ మేరకు మేం ప్రజలకు హామీ ఇచ్చాం. హామీ మేరకు ప్రజలు మమ్మల్ని గెలిపించారు. దానిని అమలుచేయాల్సిన బాధ్యత మాపై ఉంది. మహిళలను గౌరవించేలా కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్‌లో మార్పులు చేస్తున్నాం. అత్యాచారాలు, దాడులకు పాల్పడినా, మహిళలను కించపరిచినా వదిలిపెట్టేదిలేదు. రాష్ట్రవ్యాప్తంగా రౌడీషీటర్లను ఊరేగిస్తున్నాం. గంజాయి స్మగ్లర్లను కూడా హెచ్చరిస్తున్నా. మేం ఎవరినీ వదిలిపెట్టేది లేదు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం.అలాగే మహిళలను కించపరిస్తే సహించేది లేదు'అని అన్నారు. బుధవారంనాడిక్కడ మంత్రి లోకేష్ మీడియాతో మాట్లాడుతూ 'మాకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే వైఎస్ భారతిపై పరుష వ్యాఖ్యలు చేసిన మా కార్యకర్తపై చర్యలు తీసుకున్నాం. అతను జైలుకు వెళ్లాడు. వైసీపీ ఐదేళ్ల పాటు నాపైన, మా కుటుంబంపైనా సోషల్ మీడియాలో బురద జల్లారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మహిళను కించపరిస్తే ఎంత ఇబ్బంది పడతారో నేను కళ్లారా చూశా. అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాకు రావాలంటే ఒక వయస్సు అనేది ఉంటుంది. అది పాటించడం లేదు. అవన్నీ మేం చర్చిస్తున్నాం' >>2

# నేటి నుంచి 'ఆవకాయ్'

## అమరావతి ఉత్సవాలు

తెలుగు సినిమా, సాంస్కృతిక, కళా, సాహిత్య వైభవాన్ని ప్రపంచానికి చాటడమే లక్ష్యం

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరం అద్భుతమైన కళా సంబరానికి ఆతిథ్యం ఇచ్చేందుకు ముస్తాబైంది. సాహిత్యం, కళాకారులు,సాంస్కృతిక సంప్రదాయాలకు నిలయంగా విరా జిల్లుతోన్న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమ రావతిలో ఘనమైన వారసత్వాన్ని, భాషా ప్రాభవాన్ని, కళా వైభవాన్ని జరుపుకోవడానికి "ఆవకాయ్ " అమరావతి సినిమా, సంస్కృతి, సాహిత్యోత్సవంకి సిద్ధమైంది.సీఎం నారా చంద్రబాబు నాయుడు చొరవతో, మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో రాష్ట్ర పర్యాటక శాఖ, టీమ్‌వర్క్ ఆర్ట్స్ సంయుక్తంగా తెలుగు సినిమా, సాంస్కృతిక, సాహిత్య వైభవాన్ని ప్రపంచానికి చాటడమే లక్ష్యంగా విజయవాడ వేదికగా కృష్ణా నది తీరాన ఉన్న పున్నమి ఘాట్ మరియు భవానీ ఐలాండ్ లో నేటి (జనవరి 8) నుండి ఆవకాయ్ అమరావతి ఉత్సవాలు 3 రోజుల పాటు(జనవరి 10 వరకు) ప్రజలను కనువిందు చేయనున్నాయి. సినిమా ప్రదర్శనలు, సాహిత్య చర్చలు, కవితా పఠనాలు, సంగీతం, నృత్యం, నాటకాలు, వర్క్ షాప్ లు, సాంస్కృతిక భాషణలు, ఆధునిక కళా ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాద >>2



కోనసీమ జిల్లా రావులపాలెంలో ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో భోగిపండ్ల ఉత్సవం

# పల్లెల్లో సంక్రాంతి శోభ షురూ!

గోదావరి జిల్లాలో ప్రారంభమైన హడావిడి
గ్రామాల్లో, మండల కేంద్రాల్లో సంబరాలు
పందెం కోళ్లు సిద్ధం... బరులు రెడీ
విదేశాల నుంచి సైతం రాక మొదలు
కోడిపందాలు అరికట్టడంపై పోలీసుల నజర్
డ్రోన్ కెమెరాలు, ప్రత్యేక బృందాలతో నిఘా

**ఏలూరు, జనవరి, 7 పశ్చిమగోదావరి జిల్లా ప్రభాతవార్త బ్యూరో:** గోదావరి జిల్లాలో సంక్రాంతి శోభ ఇప్పటికే ప్రారంభమైంది గ్రామాల్లో హరిదాసుల ఆలాపనలు, గుమ్మం ముందు గంగిరెద్దుల పలకరింపులు, వాకిట్లో రంగురంగుల ముగ్గులతో ఏడాదికి ఒకసారి వచ్చే పల్లె పండుగ సంక్రాంతి హడావిడి ఇప్పటికే ప్రారంభమైంది. సంక్రాంతి వస్తుందంటే చాలు గోదావరి జిల్లాలంతా పండుగ రంగుల్లో మునిగిపోతాయి. ఇళ్ల ముందే కాదు, గ్రామాల వీధుల్లోనూ, మండల కేంద్రాల్లోనూ సంబరాల సందడి కనిపిస్తుంది. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు అన్నీ ఒకదానికొకటి పోటీపడుతూ ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటాయి.



ఈ ఏడాది కూడా సంక్రాంతి రాకముందే గోదావరి జిల్లాలు పండుగకు స్వాగతం పలుకుతున్నాయి.ఈకోవలోనే అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం పట్టణం సంక్రాంతి సంబరాలతో మురిసి పోయింది. రావులపాలెంలోని ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో భోగి పండ్ల ఉత్సవం, సంక్రాంతి వేడుకలు అత్యంత సంప్రదాయ >>2

8-1pg2exHMNWJQE 2_8-1pg2exHMNWJQE.qxd 07/Jan/26 11:45 PM Page 1





బుధవారం పోలవరం ప్రాజెక్టు పనులపై మీడియాతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు

# భావోద్వేగాలతో ఆటలొద్దు

>> నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకువస్తాం. వినియోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. **పునరావాస పనులకు యాక్షన్ ప్లాన్:** పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులను 12 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు యాక్షన్ ప్లాన్ పెట్టుకుని దానికి అనుగుణంగా పనులు చేపడతారు. పునరావాసం కోసం అవసరమైన భూ సేకరణ కూడా త్వరితగతిన చేపట్టాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టు కేంద్రంగా అతిపెద్ద ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ఏర్పాటు చేయబో తున్నాం. పోలవరం కుడి, ఎడమ కాలువలు. టన్నెళ్ల ద్వారా కనెక్టివిటీ పెంచుతాం. ఎడమ కాలువ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ వరకు పోలవరం నీళ్లను తీసుకెళ్తాం. విశాఖ, అనకాపల్లి జిల్లాలను సస్యశ్యామలం చేస్తాం. అలాగే పోలవరం కాలువల ద్వారా పారే గోదావరి జలాలతో దారి పొడుగునా ఉన్న మైనర్ ఇరిగేషన్, చెక్ డ్యాంలను నింపుతూ వెళ్తాం. ఇక పోలవరం కుడి కాల్వ ద్వారా గోదావరి జలాలను కొల్లేరు వరకు తీసుకెళ్లేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాం. ఐదేళ్ల కాలంలో గత ప్రభుత్వం కేవలం 2 శాతం పనులు మాత్రమే పూర్తి చేసింది. పట్టిసీమ ప్రాజెక్టుపై విమర్శలు చేశారు. పట్టిసీమ లేకుంటే రాయలసీమకు నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు. ఉద్యాన రంగం అభివృద్ధి చెందుతోంది. పోలవరం పూర్తి కావాలి నదులు అనుసంధానం చేయాలి. కరువు రహితంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి ఇది నా కల అని సిఎం వివరించారు.

**ప్రజా ప్రయోజనాల విషయంలో రాజకీయాలు తగదు:** "2014-19 మధ్య కాలంలో ఇరిగేషన్ కోసం రూ.65 వేల కోట్లు ఖర్చు పెట్టాం... వైసిపి కేవలం రూ. 12 వేల కోట్లు ఖర్చుపెట్టింది. రాయలసీమలో 2014-19 మధ్య కాలంలో రూ.12 వేల కోట్లు ఖర్చుపెట్టాం... వాళ్లు కేవలం రూ.2 వేల కోట్లు ఖర్చు పెట్టారు. ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తున్నారని ప్రతిపక్షంలో ఉండగా తాను పర్యటనలు చేస్తుంటే... నాటి ప్రభుత్వం అరెస్ట్ చేసింది. పోలవరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం నలుమూలలకు నీటిని అందించేలా ప్రణాళిక చేసుకోవచ్చు. సమర్థ నీటి నిర్వహణతో 368 టిఎంసిల నీళ్లు రాయలసీమ రిజర్వాయర్లల్లో ఉన్నాయి... చాలా సంతోషంగా ఉంది. ఒక పంటకు నీళ్లవ్వలేని నెల్లూరు జిల్లాలో రెండు పంటలకు నీరు ఇచ్చే పరిస్థితి వచ్చింది. రెండు రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయడం సరికాదు. తెలంగాణలో దేవాదుల, కల్వకుర్తి, మాధవరెడ్డి లిఫ్ట్ స్టార్ట్ చేశాను. కృష్ణా డెల్టా ఆధునీకరణతో 20 టిఎంసిల నీటిని పొదుపు చేసి... బీమా లిఫ్ట్ పూర్తి చేశాం. ఆర్డీఎస్‌కు నీళ్లు రాకపోతే... జూరాల నుంచి లింక్ కెనాల్ ద్వారా మహబూబ్ నగర్ జిల్లాలో 40 వేల ఎకరాలకు నీళ్లందించాం. గోదావరి పైనా తెలంగాణలో అలీసాగర్, గుత్ప ప్రాజెక్టులు చేపట్టాం. హైదరాబాద్ నగరానికి సాగర్ జలాలు అందించాం. తెలుగుజాతి కోసం హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశాం. గోదావరిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి... దేవాదుల ప్రాజెక్టు విస్తరించుకుంటే ఇబ్బంది లేదు. పోలవరం నీళ్లను మేం వాడుకుంటే అభ్యంతరం వ్యక్తం చేయడం సబబేనా..? పోలవరం నీళ్లను వినియోగించుకుని కృష్ణా జలాలను పొదుపు చేసుకుంటున్నాం. ఈ పొదుపు చేసిన నీటిని సీమకు మళ్లిస్తున్నాం... అన్నీ కలిసి వస్తే... అవసరమైతే తెలంగాణ కూడా నీళ్లు ఇవ్వవచ్చు." అని చంద్రబాబు వెల్లడించారు.

**అబద్దాన్ని వందసార్లు చెబితే నిజమవుతుందా...?**

"రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుపై కొందరు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఓ అబద్దాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందా.? రూ.3825 కోట్లను రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు మంజూరు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ప్రాజక్టు పనులను ప్రారంభించారు. సరైన అనుమతులు లేకుండా పనులు ప్రారంభించారని జరిమానా కూడా పడింది. ఆ పనులను ఆపేయాలని ఎన్జీటీ ఆదేశించింది. రూ.900 కోట్లు కాంట్రాక్టరుకు చెల్లించారు. అనుమతుల్లేని ప్రాజెక్టులు మొదలు పెట్టి రూ.2500 కోట్లు చెల్లింపులు జరిపారు. విచ్చలవిడిగా, అడ్డగోలుగా పనులు చేశారు. మచ్చుమర్రి ప్రాజెక్టు ద్వారా సీమకు నీటిని తరలించే అవకాశం ఉన్నా... 34 టిఎంసిల నీటిని తరలిస్తామంటూ మరో ప్రాజెక్టు చేపట్టారు. వ్యవస్థలను ట్రాక్‌లో పెట్టే చేస్తే బురద జల్లుతున్నారు. హంద్రీ-నీవా ద్వారా అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చాం... కుప్పం వరకు నీళ్లు పారించాం. సీమలో ప్రాజెక్టులన్నింటికీ నీళ్లతో నింపాం. ఎప్పుడూ నీళ్లు చేరని బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ కూ నీళ్లను పంపించాం. నాపై బురద జల్లితే..వారికే నష్టం. దేశంలో నదుల అనుసంధానం జరగాలనేది నా కోరిక. సముద్రంలోకి వృధాగా పోయే నీళ్లను వాడుకోగలిగితే.. మేలు జరుగుతుంది. తెలంగాణలో వరదలు వస్తే ఎపిని ముంచెత్తుతాయి. సముద్రంలోకి పోయే నీళ్లను వినియోగించుకుంటే ఆటో పైలెట్ విధానంలో అభివృద్ధి జరుగుతుంది. నా రాజకీయ జీవితంలో చాలా ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి.. పూర్తి చేశాను. ఎపిలో 90శాతం ప్రాజెక్టులు తెలుగుదేశం చేపట్టినవే. కొంత మందికి ప్రాజెక్టులు అర్థం కావు... కానీ రాజకీయం మాత్రం చేస్తారు. తెలుగుజాతి అంతా ఒకటే. ఇచ్చి పుచ్చుకునే ధోరణితో వ్యవహరించాలి." అని ముఖ్యమంత్రి కోరారు. సిఎం చంద్రబాబు పోలవరం పర్యటనలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, స్థానిక ఎంపి, ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**నిర్వాసితులపై పూర్తి ఫోకస్ పెట్టాలి**

పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సిఎం చంద్రబాబు దృష్టి సారించారు. బుధవారం ఆయన ప్రాజెక్టు సైట్ వద్ద జలవనరుల శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులో మిగిలిన పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులో ఇప్పటికే 87శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సిఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పనులపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని ఆదేశించారు. దీనికోసం ప్రత్యేకంగా ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా పోలవరం ఎడమ కాలువ పనులను వేగవంతం చేయాలని సిఎం తెలిపారు. కుడి కాలువ ద్వారా కొల్లేరు ప్రాంతానికి కూడా నీరందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కీలక సూచన చేశారు. వచ్చే మే నెల మొదటి వారంలో తాను మళ్లీ పోలవరం ప్రాజెక్టుపనుల పురోగతిని స్వయంగా తనిఖీ చేస్తానని చంద్రబాబు వెల్లడించారు.

# శాంతిభద్రతలలో రాజీలేదు

>> అని స్పష్టం చేశారు. క్రమశిక్షణ, పట్టుదలతో ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాను. ప్రజలు ఏ నమ్మకంతో గెలిపించారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాఫిట్‌లో నడవాలని మేం అందరం కోరుకుంటున్నాం. విశాఖ స్టీల్ కోసం రూ.14వేల కోట్లు ఖర్చుచేయడం జరిగింది. మూడో బాయిలర్ కూడా మేం యాక్టివేట్ చేశాం. ఫుల్ ప్రొడక్షన్‌కు మేం తీసుకువచ్చాం. గతంలో కూడా ఇదే పరిస్థితి వస్తే వాజ్‌పేయి, చంద్రబాబు కలిసి విశాఖ ఉక్కును కాపాడారు. ఈ రోజు మోడీ, చంద్రబాబు కలిసి విశాఖ ఉక్కును కాపాడుతున్నారు. అపోహలు అవసరం లేదు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగదు, జరగనివ్వం. కానీ విశాఖ ఉక్కు ప్రాఫిట్‌లో నడవాలని మేం అందరం కోరుకుంటున్నాం. సిపిఎం సోదరులకు స్క్రిప్ట్ ఎక్కడి నుంచి వచ్చిందో వారే దానికి సమాధానం చెబితే బాగుంటుంది. ఆర్థిక రాజధాని విశాఖపట్నం. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నాడు, నేడు, ఎప్పుడూ అదే మా నినాదం. దానికి కట్టుబడి ఉన్నాం. అందుకే పెద్దఎత్తున పెట్టుబడులు ఇక్కడకు వస్తున్నాయి. క్లస్టర్ బేస్ డెవలప్ మెంట్ మా విధానం. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తున్నాం.

అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలనేది కూటమి ప్రభుత్వ నినాదం. అమరావతి, విశాఖ, తిరుపతి ఎకనామిక్ రీజియన్ లను సమగ్రంగా అభివృద్ధి చేసే బాధ్యత మేం తీసుకుంటాం. టాప్100 ఐటీ కంపెనీలను విశాఖకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. చేసి చూపిస్తాం.డేటా సెంటర్ పనులు రెండు, మూడు నెలల్లో ప్రారంభమవుతాయి..

మధురవాడలో డేటా సెంటర్ పనులు రెండు, మూడు నెలల్లో ప్రారంభమవుతాయి. భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు రోడ్డు కనెక్టివిటీని అభివృద్ధి చేయడం జరుగుతోంది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తి అయినప్పుడు రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తికాలేదు. అలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తాం. ఇది నిరంతర ప్రక్రియ. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌ను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. వైసిపి హయాంలోనే 108 వాహనాలు మూతపడ్డాయి తప్ప కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కటి కూడా మూసివేయలేదు. చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధాని అమరావతిని తరలించలేకపోయింది.

చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధాని అమరావతిని తరలించలేకపోయింది. ఆనాడు ముందు చూపుతో చంద్రబాబునాయుడు భూముల విషయంలో రైతుల పక్షాన అగ్రిమెంట్ చేశారు. అందుకే రాజధానిని తరలించలేకపోయారు. ఈ రోజు అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అమరావతిలో కూడా అద్భుతమైన ఎయిర్ పోర్ట్ చాలా అవసరం. అందుకే భూములు తీసుకుని మౌలిక సదుపాయాలు, స్పోర్ట్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

ఫీజు రీయింబర్స్ మెంట్ విషయంలో విద్యార్థులు ఆందోళనకు గురికావద్దు. విద్యార్థులకు, ఫీజు రీయింబర్స్ మెంట్ కు ఎలాంటి సంబంధం లేదు. వారు హాయిగా వెళ్లి చదువుకోవచ్చు. మేం కాలేజీ అకౌంట్లకే నేరుగా నగదు జమచేస్తున్నాం. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ఇండియన్ ఉమెన్ క్రికెట్ టీమ్‌ను అందరికంటే ముందు కలిశాను. మిథాలీ రాజ్‌ని ఎసిఎ అడ్వైజర్‌గా నియమించాం. "షీ ప్లేస్" అనే కార్యక్రమాన్ని రూపొందించాం. ఇదో నిరంతర ప్రక్రియ. క్రీడల కోసం ఆస్ట్రేలియాలో గ్రిఫిట్ అనే యూనివర్సిటీ ఉంది. ఇక్కడున్న యూనివర్సిటీలతో గ్రిఫిట్ యూనివర్సిటీని అనుసంధానించి ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తామన్నారు.

# పల్లెల్లో సంక్రాంతి శోభ షురూ!

>> బద్ధంగా, నయనమనోహరంగా నిర్వహించారు. నిజానికి సంక్రాంతి అంటే ఇంత అందంగా ఉంటుందా? అనిపించేలా మహిళలు ఆడుతూ పాడుతూ ఈ వేడుకలను జరిపారు. ఇదిలా ఉండగా పశ్చిమ గోదావరి జిల్లాలో సంక్రాంతి సందర్భంగా కోడి పందాలకు ముమ్మర సన్నాహాలు జరుగుతున్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లో పందెం లక్ష రూపాయలు నుంచి ప్రారంభమయ్యే భారీ బరులు (అరెనాలు) 200 నుంచి 250కి పైగా ఏర్పాటు చేస్తున్నారని సమాచారం. ప్రధానంగా భీమవరం, తణుకు,తాడేపల్లిగూడెం, నరసాపురం, పాలకొల్లు, దుగ్గిరాల వంటి ప్రాంతాల్లో మినీ స్టేడియం తరహాలో వేదికలు సిద్ధమవుతున్నాయి. పందెం రాయుళ్లు మరియు నిర్వాహకులు సకల హంగులతో ఏర్పాట్లు చేస్తున్నారు. భీమవరంలో అయితే సెలబ్రిటీలు పాల్గొనే కోడి పందేల బరుల్లో ఎల్ఇడి స్క్రీన్లు, విఐపి గ్యాలరీలు, బఫే భోజనాలు, లైవ్ కామెంటరీతో హంగులు ఉంటాయి. దగ్గరగా చూసేందుకు కొన్ని చోట్ల టికెట్లు (రూ.1500 వరకు) కూడా విక్రయిస్తారు. గతేడాది ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే రూ.150 నుంచి 200 కోట్ల పందేలు జరిగినట్టు అంచనా, ఉభయ గోదావరి జిల్లాలు కలిపి రూ250-700 కోట్లు, రాష్ట్రవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా పందెలు జరిగిందని అంచనా. ఈసారి అంతకంటే ఎక్కువగా ఉండవచ్చని అంచనా.

**విదేశాల నుంచి సైతం...**

ఎప్పటిలాగే గోదావరి జిల్లాల్లో జరిగే సంక్రాంతి పండుగకు విదేశాల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక నుంచి పందెం రాయుళ్లు రావడం విశేషం.రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, ఎన్నారైలు,



కోనసీమ జిల్లా అంబాజిపేట మండలం గంగలకుర్రులో గంగిరెద్దుల పలకరింపు

సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పాల్గొనే బరులు కోనసీమ జిల్లాల్లో కొబ్బరి తోటలు, పొలాల్లో రహస్యంగా ఏర్పాటు చేస్తారు. కోడి పందాలు భారతదేశంలో చట్టవిరుద్ధం. ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాల్టీ టు యానిమల్స్ యాక్ట్ 1960 సెక్షన్ ప్రకారం పక్షులను జంతువులను హింసించకూడదని చట్టం. సుప్రీం కోర్టు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలతో నిషేధం ఉన్నప్పటికీ, సంప్రదాయం పేరుతో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. పోలీసులు కట్టడి చేయడానికి ప్రయత్నిస్తున్నారు, కానీ పూర్తిగా ఆపడం వారి వల్ల కావడంలేదు. ఇదిలా ఉండగా ఈ కోడి పందేలు కొన్ని ప్రాంతాల్లో కత్తులు లేకుండా (కాలి గోరుతో మాత్రమే) పందాలు నిర్వహించే విధానం ఉన్నప్పటికీ దాదాపు అన్నిచోట్ల కత్తులు కట్టి జరుగుతాయి.

**కుటీర పరిశ్రమగా పందెం కోళ్ల పెంపకం**

పశ్చిమగోదావరి జిల్లాల్లో పందెం కోళ్ల పెంపకం కుటీర పరిశ్రమగా భావిస్తారు. ఒక్కో వ్యక్తి దగ్గర సుమారు పదుల్లో, వందల్లో కూడా అన్ని జాతుల కోడి పుంజులు ఉంటాయి. ప్రధానంగా భీమవరతో పాటు చుట్టుపక్కల గల ప్రాంతాలు వెంప, మొగల్తూరు, పేరుపాలెం, మంచిలి, నరసాపురం, కైకలూరు, ఆకివీడు ప్రాంతాల్లో లక్షలు విలువ చేసే కోడి పుంజులను పెంచుతారు. వీటిలో నెమలి, అబ్రస్, రెడ్ ఈగిల్, కక్కెర వంటి రకాలకు మంచి డిమాండ్ ఉంటుంది. వాటి ధరలు రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకూ ఉంటుంది. కోళ్ల పెంపకందారులు పుంజులకు దసరా నుంచే శిక్షణ, ప్రత్యేక ఆహారం ఇస్తారు.విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు శాఖ నుంచి పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి,ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఈసారి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కోడి పందేలను నిలువరించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. కొన్నిచోట్ల డ్రోన్లు, స్పెషల్ టీములతో నిఘా, రైడ్లు, బరులు ధ్వంసం, నోటీసులు, బైండోవర్ కేసులు వంటి చర్యలతో సిద్ధంగా ఉన్నారు. ఏది ఏమైనా చట్ట ప్రకారం కోడిపందాలను అడ్డుకుంటారో లేక ఎప్పటిలాగే చేతులెత్తేస్తారో అనేది వేచి చూడాలి.

# ఫిబ్రవరి ఒకటినే కేంద్ర బడ్జెట్..

## తేదీని మార్చకూడదని కేబినెట్ కమిటీ నిర్ణయం

**న్యూఢిల్లీ, జనవరి 7:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈనెల 28నుంచి ప్రారంభం కానున్నాయి. రెండు విడతలుగా ఈసమావేశాలు జరుగుతాయి. ఏటా జరిగినట్లుగానే ఈసారి కూడా ఫిబ్రవరి ఒకటవ తేదీ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ప్రవేశపెట్టాలనినిర్ణయించింది. దీనిపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆధ్వర్యంలోని పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్‌కమిటీ నిర్ణయం తీసుకోవాలి. ఫిబ్రవరినెల చివరిరోజు బడ్జెట్‌ప్రవేశపెట్టే సాంప్రదాయం నుంచి 2017నుంచి ఫిబ్రవరి ఒకటవ తేదీకి మార్చారు. ఈ సారి ఒకటవ తేదీ ఆదివారం కావడంతో బడ్జెట్ తేదీపై ఆసక్తి నెలకొంది. స్టాక్‌మార్కెట్‌సహా ఇతర ఆర్థిక కార్యకలాపాలేవీ కూడా ఆరోజు జరగవు. అయితేఈ తేదీని మార్చకూడదని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. 28న ప్రారంభించి ఆరోజు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. 29న ఆర్థికసర్వే ప్రవేజవపెట్టే అవకాశం ఉంది. జనవరి 30,31 తేదీల్లో సెలవులున్నాయి. రెండోదశ సమావేశాలు మార్చి 9 నుంచి ఏప్రిల్ రెండువరకూ జరుగుతాయనిచెపుతున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌నుప్రవేశపెట్టానున్నారు. అత్యధిక బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రిగా మొరార్జీ దేశాయ్‌రికార్డు ఉంది. రెండు దఫాల్లో ఆయన పదిసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు పార్లమెంటు రికార్డు ఉంది.



## అప్పలనాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి లోకేష్

**విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్యంతో మరణించిన టిడిపి నేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం అధ్యక్షులు గాడు అప్పలనాయుడు కుటుంబాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలోని అప్పలనాయుడు నివాసానికి మంత్రి వెళ్లారు. ఈ సందర్భంగా గాడు అప్పలనాయుడు చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళి అర్పించారు. అనంతరం గాడు అప్పలనాయుడు సతీమణి, జివిఎంసి రెండో వార్డు కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్ని కుమారి లక్ష్మితో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. భవిష్యత్‌లో కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# అదుపులోకి బ్లోఅవుట్

>> మంటలు అదుపు లోకి వచ్చాయని త్వరలో బోరు బావికి క్యాపింగ్ పనులు చేపడతారని ఆయన వెల్లడించారు. 10 మీటర్ల వ్యాసార్థం లో బృందాల నియంత్రణ చర్యలు కొనసా గుతున్నాయన్నారు. బ్లో అవుట్ మూలంగా ఏర్పడిన ఆస్తి నష్టాలపై అంచనాలు గణన ప్రారంభమైందని, అదేవిధంగా నాలుగు గ్రామాల ప్రజలకు సహాయం అందించేందుకు గణాంకాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ గ్యాస్ లీక్ అయిన ఇరుసుమండ ప్రక్క మూడు గ్రామాల ప్రజలు భీతావాహులై భయాందో ళనలకు గురికా బడ్డారని, వీరిలో 102 సంవ త్సరాల వయసున్న వృద్ధులను గర్భిణీ స్త్రీలను, కాలు విరిగి సిమెంట్ కట్టలతో జీవిస్తున్న వారు హుటాహుటీనా ప్రాణ భయంతో అర్థగంట పక్క గ్రామా లకు భద్రతా పరంగా చేరు కోవ డం ఆశ్చర్యాన్ని కలిగించింద న్నారు. ఇరుసమండ బ్లో అవుట్ ప్రాంతం వద్ద బుధవారం సాయంత్రం స్థానిక ప్రజలు నిరసనకు దిగడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గో బ్యాక్ ఓయిన్జీసీ, గో బ్యాక్ ఓయిన్జీసీ అంటూ నినాదాలు స్థానిక మహిళలు, పలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తొలుత ఇరుసుమండ గ్రామ పంచాయతీ వద్ద గ్రామస్తులు సమావేశం అయ్యారు . ఓయిన్జీసీ వాళ్లు ఇచ్చే నష్టపరిహారంపై చర్చించుకున్న గ్రామస్తులు, పరిహారం కంటే ముఖ్యంగా ఈ ప్రాంతం నుంచి ఓఎన్జీసి తరలి వెళ్లిపోయేలా ఒత్తిడి చేయాలని నిర్ణయించారు. అనంతరం మహిళలు, స్థానికులు ప్రజలు బ్లో అవుట్ ప్రాంతానికి వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఈ ప్రమాదం జరిగిన సమయంలో తీవ్ర ఆందోళన చెందామని, ప్రాణ భయంతో అన్ని వదులుకొని పరుగులు తీశామని తెలిపారు. వెంటనే ఇక్కడ ఓయిన్జీసీ కార్యకలాపాలు మానేసి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. ఈ ఓయిన్జీసీ కార్యకలాపాలు వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు.

# నేటి నుంచి 'ఆవకాయ్'

>> కరంగా సాగనుంది. సందర్శకులకు ప్రవేశం ఉచితం..మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, అధికారులు ఏర్పాట్లను దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్, ఎండి ఆమ్రపాలి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, టీం వర్క్స్ ఆర్ట్స్ ప్రతినిధి సయ్యద్ శ్యామ్స్ జావిద్ తదితరులు పున్నమి ఘాట్, భవాని ఐలాండ్ లలో పర్యటించి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా హౌస్ బోట్లు, రొమాంటిక్ ఫ్లోట్ అండ్ డైన్ ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రయల్ రన్ గా ప్రారంభించిన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నదీ తీరాల్లో ఈ తరహా హౌస్ బోట్స్ ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్మన్నారు. సాంకేతికతతో కూడిన ఆర్థిక వృద్ధిని సాధిస్తూనే, రాష్ట్ర సంస్కృతిని కాపాడుకోవాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టికి ఈ ఉత్సవం ఒక నిదర్శనమని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్ లో సినిమా, సాహిత్య రంగాలకు చెందిన దిగ్గజాలు, ప్రపంచవ్యాప్త కళాకారులు పాల్గొననున్నారు. ప్రధానంగా హెరిటేజ్ వాక్ తో పాటు ఘాట్ ఫెర్రీ ప్రయాణం, ఫుడ్ ఫెస్టివల్ తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రముఖ గాయకులు జావేద్ అలీతో సంగీత కచేరి ఉండనుంది. వైవిధ్యభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు, సినిమా చర్చలు మరియు సాహిత్య గోష్టులు సందర్శకులను అలరించనున్నాయి.

**వారం - వర్జ్యం**

08-01-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,[illegible]
షష్ఠి పూర్తి
పూర్వఫల్గుణి మ.12.28
వర్జ్యం : రా.8.04-9.44
దు.ఉ.10.23-11.08, 2) మ.2.52-3.37
రాహుకాలం - మ.1.30-3.00

**వార్తాఫలం**

మేషం : జీవిత భాగస్వామి సహాయ సహకారాలను అందుకుంటారు. కొత్త పెట్టుబడులు అనుకూలంగా వుంటాయి.

వృషభం: భూములకు సంబంధించి వివాదాలు తొలుగుతాయి. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

మిథునం: వ్యాపారస్తులకు లాభాలు [illegible] రూపంలో ఉంటాయి. ఉద్యోగస్తులకు బదిలీలు.

కర్కాటకం: రాజకీయ రంగప్రవేశం చేయాలనుకునే మీ ఆలోచనలు బలపడతాయి. క్రయ విక్రయాలలో లాభాలు.

సింహం: మీకు రావలసిన ప్రయోజనాలను పోరాడి సాధించుకోవలసి వస్తుంది. స్థలాలు కొనుగోలు యత్నాలు.

కన్య : ఆకర్షణీయ విషయాల ప్రభావం వృత్తి, వ్యాపారాల పైన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోగలుగుతారు.

తుల : సహోదర వర్గం వలన చికాకులు ఏర్పడతాయి. రచనా వ్యాసంగాలను సాగిస్తారు. కోర్టు కేసులు వాయిదాపడతాయి.

వృశ్చికం: స్వార్థ బుద్ధితో మీతో స్నేహం నటిస్తున్న వారిని గుర్తించి, వారిని దూరంగా ఉంచుతారు క్రయ విక్రయాలలో లాభాలు.

ధనుస్సు: కాంట్రాక్టు పనులలో ప్రత్యక్ష పర్యవేక్షణ అవసరమవుతుంది, పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

మకరం: ముఖ్యులతో చర్చలు, సంభాషణలు [illegible]

కుంభం: విజ్ఞాన సంబంధిత అంశాల పట్ల ఆసక్తులవుతారు. రహస్యమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంటారు.

మీనం : దాన, ధర్మాలు చేస్తారు. చేతి వృత్తి పనివారికి అనుకూలంగా ఉంటుంది. రాజకీయ పరిచయాలు.

- [illegible], హైదరాబాద్

## అమరావతికి చట్టబద్ధత కల్పించండి

### జిరామ్‌జి స్కీం నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఆర్థిక సాయం అందించండి

### కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీలో సిఎం చంద్రబాబు విజ్ఞప్తి

**విజయవాడ, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఖరారుచేస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను సీఎం చంద్రబాబు నాయుడు కోరారు. బుధవారం పోలవరం పర్యటన ముగించుకుని ఢిల్లీ వెళ్లిన ఏపీ సీఎం కేంద్ర హోం మంత్రితో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై వీరిద్దరూ చర్చించుకున్నారు. అమరావతికి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా సీఎం కోరారు. దీని వల్ల రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగడంతో పాటు... రాష్ట్ర ప్రజల ఆశ నెరవేర్చినట్టు అవుతుందని చెప్పారు. అలాగే ఇటీవల ఉపాధి హామీ పథకం స్థానంలో తెచ్చిన జీ రామ్ జీ పథకంలోని కొన్ని అంశాల నుంచి రాష్ట్రానికి వెసులుబాటు కల్పించాలని ముఖ్యమంత్రి కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాను 60:40 నిష్పత్తికి మార్చడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఏపీపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అమిత్ షాకు సీఎం వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయ ఆర్థిక వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆర్థికంగా కుదేలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు కేంద్రం ఇప్పటికే సహకరిస్తోందని... ఇదే తరహా సహకారాన్ని కొనసాగించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఇక రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రామాలు, తాజా పరిణామాలపై వీరిద్దరు చర్చించుకున్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్య అత్యంత అవసరం: ఉప శాసనసభాపతి

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తమ,నైతిక విలువలతో కూడిన విద్య ఇప్పటి సమకాలీన సామాజిక వ్యవస్థకు అత్యంత అవసరమని ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనమూరి రఘురామకృష్ణరాజు అన్నారు.గ్రామీణ ప్రాంతాలు విద్యాపరంగా అభివృద్ధి సాధించినప్పుడే సుస్థిర ప్రగతి సాధ్యమన్నారు.విద్యను అభ్యసించడానికి పడిన కష్టాలు గుర్తెరిగిన ఉపాధ్యాయులే మంచి వ్యక్తిత్వంతో తీర్చిదిద్దుతున్నారన్నారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామలో కాకతీయ,అపోలో విద్యాసంస్థల 40వ దశాబ్ది ఉత్సవాలను ఆయన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతాంగం అధికంగా ఉండే ప్రాంతాల్లో విద్యావ్యాప్తి అవసరమన్నారు.దీని వలన ఉన్నత స్థాయి ఫలితాలు సాధించవచ్చునన్నారు. అత్యంత విలువలతో కూడిన బోధనను అందించినందు వలనే కాకతీయ-అపోలో పాఠశాల విద్యార్థులు ప్రపంచంలోని అన్ని కీలక దేశాల్లో అడుగుపెట్టి,వారి అభిరుచికి అనుగుణమైన రంగాల్లో స్థిరపడ్డారన్నారు.శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఈ పాఠశాల విద్యార్థిని కావడాన్ని బట్టే ఇక్కడ మానవీయ విలువలుతో పాటు ప్రశ్నించే తత్వాన్ని పెంచుతారని అర్థమైందన్నారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక విద్యాలయం ఏటా వందలాది మంది విద్యార్థుల టెన్త్ పరీక్షలకు పంపి,రాష్ట్రస్థాయిలో ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు కాపా రవీంద్ర బాబు, పాఠశాల పూర్వ విద్యార్థిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కెవిఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ కేజీ తిలక్ తదితరులు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులు తీర్చి దిద్దిన ఘనత కాకతీయ విద్యాసంస్థలు దక్కింది.భారత దేశంలో కాకుండా ప్రపంచ నలుమూలల అమెరికా, లండన్, కెనడా, ఆస్ట్రేలియా ఇలా ఎన్నో దేశాల్లో మా విద్యార్థులు స్థిరపడ్డారు.



కాకతీయ- అపోలో నాలుగు దశాబ్దాల ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన రఘురామ

ఇంజినీర్లుగా, డాక్టర్లుగా. చలనచిత్రరంగంలోను. రాజకీయాల్లో రాణిస్తున్నారన్నారు. వ్యవస్థాపకులు రవీంద్రనాథ్, భారతీ నాథ్ మాట్లాడుతూ కాకతీయ విద్యాసంస్థలు ఇంతా అభివృద్ధి చెందింది. ఉపాధ్యాయులకు కృషి ప్రాధాన్యత ఎంతో ఉంది.2019 కాకతీయ విద్యాసంస్థలను విద్యార్థుల తల్లిదండ్రుల మేరకు సిబిఎస్ ప్రవేశం పెట్టాడం జరిగింది. కుటుంబం కాకతీయ అపోలో సంస్థల విద్యార్థులు అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.కాకతీయ విద్యాసంస్థల్లో చదవే పిల్లలు అందరూ రైతు కుటుంబంలో నుంచి వచ్చిన వారు ఉన్నారు.కాకతీయ అపోలో విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఎక్కడ ఉన్న ఒక బ్రాండ్ ఇమేజ్ ఉందన్నారు. స్కూల్ తరఫున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో పిల్లలు ప్రదర్శించిన ఆటలు పాటలు.సంప్రదాయక నృత్యాలు,ఆధునీక డాన్సులు, నాటకాలు ఎంతగానో అలరించాయి.

08-01Pg3exHMNWJQER 3_08-01Pg3exHMNWJQER.qxd 07/Jan/26 11:42 PM Page 1





## అమరావతి రాజధాని విస్తరణ, నిర్మాణం కోసం భూములు ఇస్తున్న రైతులకు రుణాల మాఫీ - మంత్రి పి.నారాయణ

**విజయవాడ.జనవరి7ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతి రాజధాని విస్తరణ,నిర్మాణం కోసం భూములు ఇస్తున్న రైతులకు వాటిపై ఉన్న రుణాలను మాఫీ చేస్తామని పురపాలక పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.రాజధాని అమరావతిలో రెండో విడత భూ సమీకరణ బుధవారం ప్రారంభమైంది. తుళ్లూరు మండలం వడ్డమానులో స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి మంత్రి నారాయణ ఈ ప్రక్రియను ప్రారంభించారు. రైతుల నుంచి అంగీకార పత్రాలను అధికారులు స్వీకరిస్తున్నారు. అమరావతి మండలం ఎండ్రాయిలో సాయంత్రం గ్రామ సభ నిర్వహించనున్నారు. తుళ్లూరు, అమరావతి మండలాల్లోని ఏడు గ్రామాల రైతుల నుంచి ప్రభుత్వం 16,666.57 ఎకరాలను సర్కార్ సమీకరించనుంది. తుళ్లూరు మండలంలోని వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి, అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, ఎండ్రాయి, కర్లపూడి గ్రామాల్లో ప్రభుత్వం ఇప్పుడు భూసమీకరణ చేపట్టింది. అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడానగరం, స్మార్ట్ పరిశ్రమలు, రైల్వేట్రాక్, ఇన్నర్ రింగ్‌రోడ్డు కోసం ఈ భూములు తీసుకుంటోంది. రైతులకు స్థలాలు కేటాయించే లే ఔట్ల అభివృద్ధికి అథారిటీ ఈసారి కీలక నిర్ణయం తీసుకుంది. లే ఔట్లలో మొదట రెండు వరుసల రహదారులు, విద్యుత్ లైన్లు వేసి వీలైనంత త్వరగా రైతులకు స్థలాలు అప్పగించనుంది. గతంలో భూసమీకరణలో భాగంగా స్థానిక రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ఇప్పుడు కూడా రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే శ్రావణ్ అడిగారని, సిఎం చంద్రబాబుతో ఈ విషయమై మాట్లాడానని తెలిపారు. ముఖ్యమంత్రి దీనికి అంగీకరించారనీ, 6 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయనున్నారు.

# మిర్చి ధరల స్థిరీకరణకు ముందస్తు చర్యలు



### - మిరప రైతులకు భరోసా.. ఇక్రాప్ 100 అమలుకు చర్యలు - రసీదులు, మౌలిక వసతులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:**మిర్చి ధరల విషయంలో గతేడాది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడానికి కార్యచరణ చేపడుతున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించామని ఈ ఏడాది మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. గతేడాది ధరలు అధికంగా ఉండటంతో రైతులు విపరీతంగా మిర్చి సాగు చేశారని, దాని ప్రభావంతో మార్కెట్లో సమస్యలు ఏర్పడ్డాయని వివరించారు. ఎంత విస్తీర్ణంలో మిర్చి సాగు చేస్తే ధరలు నిలకడగా ఉంటాయో రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టంగా సూచించారని మంత్రి తెలిపారు. గత ఏడాది క్వింటాల్ కు రూ.11,750 మద్దతు ధర ఉందని చెప్పారు. ఈ ఏడాది 44 శాతం వరకు ఉత్పాదకత తగ్గిందన్నారు. క్రయ విక్రయాలకు అనుకూల వాతావరణం ఏర్పాటుకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గత ఏడాది 1.96 లక్షల హెక్టార్లలో పండించడం జరిగిందని, ఈ ఏడాది 1.06 లక్షల హెక్టార్లలో పండించడం జరిగిందని వివరించారు. డిసెంబర్ నుండి జూన్ వరకు పంట మార్కెట్ కు వస్తుందని తెలిపారు. 13.88 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థం ఉందన్నారు. గత ఏడాది 6.62 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదకత ఉండగా, ఈ ఏడాది 5.39 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదకత ఉందని చెప్పారు. సీజన్ లో 45 వేల నుండి 55 వేల బస్తాలు మొత్తంగా లక్ష బస్తాలు వస్తాయని తెలిపారు. తేజ రకం మినహా మిగిలిన రకాలకు ధరలు ఆశాజనకంగా ఉందన్నారు. మార్కెట్ ఫీజు రూ.85.37 కోట్లు వసూలైందని తెలిపారు. కొంతమంది రైతులు మిర్చి నుంచి మొక్కజొన్న సాగుకు మళ్లారని తెలిపారు. రైతులు పండించే పంటలకు సరైన ధరలు రాక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించి ధరలను బట్టి పంటలను పండించేలా ఒక క్లస్టర్ విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారని తెలిపారు. వీటిపై రైతులకు పూర్తి అవగాహన కార్యక్రమాలు అదికారులు చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ ఉంచిన మిర్చికి రుణాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా మిర్చి మార్కెట్ యార్డులకు వస్తోందని, స్థానిక రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా లావాదేవీలపై పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు.

మిర్చి సాగు చేసిన రైతుల వివరాలను పూర్తిగా రికార్డు చేస్తున్నామని, నూటికి నూరు శాతం ఇ-క్రాప్ నమోదు జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. అలాగే నల్లి తామర వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తగిన నివారణ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

# తిరుమల సమాచారం

## టిటిడి జూనియర్ కళాశాలల్లో డేస్కాలర్స్‌కు మధ్యాహ్న భోజనం



**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న డేస్కాలర్స్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం అమలుచేశారు. ఈ పథకాన్ని తోలిరోజు బుధవారం ఉదయం తొలుత ద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ప్రారంభించారు. పద్మావతీ మహిళా జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు చేసుకుంటూ విద్యను అభ్యసించాలని ఛైర్మెన్ నాయుడు కోరారు. పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో కళాశాల వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన టిటిడి ఛైర్మెన్ డే స్కాలర్స్ కి మధ్యాహ్న భోజన పథకాన్ని అందించారు. ఈ దశలో మీరు వేసే ప్రతి ప్రయత్నం, తీసుకునే ప్రతి నిర్ణయం జీవితాన్ని ఉన్నత స్థాయిలో నిలబెడుతుందన్నారు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టినా నిరాశపడకుండా కష్టంతో టిటిడి ఛైర్మెన్ స్థాయికి వచ్చానన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, అవి సాధించే వరకు ప్రయత్నం ఆపరాదని విద్యార్థినులకు సూచించారు. వందశాతం ఫలితాలు సాధించి టిటిడి సంస్థకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. పద్మావతీ మహిళా జూనియర్ కళాశాలలో డే స్కాలర్స్ కు కల్పించిన సదుపాయం ద్వారా 436 మంది విద్యార్థినులకు లబ్ది చేకూరుతుందని ఛైర్మన్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ,జి. భానుప్రకాష్ రెడ్డి, శాంతారామ్,నరేష్ కుమార్, టిటిడి డిఇఒ డాక్టర్ టి. వేంకట సునీలు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. భువనేశ్వరి కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉద్యోగస్తురాలి కుటుంబసభ్యులకు రూ.కోటి బీమా చెక్కు అందచేసిన మంత్రి పయ్యావుల



ఉద్యోగస్తురాలి కుటుంబసభ్యులకు బీమా చెక్కు అందజేస్తున్న మంత్రి పయ్యావుల

**విజయవాడ, జనవరి 7 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్ర సచివాలయం ఆర్థిక శాఖలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసరుగా విధులు నిర్వర్తిస్తున్న ఎన్. కుసుమ కరుణ కుమారి 2025 మే 3న రోడ్డు ప్రమాదంలో అకాల మృతి చెందిన నేపథ్యంలో ఉద్యోగి కుటుంబ సభ్యులకు వ్యక్తిగత ప్రమాద బీమా పథకం క్రింద రూ.1 కోటి బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అందజేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో పలు ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఎస్బీఐ అధికారులతో జరిగిన సమావేశంలో మంత్రి మృతురాలి కుటుంబ సభ్యులకు బీమా సొమ్ము చెక్కును అందజేసి ప్రభుత్వం తరుపున ప్రగాడ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ. కోవిడ్ సమయంలో పలు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఏడాదికి సగటున 150 మంది వరకూ మరణించడం తమ ప్రభుత్వం గుర్తించిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అన్ని రకాల లబ్ది చేకూర్చినప్పటికీ, ప్రైవేటు రంగ పరంగా కూడా మరింత లబ్దిని చేకూర్చితే బాగుంటుందనే విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ వ్యక్తిగత ప్రమాద భీమా పథకాన్ని వర్తింపచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఉద్యోగుల సమగ్ర జీత ప్యాకేజీపై గత ఏడాది మార్చి మాసంలో ఎస్‌బీఐ, యుబిఐ, యాక్సిస్ మరియు ఇండియన్ తదితర బ్యాంకులతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ బ్యాంకులకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను అన్నింటినీ అందజేస్తూ వారి ఖాతాలను అన్నింటినీ శాలరీ ఖాతాలుగా ఆటోమేటిక్ గా మార్చడం జరిగిందన్నారు. ఉద్యోగుల వ్యక్తిగత ప్రమాద బీమా పథకం పై గత ఏడాది మార్చిలో బ్యాంకులతో ఒప్పందం కురుర్చుకున్న రెండు మాసాల్లోనే ఆర్థిక శాఖలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసరుగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీమతి ఎన్. కుసుమ కరుణ కుమారి రోడ్డు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమన్నారు.

## వేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందం

### - మారిషస్ అధ్యక్షుడు ధరమ్‌బీర్‌గోకుల్



రంగనాయకుల మండపంలో టిటిడి ఆలయ అధికారులతో మారిషస్ అధ్యక్షుడు గోకుల్

**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దివ్య మంగళ రూపం దర్శనంతో మనసు ఆనందంగా ఉందని మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్‌గోకుల్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆనంద నిలయంలో పవిత్రమైన వైకుంఠ ద్వార దర్శనంలో కలియుగప్రత్యక్ష దైవాన్ని దర్శించుకోవడం సంతోషకరమన్నారు. స్వామివారి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు. మారిషస్ దేశప్రజలందరికీ శుభాలు కలగాలని, మంచి జరగాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. 2026 నూతన ఆంగ్ల సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. బుధవారం ఉదయం మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్‌బీర్‌గోకుల్ దంపతులు, అనుచరగణంతో ఆలయంలోనికి ప్రవేశించారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, రాష్ట్ర మంత్రి ఆనంరామనారాయణరెడ్డి, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్యాచౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ మురళీకృష్ణ స్వాగతం పలికారు. ఆలయంలోపల ఆద్యంతం భక్తిభావంతో హిందూ సాంప్రదాయంతో నుదుటిన తిరునామం ధరించారు. తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు.శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సరం క్యాలండర్, డైరీ, పంచగవ్య ఉత్పత్తులు అందజేశారు.

# రూ. 3,380 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం

## మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి



మీడియా సమావేశంలో మంత్రులు బిసి జనార్ధన్ రెడ్డి, కొల్లు రవీంద్ర

**విజయవాడ. జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే సంవత్సరం రూ.3,380 కోట్ల వ్యయంతో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రహదారుల నిర్మాణము, మరమ్మతు పనులు చేపట్టామని రాష్ట్ర రహదారులు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడించారు. బుధవారం మధ్యాహ్నం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర రహదారులు భవనాలు, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల శాఖ మంత్రి రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావులతో కలిసి బందరు ఓడరేవు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పనులు రహదారులు భవనాలశాఖ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. తద్వారా రాష్ట్రానికి పలు పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు రావడానికి మార్గం సుగమం చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,081 కోట్ల రూపాయల వ్యయంతో 16వేల కిలోమీటర్ల మేరకు రహదారుల మరమ్మతులు, గుంతలు పూడ్చే కార్యక్రమం పూర్తి చేశామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఒకే సంవత్సరం రూ.3,380 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం చేపట్టామని, ఇందుకోసం టెండర్లు ఇప్పటికే పిలిచామని, మరికొన్ని ఒప్పందాలు జరుగుతున్నాయని, మరికొన్ని పనులు మొదలయ్యాయనీ చెబుతూ అన్ని కూడా నాణ్యతలో ఏమాత్రం లోటు లేకుండా వచ్చే మే నెల ఆఖరిలోగా పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో 160 కోట్ల రూపాయల వ్యయంతో 1,518 కిలోమీటర్ల మేరకు గుంతలు పడిన రహదారులను పూడ్చటంతో పాటు ఇతర మరమ్మతులను పూర్తి చేయడం జరిగిందన్నారు. అందులో మచిలీపట్నం నియోజకవర్గంలో 33 కోట్ల రూపాయల వ్యయంతో 166 కిలోమీటర్ల రహదారుల మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో రహదారుల మరమ్మతుకు గాను పామర్రు నియోజక వర్గానికి 28 కోట్ల రూపాయలు, గన్నవరం నియోజకవర్గానికి 27 కోట్ల రూపాయలు, గుడివాడ నియోజకవర్గానికి 16 కోట్ల రూపాయలు, అవనిగడ్డ నియోజకవర్గానికి 20 కోట్ల రూపాయలు, పెనమలూరు నియోజక వర్గానికి 15 కోట్ల రూపాయలు, పెడన నియోజక వర్గానికి 26 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. ఈ నిధులతో పనులు రహదారుల మరమ్మతు పనులు ముమవరంగా ముమ్మరంగా చేపట్టి త్వరలో పూర్తి చేస్తామన్నారు. బందరు ఓడరేవు నిర్మాణాన్ని 50 శాతం పైగా పూర్తయిందని, ఇప్పటిదాకా 1760 కోట్ల రూపాయలు ఖర్చు అయినదని, ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. ఇంకా 1700 కోట్ల రూపాయల మేరకు 42 శాతం పని మిగిలి ఉందని ఉందన్నారు.ఇకపై ప్రతినెలా సమీక్షి ంచి ఎంత శాతం మేరకు పని పూర్తయిందో తెలుసుకుంటామన్నారు. గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ నిర్మాణంలో. సాంకేతిక పరంగా కొన్ని సమస్యలు వచ్చాయ, ఈ సంవత్సరం జూన్ నెలాఖరికి పూర్తి చేస్తామన్నారు.. ఈ ప్రాంత వాసి హార్బర్ కోసం కృషిచేసిన పూర్వపు మంత్రి నడికుదుటి నరసింహారావు పేరును హార్బర్ కు పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేసి ప్రభుత్వ ఉత్తర్వులను కూడా జారీ చేశారన్నారు.మచిలీపట్నంతో పాటు జిల్లా ప్రజలందరి తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతున్నామమన్నారు.

## సంక్రాంతి సెలవుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ సంక్రాంతి సెలవుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. కనుమ పండుగకు కుడా పబ్లిక్ హాలీడే ఇస్తూ నిర్ణయంగా తీసుకుంది.జరాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16న కనుమ పండుగ రోజును నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం - 1881 కింద సెలవుదినంగా ప్రకటించింది. ఈ మేరకు సాధారణ పరిపాలనా విభాగం మంగళవారం జిఒఆర్‌టి నెంబరు 32ని విడుదల చేసింది. ఈ నెల 14న బోగి,ఈ నెల 15న సంక్రాంతికి ఇప్పటికే ప్రభుత్వం శెలవు ప్రకటించింది.

## లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

### సిట్ చేతికి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నివేదిక

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుల మొబైల్ ఫోన్లకు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నివేదిక న్యాయస్థానానికి చేరింది. బుధవారం కోర్టు నుంచి ఆ రిపోర్టును సిట్ తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఆ రిపోర్ట్ ద్వారా ఏం బయట పడుతుందో అని నాయకులు, అధి కారులు ఆందోళన చెందుతున్నారు. లిక్కర్ స్కామ్ బయటపడటంతో గతంలో ఫోన్లను నిందితులు నాశనం చేశారు. ఫోన్లలోని డేటా, కాల్ రికార్డులు, డిలీట్ చేసిన ఫైల్స్ డిజిటల్ ఆధారాలపై ఫోరెన్సిక్ విశ్లేషణ పూర్తయింది.

## హైవేల నిర్మాణంలో 2 గిన్నిస్ రికార్డులు నమోదు

### సిఎం చంద్రబాబు హర్షం



**విజయవాడ,జనవరి7.ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు నమోదయ్యాయి. ఈ విషయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు " ఎక్స్" వేదికగా వెల్లడించారు. భారత జాతీయ రహదారుల సంస్థ రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతమైన ఘనతను సాధించింది. బెంగళూరు -కడప -విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో భాగంగా, కేవలం 24 గంటల వ్యవధిలో నిరంతరాయంగా 28.95 లేన్‌కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించి, 10,675 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీటును వేయడం ద్వారా రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సృష్టించింది. ప్రపంచస్థాయి రహదారి మౌలిక సదుపాయాలను నిర్మించాలనే భారత ప్రభుత్వ సంకల్పానికి మరియు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మార్గదర్శకత్వానికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది. ఈ అసాధారణ విజయం ఇంజనీర్లు, కార్మికులు మరియు ఫీల్డ్ టీమ్‌ల అంకితభావంతో సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. ఎన్‌హెచ్ఏఐ నిర్దేశించిన అత్యంత కఠినమైన నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూనే ఈ రికార్డును నెలకొల్పడం విశేషం.

## శ్రీవాణి టిక్కెట్లు ఇక ఆన్‌లైన్ లోనే రేపటి నుండి తిరుమలలో ఆఫ్‌లైన్‌కు బ్రేక్

**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శ్రీవాణి బ్రేక్ దర్శనాలు ఆఫ్‌లైన్‌లో జారీచేసే టిక్కెట్లు ఈనెల 9వతేదీ నుండి ఆన్‌లైన్‌లోకి మార్చేశారు. భక్తులు ఈ టిక్కెట్లను 9వతేదీ నుండి 1+3 విధానంలో టిక్కెట్ బుకింగ్‌కు అనుమతి ఉంటుంది. ఈ ఆన్‌లైన్‌లో 800 టిక్కెట్లను ఉదయం 9గంటలకు విడుదల చేస్తే మధ్యాహ్నం 2గంటల వరకు అందుబాటులో ఉంచుతారు. టిక్కెట్ పొందిన భక్తులు అదేరోజు సాయంత్రం 4గంటలకు దర్శనానికి వెళ్ళాల్సి ఉంటుంది. అదేరోజు ఆన్‌లైన్‌లో ఎక్కడ నుండి పొందాలనేది ఇప్పుడు భక్తులు కొంత అయోమయంలో ఉఆన్నరు. అదేగాక టిక్కెట్ల బుకింగ్‌లో దుర్వినియోగం గాకుండా ఆధార్ ధృవీకరణ, ఫోన్‌నంబర్ వంటి వివరాలు తప్పనిసరి.శ్రీవాణికోసం భక్తులు క్యూలైన్లో నిలబడే అవస్థలు ఉండవు. ఇకవిమానాశ్రయంలో జారీచేసే ఆఫ్‌లైన్ 200 టిక్కెట్లు యధావిధిగా అమలులో ఉంటుంది.

## గండికోట ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### గండికోట ఉత్సవాలపై ప్రచార వీడియో, పోస్టర్ల ఆవిష్కరణ

### జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో ఇంచార్జి మంత్రి సవిత

**కడప, జనవరి 7 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారసులుగా ఉన్న అధికారులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా తుడిచి పెట్టే లక్ష్యంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షేమ పథకాలను సంతృప్త స్థాయిలో ప్రజలకు అందిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతోందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా, విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇరువురూ సమన్వయంతో పనిచేసి పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ శాఖల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతిని ఇంచార్జి కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా ఇంఛార్జి మంత్రికి వివరించారు. జిల్లాను రాష్ట్రంలోనే మోకా ప్రధాన హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా అడుగులేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాజంపేట నియోజకవర్గం కూడా జిల్లాలో విలీనం కావడంతో 40 మండలాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా వైఎస్ఆర్ కడప జిల్లా మారిందన్నారు. జిల్లాలో ప్రధానంగా చీనీ, అరటి, పసుపు, పలు రకాల పూల తోటలు, కూరగాయలు విస్తారంగా సాగు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అత్యంత విలువైన భూగర్భ గనులు నాపరాయి, ముగ్గు రాళ్ళ గనులు, ఐరన్ ఓర్, ఇసుక వంటి గనులు విస్తారంగా ఉన్నాయన్నారు. జిల్లా ఆర్థిక వ్యవస్థలో ఈ మైన్స్ కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశానికే ఆదర్శవంతంగా జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థ ఒక స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనేక అంశాలపై అధికారులతో సమీక్షి ంచడం జరిగింది. సమస్యాత్మకంగా ఉన్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమస్యలను మంత్రి దృషికి తీసుకురావడంతో పరిష్కరిస్తామన్నారు. గండికోట ఉత్సవాలపై పోస్టర్, వీడియో ఆవిష్కరణ ఈ నెల 11, 12, 13వ తేదీల్లో గండికోట పర్యాటక క్షేత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గండికోట ఉత్సవాలకు సంబంధించి జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్. సవిత జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గండికోట ఉత్సవాలు మన జిల్లా సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబింపజేసే వారసత్వ పండుగ అన్నారు. ఈ మూడురోజుల మహోత్సవంలో మన జిల్లా సంస్కృతి, కళలను ప్రపంచ ప్రఖ్యాతం చేసేలా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Rayapudi, Amaravati- 522 237 (A.P.)

NIT No. MAU61-USI0HB(OTH)/513/2025-HB/01 Dated: 07.01.2026

**E PROCUREMENT SHORT TENDER NOTICE**

**Name of Work:** APCRDA-"Preparation of Parade ground, Parking area & formation of approach roads to venue for Republic Day celebrations-2026 in Amaravati Capital City, Amaravati, APCRDA"- **Estimate Cost:Rs.7.80 Crores.**

The bid can be downloaded on AP e-procurement portal from **08.01.2026 to 12.01.2026** up to **14.00 Hrs.** Due date for submission of Bid is **12.01.2026** up to **15.00 Hrs,** Technical bid opening **12.01.2026 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**

Sd/- Chief Engineer,
H & B Offices, APCRDA, Amaravati.

**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ**
ప్రాజెక్ట్ ఆఫీసు, రాయపూడి గ్రామం, తుళ్ళూరు మండలం, అమరావతి – 522237

**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత భూ సమీకరణ పథకము**
(రూపొందించడం మరియు అమలు) నియమావళి, 2025
**నోటిఫికేషన్–I** (నిబంధన 19(1) ప్రకారం)
**భూ సమీకరణ పథకమును చేపట్టాలనే ఉద్దేశ్యపు బహిరంగ ప్రకటన**
ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ,
**కాంపిటెంట్ అధికారి అథారిటీ వారి కార్యాలయము భూ సమీకరణ యూనిట్,పెదమద్దూరు గ్రామము.**

**నోటిఫికేషన్ నెం. 1/2026-LPS** **తేదీ: 07.01.2026.**

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం, 2014 (చట్టం నం. 11 ఆఫ్ 2014) మరియు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత భూ సమీకరణ పథకము నియమావళి, 2025 లోని నియమము 19(1) ప్రకారం సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని కాంపిటెంట్ అధికారి వారు ఈ నోటిఫికేషన్ షెడ్యూల్లో తెలియపరచు విస్తీర్ణం / ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు మరియు పట్టణ ప్రాంత సౌకర్యాల అభివృద్ధి కోసము **రాజధాని ప్రాంత భూ సమీకరణ పథకము** చేపట్టాలనే ఉద్దేశ్యాన్ని ఇందుమూలంగా తెలియచేస్తున్నారు.

1. ఈ పథకం క్రింద సమీకరించడానికి ప్రతిపాదించబడిన భూములు రాజధాని ప్రాంత పరిధిలోకి వస్తాయి. పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల పథకాలు / **రాజధాని ప్రాంత భూ సమీకరణ పథకము** కొరకు ఈ భూములు కావలసినందున భూ సమీకరణ ప్రతిపాదించడమైనది. ఈ పథకము ముఖ్య ఉద్దేశ్యము ఒక క్రమబద్ధమైన మరియు భాగస్వామ్య అభివృద్ధి, సమానమైన పునఃపంపిణీ మరియు ప్రణాళికాబద్ధమైన మౌలిక సదుపాయాలు కల్పించే విధముగా చూడడం. 2. ఈ నోటిఫికేషన్ చట్టంలోని సెక్షన్ 55(4) ప్రకారం ఈ పథకాన్ని చేపట్టాలనే ఆసక్తితో జారీ చేయబడినది.

**అందువల్ల ఇప్పుడు అథారిటీ ఇందు మూలముగా తెలియజేయడమేమనగా:**

3. ఈ భూ సమీకరణ పథకము ప్రయోజనాల కోసం దిగువ షెడ్యూల్లో వివరించిన ప్రాంతాన్ని కేటాయించడం.
4. చట్టంలోని సెక్షన్ 55(4) ప్రకారం భూ యజమానులు, వాటాదారులు మరియు సాధారణ ప్రజల నుండి అభ్యంతరాలు మరియు సూచనలను తీసుకొనుట.
5. ల్యాండ్ పూలింగ్ పథకంలో పాల్గొనడానికి ఇష్టపడుతున్న భూయజమానులు ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజులలోపు వారి సమ్మతి, ఆధార్-ప్రామాణీకరించబడిన గుర్తింపు మరియు వారి వద్దనున్న భూ యాజమాన్య పత్రాలతో పాటు సక్రమంగా (అన్ని గడులను పూర్తిగా) నింపిన ఫారం-1 ని సమర్పించవలసినదిగా తెలియచేయుటమైనది.

**బహిరంగ విచారణ మరియు అభ్యంతరాల పరిగణన**

6. చట్టంలోని సెక్షన్ 55(5) మరియు 2025 నియమాలలోని 19(3) ప్రకారం, ఈ క్రింద ఇవ్వబడిన 30 రోజుల వ్యవధిలో అథారిటీ ద్వారా విచారణ నిర్వహించబడుతుంది.

| తేదీ | సమయము | గ్రామము | గ్రామ పంచాయతీ | ఆవాసము పేరు | విచారణ స్థలము |
|---|---|---|---|---|---|
| 23.01.2026 | 10.00 AM | పెదమద్దూరు | పెదమద్దూరు | పెదమద్దూరు | APCRDA యూనిట్ కార్యాలయము, పెదమద్దూరు |

7. లిఖితపూర్వకంగా లేదా మౌఖికంగా తెలియపరచిన అన్ని అభ్యంతరాలు / సలహాలు పరిగణనలోనికి తీసుకోబడును. అదేవిధముగా ఈ సలహాలను లేదా అభ్యంతరాలను ప్రణాళిక హేతుబద్ధత మరియు ప్రజా ప్రయోజనాల ఆధారంగా అథారిటీ వీటిని అంగీకరించవచ్చును. సవరించవచ్చును లేదా తిరస్కరించవచ్చును.

**షెడ్యూల్ – ఎ : భూ సమీకరణ పథకము క్రింద ప్రతిపాదించిన భూ విస్తీర్ణం**

| జిల్లా : పల్నాడు జిల్లా | | | మండలం: అమరావతి | | |
|---|---|---|---|---|---|
| వరుస సంఖ్య | గ్రామం పేరు | RSR విస్తీర్ణం (ఎకరాలు) | గ్రామ పంచాయతీ పేరు | ఆవాసము పేరు | జనాభా లెక్కల ప్రకారము ఆవాసము కోడ్ నెం. |
| 1 | పెదమద్దూరు | 1145.00 | పెదమద్దూరు | పెదమద్దూరు | 589948 |

**షెడ్యూల్ – బి: భూ సమీకరణ పథకము క్రింద గ్రామాల వారీగా ప్రతిపాదించిన భూ విస్తీర్ణం**

| జిల్లా : పల్నాడు జిల్లా | | | మండలం : అమరావతి | | | | గ్రామం : యండ్రాయి | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | హద్దులు | | | |
| వరుస సంఖ్య | సర్వే నెం. | సబ్ డివిజన్ నెం. | మొత్తం విస్తీర్ణం (ఎకరాలు) | భూమి వివరము | LPS క్రింద విస్తీర్ణం (ఎకరాలు) | భూ యజమాని పేరు | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర |
| భూ సమీకరణ పథకము క్రింద పెదమద్దూరు గ్రామములో ప్రతిపాదించిన భూ విస్తీర్ణం యొక్క వివరములు వెబ్ లాండ్ పోర్టల్ లో అందుబాటులో కలవు. | | | | | | | | | | |

**సమర్పించవలసిన వివరములు**

8. **సమర్పించవలసిన పద్ధతి:** కాంపిటెంట్ అథారిటీ కార్యాలయం / గ్రామ సచివాలయం / ఆన్‌లైన్ ద్వారా కూడా (ఈ సౌకర్యం ఉంటే) మీ అభ్యంతరాలు / సలహాలు / సూచనలు, తెలియజేయవచ్చును.
9. **గడువు:** ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజులలోపు.

**సంప్రదించవలసిన వారి వివరాలు:**
1. పేరు:**కె.లలిత**
2. హోదా: **కాంపిటెంట్ అథారిటీ**
3. కార్యాలయ చిరునామా: ఇంటి నెం:**3-55, MPP** స్కూల్ ఎదురుగా, పెదమద్దూరు గ్రామము, అమరావతి మండలం
4. ఫోన్: **9676257793**

జారీ చేసినవారు
**కాంపిటెంట్ అధికారి ( అధికృత అధికారి)**
**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత భూ సమీకరణ పథకము**
**పెదమద్దూరు యూనిట్, అమరావతి మండలం, పల్నాడు జిల్లా.**

వార్త

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

-వివేకానందుడు

# కోనసీమలో చమురు కుంపటి!


ప్రకృతి కోనసీమను మరో బ్లోఅవుట్ భయపెడుతోంది. భూగర్భంలో దాగిన సహజవాయు పెల్లుబికినప్పుడు ఎక్కడ ఏమాత్రం లీకయినా మంటలే మంటలు. ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయాల్సిందే. ఆ ప్రాంతంలో జనజీవనం స్తంభించిపోతుంది. చమురు సహజవాయువుల సంస్థ ఆప్రాంతంలో చమురు నిక్షేపాలను వెలికి తీసిన తర్వాత ఎప్పుడో అప్పుడు ఎక్కడో అక్కడ గ్యాస్ లీకై మంటలు వెదజల్లడం సహజం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలోని మోరి 5 డ్రిలింగ్ సైటులో సోమవారం ఉదయం భీకర ధ్వనితో పేలుళ్ల వెంటవెంటనే ఎగసిన మంటలతో జనం చెల్లాచెదురయ్యారు. అగ్నిజ్వాలలు 30మీటర్ల ఎత్తుకు చేరాయి. వాటినదుపులోకి తేవడానికి పడే కష్టం ఇంతా అంతా కాదు. పట్టపగలు పదకొండున్నర గంటల సమయంలో ఈఉత్పాతం జరిగింది కనుక జనం జాగ్రత్త పడ్డారు కానీ లేకుంటే వారు ఆదమరచి నిద్రిస్తున్న వేళ జరిగి ఉంటే ఏమయ్యేదో ఊహించుకుంటేనే భయమేస్తోంది. కోనసీమ గర్భాన చమురు సహజవాయువులు కొన్ని తరాల వరకు సరిపడే సహజసంపద ఉంది. దీనికోసం కన్నేయని అంతర్జాతీయ సంస్థలు లేవంటే నమ్మాలి. కొన్ని కార్పొరేట్ సంస్థలు కూడా అమాంతం కోనసీమను కబళించాలని చూసాయి. అక్కడ భూగర్భంలో నిక్షిప్తమైన సహజ వనరుల కోసమే. గతంలో ఇదే ప్రాంతంలోని కొమరాడ బావి నుంచి బ్లో అవుట్‌లు జరిగినప్పుడల్లా కోనసీమ ప్రాంత ప్రజానీకం నిద్రలేని రాత్రులు గడిపేది. 1993లో ఆ తర్వాత 1995లో పాశర్లపూడి 19ఎ బావిలో డ్రిల్లింగ్ చేస్తుండగా బ్లో అవుట్ సంభవించింది. మూడోసారి జరిగిన బ్లో అవుట్ పర్యవసానం ప్రాణాలను బలితీసుకొంది. పాశర్లపూడి బ్లోఅవుట్‌లో 65 రోజుల పాటు దేశ విదేశాల్లోని నైపుణ్య సంస్థలన్నీ అక్కడే ఉండి బ్లో అవుట్‌ను లొంగదీసుకునేందుకు విశ్వప్రయత్నం చేశాయి. ఎప్పటికో కానీ లొంగిరాలేదు. ఆ తర్వాత 2014లో మామిడి కుదురు మండలం 'నగరం' గ్రామంలో గెయిల్ కంపెనీపైపు పగిలింది. గ్యాస్ లీకైంది. 22మంది కాలిబుగ్గిపాలయ్యారు. తరచు జరిగే బ్లో అవుట్‌లకు కోనసీమ అలవాటు పడిపోయింది. అయినా చమురు సహజవాయువులసంస్థ గుణపాఠాలు నేర్వలేదు. బ్లో అవుట్‌లు వల్ల జరిగే ఆర్థిక నష్టం ఎంతో చెప్పనలవికాదు. ప్రస్తుతం జరిగిన బ్లో అవుట్ వలన నష్టపోయిన మొత్తం వందల కోట్లలోనే ఉంటుంది. అగ్నికీలలకు ఎన్నో కొబ్బరిచెట్లు మాడి మసైపోయాయి. ఒక్కసారిగా బయటికొచ్చిన మంటలు కార్చిచ్చులా వ్యాపించడం వల్ల ఇరుసుమండ, లక్కవరం గ్రామస్తులు తీవ్ర భయభ్రాంతులైనారు. కొన్ని రిగ్‌లు, లాగింగ్ టూల్స్, భారీ వాహనాలు కాలిపోయాయి. పరిసరాల్లోని పంటలు, ఆక్వా సాగుకు భారీగానే నష్టం వాటిల్లింది. గ్యాస్ బావి నుంచి ఉధృతంగా బయటికొచ్చిన మంటలు అర్ధరాత్రి కూడా కొనసాగాయి. వీటన్నిటిని అదుపు చేసేందుకు స్థానిక సాంకేతికత ఏమాత్రం సరిపోదు. ఒకప్పుడు 'బాంబేహై'గా ప్రసిద్ధి చెందిన ఆ ప్రాంతంలో బ్లో అవుట్‌లు జరగకుండా సన్నద్ధమయ్యే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయలేకపోయింది. బ్లో అవుట్ జరిగిన ప్రాంతంలో అరకిలోమీటరు వరకు '50'డిగ్రీల ఉష్ణోగ్రత వ్యాపించి ఉంది. ఈ సందర్భంగా విద్యుత్‌వైర్లు మాడిపోయి విద్యుత్ ఘాతాల వంటి ప్రమాదాలు జరగకుండా కరెంటు ఆపారు. బావిలో గ్యాస్ పీడనస్థాయి తగ్గి, మంటలు అదుపులోకి వచ్చే వరకు నియంత్రణ చర్యలు జరుగుతూనే ఉంటాయి. ఆపై బావుల శుద్ధి పునరుద్ధరణ వంటి పనులు పూర్తయ్యేసరికి కనీసం వారం రోజులు పట్టే అవకాశముంది. 1993లో గ్యాస్ నిల్వలు ఏ మేరకు నిక్షిప్తమయ్యాయో తెలుసుకునేందుకు మోరి 5 వెల్‌ని తవ్వారు. 2024లోనే ఈ బావిని డీప్ ఇండస్ట్రీస్‌కు సబ్‌లీజ్‌కు ఇచ్చారు. ఘటన జరిగిన రోజున ఇదే బావిలో 2500మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్ (వర్క్ ఓవర్ రిగ్)కు ప్రయత్నించారు. దాంతో బావిలో పీడనం పెరిగిపోయింది. ఆ సమయం లోనే పీడనం ఎక్కువై క్రూడాయిల్‌తో కలిసి ఒక్కసారిగా గ్యాస్ ఎగజిమ్మింది. బ్లో అవుట్‌లో కనీసం 500,600 కొబ్బరిచెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రస్తుతం మంటల విస్తరణ ఆగింది. డ్రిలింగ్ నిలిపివేశారు. ప్రస్తుతం ఈ బావిలో 20వేల నుంచి 40వేల క్యూబిక్ వరకు గ్యాస్ ఉందని అంచనా వేస్తున్నారు. ఏ మేరకు మండిపోయిందో తెలిస్తే తప్ప నష్టాన్ని అంచనా వేయలేరు. 1995లో జరిగిన మామిడి కుదురు మండలం పాశర్లపూడిలో అతి పెద్ద బ్లోఅవుట్ జరిగింది. దేశచరిత్రలో ఇదే పెద్ద బ్లో అవుట్. ఎలా అదుపు చేయాలో తెలియక నిపుణులు సైతం తలలు పట్టుకుకూర్చున్నారు. ఎన్నో కోట్ల వ్యయమయ్యింది కూడా. నాలుగైదు దశాబ్దాల క్రితం కోనసీమ అంతర్భాగంలో బావులున్నాయని తెలుసుకోగానే ఆ ప్రాంతం విశ్వవ్యాప్త ఖ్యాతి పొందింది. అప్పట్లో ఎన్నో బావులు తవ్వినా నిరుపయోగంగా ఉన్న వాటిని తర్వాత తర్వాత వినియోగంలో లేని బావులను మూసివేయలేదు. అవి కూడా ప్రమాదమేనని భావించినా అలాంటి రక్షణ చర్యలేవీ ఓఎన్‌జిసి చేపట్టలేదు. ఆనాటి పైప్‌లైన్లే ఇప్పటికీ వినియోగిస్తున్న సందర్భాల్లో వాటిని ఏ సందర్భంలోనూ క్లీన్ చేయలేదు. అలా కాల దోషం పట్టిన బావుల్లోంచి లీకయిన సందర్భాలు ఎన్నోఉన్నాయి. అయినా ఖర్చుకు భయపడి వాటి మరమ్మతులు చేయించలేదు. వాటి తాలూకు ఆ లీకులే ఇప్పుడు ఎన్నో కోట్ల నష్టాలను తెచ్చిపెడుతున్నాయి. ముందు జాగ్రత్తగా పురాతన పైప్‌లైన్‌లను మారిస్తే కోనసీమ కార్చిచ్చు దావానంలా వ్యాపించి ఉండేది కాదు.

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు ఎమర్సన్

ఇతరులలో మంచి చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### కొబ్బరి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

కోనసీమ జిల్లాలోని మలికిపురం మండలం సమీపంలోని ఇరుసుమండ మోరీఫిల్డ్5వద్ద డ్రిల్లింగ్ చేస్తున్న సమయంలో జరిగినబ్లోఅవుట్ మంటల వల్ల ప్రాణాపాయం లేకపోయినా వందల కొబ్బరిచెట్లు మాడిపోయాయి. కొడుకు ఆసరా లేకపోయినా కొబ్బరి చెట్టును నమ్ముకుని బ్రతకవచ్చని కోనసీమ వారు అంటుంటారు. కొన్నేళ్ళ క్రితం ఇదేకోనసీమలో పాశర్లపుడి బ్లోఅవుట్‌నుగుర్తుకు తెస్తోంది. అప్పుడు విదేశాల నుండి నిపుణులను మంటలు ఆర్పే పరికరాలనుతీసుకువచ్చారు. గ్యాస్ లీకేజీలుసరైన రక్షణ చర్యలుముందుగా తీసుకోకపోవడమే కారణమనిపిస్తోంది. కొన్నివందల కోట్ల రూపాయలు నష్టం జరిగిందని ఇప్పటికేఅంచనావేశారు. కొబ్బరి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. అక్కడి ప్రజలకు సరైన పునరావాసం కల్పించాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### నకిలీ రూపాలతో మోసాలు

డిజిటల్ యుగంలోసాంకేతికత జీవితంసులభతరం చేస్తున్న కొద్దీ, అదే సాంకేతికతను ఆయుధంగా మలచుకుని మోసాలకు పాల్పడేశక్తులు కూడా పెరుగుతున్నాయి. ఇటీవలికాలంలో అత్యంతప్రమాదకరంగా మారుతున్న సైబర్ నేరాలలో కృత్రిమ మేధ ఆధారిత నకిలీ రూపకల్పన మోసాలు ముఖ్యమైనవిగా నిలుస్తున్నాయి. మనిషి ముఖం, స్వరం, మాటతీరు, భావప్రకటనలను అసలైనట్లే అనుకరించి నకిలీ దృశ్యాలు, ధ్వనులు సృష్టించడం ఇప్పుడు నేరగాళ్లకు సులభమైంది. వినోదం, పరిశోధన కోసం ఉపయోగించాల్సిన ఈ సాంకేతికత, ప్రజల నమ్మకాన్ని దోచుకునే సాధనంగా మారడం ఆందోళనకరం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అమెరికా ఆధిపత్యం

బ్రిటిష్ వలస కాలం మళ్లీ వచ్చిందా అంటే అవుననే అనిపిస్తుంది. అమెరికా ఆధిపత్యంతో వివిధ దేశాలను తమ చెప్పుచేతల్లో పెట్టుకోవాలి. వెనిజులాకు పట్టిన గతే రేపు క్యూబా కొలంబియా మెక్సికో దేశాలకు పడుతుందని చెపుతున్న ఆ ట్రంపరికి అడ్డు ఆపు లేకుండా పోతోంది. వలస కాలంలో మూడు దశలున్నాయి. ఒకటి వ్యాపార పెట్టుబడి దారి దశ , పారిశ్రామిక పెట్టుబడి దారి దశ లాంటి పోకడలు మనం ట్రంప్ కాలంలో చూస్తున్నాం.

- భారత అవినాష్, జనగామ

### ఇంధన స్వేచ్ఛ - తెలంగాణ ప్రయోజనం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మోడీకి నేను అసంతృప్తిగా ఉన్నానని తెలుసు అన్నవ్యాఖ్యలు, భారత్‌పై టారిఫ్‌ల హెచ్చరికలతో కలిసి అంతర్జాతీయ వాణిజ్య రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. రష్యానుంచి భారత్ చమురు కొనుగోళ్లను తగ్గించాలన్న ఒత్తిడే ఈవ్యాఖ్యల వెనుక ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అయితే ఈ అంశాన్ని కేవలం విదేశాంగ కోణంలోనే కాకుండా, రాష్ట్రాల ఆర్థిక ప్రయోజనాల పరంగా కూడా చూడాల్సిన అవసరం ఉంది. తెలంగాణ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి ఇంధన ధరలు అత్యంత కీలక అంశం. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలు, ఐటీ రంగం, రవాణావ్యవస్థలు పెద్దఎత్తున ఇంధనంపై ఆధారపడి ఉన్నాయి. చమురు ధరలు పెరిగితే నేరుగా ప్రభావం పడేది రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాలపైనే. అలాంటి సమయంలో తక్కువ ధరకు లభించే రష్యా చమురును భారత్ దిగుమతి చేసుకోవడం తెలంగాణకు కూడా ప్రయోజనకరం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### దుష్ట రాజకీయాలు

ముడుచుకుని మూలన కూర్చుంటె పదవులు రావు అధికారం అందదు. వీటికోసం వ్యూహాలు రచించాలి. ఎత్తులు, పైఎత్తులు, కుట్రలు, కుతంత్రాలు చేయాలి. అధికార పదవిలో కూర్చోవాలనుకునేవారు మిత్రుడు, హితుడు చుట్టం అని చూడకూడదు. ఎవరినైనా ముంచేయాలి. వంచించాలి. వ్యతిరేకించేవారిని తన వైపుతిప్పుకోవాలి. ప్రతికూలపరిస్థితులను అనుకూలంగా మార్చుకోవాలి. సినీరంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఎన్టీఆర్‌కి ఇవేమీ తెలియవు. మంచి వారిలాగా నమ్మకస్తుల్లాగా నటిస్తూ తన వెనుక గోతులు తవ్విన వారిని కనిపెట్టలేకపోయారు. అందుకే రెండుసార్లు వెన్నుపోట్లకి గురై పదవిని కోల్పోయారు.

- మిథునం, హైదరాబాద్

### దివంగత ప్రధానులపై విమర్శలు

నెహ్రూ కుటుంబ సభ్యులు స్వార్థపరులే అయితే దేశం ఎలాపోతే మాకేంటి? బ్రిటిషువాళ్లు పాలిస్తేమాకేంటి మరో దేశంవాళ్లు పాలిస్తే మాకేంటి. మేమ్ బాగానే ఉన్నాం. మాకు అంతులేని సంపద ఉంది. దాన్ని అనుభవిస్తూ సుఖంగా ఉంటాం అనుకునే వాళ్లు దేశ స్వాతంత్ర్య పోరాటాల్లో వారి కుటుంబం ఎందుకు పాలుపంచుకుంటుంది. వ్యవసాయ పారిశ్రామిక రంగాల అభివృద్ధి కోసం ఎందుకు పాటుపడుతుంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆదివాసీ సాంస్కృతిక వైభవం.. మేడారం జాతర

**ఈ మహాజాతరను 'తెలంగాణా కుంభ మేళా'గా పేర్కొంటారు. కోరిక కోర్కెలు తీర్చే అమ్మవార్లకు ఘనమైన పూజలు చేస్తారు. ఇంత పెద్ద ఎత్తున జరిగే జాతరకు ఈసారి మేడారం పునఃనిర్మాణం పనుల వలన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. తెలుగు జాతి చరిత్రలో కాకతీయ సామ్రాజ్యాన్ని స్వర్ణయుగంగా, మహోజ్వల ఘట్టంగా పేర్కొంటారు. చరిత్ర పరిశీలిస్తే కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు ఓరుగల్లును రాజధానిగా చేసుకొని పరిపాలించిన కాలంలో ఆదివాసీలు తమ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కొరకు పోరాటం చేసి తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆదివాసీ హక్కులను కాపాడిన వీరవనితలుగా సమ్మక్కసారలమ్మలు చరిత్రలో ప్రసిద్ధిపొందారు. వారి బలిదానాలనే నేడు 'మేడారం మహా జాతరగా'నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.**



జి. లక్ష్మణ్ కుమార్

ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఆదివాసీ జాతరగా 'సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర' ప్రతి రెండేళ్లకోసారి మాఘ పౌర్ణమి రోజుల్లో జరిగే క్రతువు. దశాబ్దాల కాలం నుండి బుధ, గురు, శుక్ర, శనివారాలలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ఈ మహా జాతరను 'తెలంగాణా కుంభ మేళా'గా పేర్కొంటారు. కోరిక కోర్కెలు తీర్చే అమ్మవార్లకు ఘనమైన పూజలు చేస్తారు. ఇంత పెద్ద ఎత్తున జరిగే జాతరకు ఈ సారి మేడారం పునఃనిర్మాణం పనుల వలన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. తెలుగు జాతి చరిత్రలో కాకతీయ సామ్రాజ్యాన్ని స్వర్ణ యుగంగా, మహోజ్వల ఘట్టంగా పేర్కొంటారు. చరిత్ర పరిశీలిస్తే కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు ఓరుగల్లును రాజధానిగా చేసుకొని పరిపాలించిన కాలంలో ఆదివాసీలు తమ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కొరకు పోరాటం చేసి తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆదివాసీ హక్కులను కాపాడిన వీరవనితలుగా సమ్మక్కసారలమ్మలు చరిత్రలో ప్రసిద్ధిపొందారు. వారి బలిదానాలనే నేడు 'మేడారం మహా జాతరగా'నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. నేడు మేడారం స్వరూపం పూర్తిగా మారిపోయింది. భక్తులు మెచ్చేలా ఈ చారిత్రిక ప్రదేశ వైభవాన్ని చాటి చెప్పేలా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జాతర నిర్వహణకు అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చారు. మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు విస్తృత ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. ఇప్పుడు చూస్తే కొత్త సొబగులు, కాంతులు వారిని కట్టిపడేస్తున్నాయి. ఎన్ని కోట్లు వెచ్చించినా తాత్కాలికమే అనే స్థాయి నుండి ఈసారి చిరస్థాయిగా ఉండేటట్లు తరతరాలుగా వస్తున్న ఆచార వ్యవహారాలను, సంస్కృతీ సాంప్రదాయాలు కలగలిపి అపురూప జాతరగా తీర్చిదిద్దడం చెప్పుకోదగినది. వందల ఏళ్లపాటు చెక్కుచెదర కుండా నిలిచేలా గద్దెల శాశ్వత పునః నిర్మాణం పనులు చేపట్టింది. గద్దెల విస్తరణ, ఆలయ ప్రాంగణం చుట్టూ గ్రానైట్ రాతి ప్రాకార నిర్మాణం, స్వాగత తోరణాల ఏర్పాటు అద్భుత సౌందర్యానికి ఆలవాలంగా ఉన్నాయి. మేడారం గద్దెల చుట్టూ నిర్మిస్తున్న 32 గ్రానైట్ పిల్లర్లపై ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు, చరిత్రను తీర్చిదిద్దారు. మార్బుల్ శిలలతో గద్దెలూ జంపన్న వాగు సుందరీకరణ, డ్రైనేజీ వ్యవస్థలు, ఫ్లడ్ మేనేజ్ మెంట్, 60అడుగుల నుంచినాలుగు లైన్లకు రోడ్ల విస్తరణ, క్యూలైన్లు, సత్రాలు, వాచ్ టవర్లు, గ్రీసరీ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మరోవైపు జాతర సజావుగా సాగేందుకు మహా కుంభమేళాలో భాగస్వాములైన నిపుణుల బృందం మేడారానికి చేరుకుంది. జాతర జరిగే ప్రాంతం, అక్కడికి దారి తీసే మార్గాలు, జాతర రద్దీ ఉండే ఉప ఆలయాలను సందర్శించి, అధికారులకు సూచనలు, సలహాలు చేసింది. ఈసారి జాతరకొచ్చే భక్తులకు ఏర్పాటైన పార్కింగ్ గద్దెల సమీపంలోనే ఏకకాలంలో వేల వాహనాల పార్కింగ్కు దోహదపడుతుంది. ఆ నాలుగు రోజులూ డ్రోన్‌షో ప్రత్యేక ఆకర్షణ కానున్నది. జాతరపై సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు డాక్యుమెంటరీ కూడా రూపొందిస్తున్నారు. మేడారంసమ్మక్క సారలమ్మ మహా జాతరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. మొత్తం రూ.251 కోట్లతో మేడారం సమగ్ర అభివృద్ధికి శ్రీకారం



చుట్టింది. గద్దెల విస్తరణకే రూ.101 కోట్లు కేటాయించింది. 4,000టన్నుల గ్రానైట్తో గద్దెల ప్రాంగణ నిర్మాణ పనులు చేపట్టారు. 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించిన 7,000కి పైగా శిల్పాలు, 930 ఏళ్ల కోయల తాళపత్ర గ్రంథాల ఆధారంగా శిల్ప రూపకల్పన చేశారు. ప్రస్తుతం ఉన్న చెట్లను తొలగించకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. బండారి, మర్రి, వెదురు, వేప, ఇప్ప తదితర 12 రకాల పవిత్ర వృక్షాలు ఇక్కడ ఉన్నాయి. 140 రకాల ఆయుర్వేద మొక్కల నాటనున్నారు. శాస్త్రానుసారం సలహాలతో సకల ఏర్పాట్లు జరుగుతున్నాయి. గద్దెల ప్రాంగణాన్ని రాతిచారిత్రక కట్టడాలమధ్య పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉంటుంది. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం నిర్మిస్తున్నారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నారు. శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్ద పీట వేశారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణంలో కుడ్య చిత్రాలుగా గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా చెక్కించారు. ఇందుకోసం తెలుపు రంగు రాళ్లను ఆంధ్రప్రదేశ్లోని అన్నమయ్య జిల్లా రాయచోటి నుంచి నంద్యాల జిల్లా ఆళ్ల గడ్డకు తరలించి శిల్పులతో చెక్కించాక మేడారానికి తీసుకొచ్చారు. మేడారంలో కోయల ఆచార సంప్రదాయాలకు తగ్గట్టుగా సమ్మక్క సారక్క తల్లుల చరిత్ర అందరికీ తెలిసేలా శిలలపై చెక్కించారు. కోయల వద్ద దొరికిన 930ఏండ్ల నాటి తాళపత్ర గ్రంథాల ఆధారంగా చెక్కించిన శిల్పాలు, చిహ్నాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సమ్మక్కసారక్క పగిడిద్దరాజు, గోవిందరాజు, కోయల ఇష్టదైవాలకు ప్రతిరూపంగా భావించే పులి, జింక, దుప్పి, పావురం, ఏనుగు, నెమలి, మొసలి, పశుపక్ష్యాదులతోపాటు కోయల జీవనశైలికి, ఆచార సంప్రదాయాలకు, గొట్టుగోత్రాలకు ప్రతిరూపంగా భావించే సూర్య చంద్రులు, త్రిశూలం, నెలవంక, బండిచక్రాలు, అడ్డ, నిలువు గీతలకు స్తంభాలపై చోటు దక్కింది. అలాగే సమ్మక్క సారలమ్మ వంశస్తులైన దాదాపు 250 కోయల ఇంటి పేర్లు, వారి మూలాలను శిలలపై చెక్కి వారి చరిత్రను భావితరాల కోసం నిక్షిప్తం చేశారు. గద్దెల ముందు తెల్లనిగ్రానైట్ స్తంభాలతో ఏర్పాటు చేస్తున్న ప్రధానద్వారం, ఆయా శిలలపై సమ్మక్కసారలమ్మ పూర్వీకులతోపాటు, కోయల జీవనశైలిని తెలిపేలా చెక్కిన ఏడు వేల బొమ్మలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. సమ్మక్క సారలమ్మతో పాటు 3,4,5,6,7 గొట్టుగోత్రాలను బొమ్మలుగా చెక్కారు. గద్దెల చుట్టూ బయటి వైపు శిలలపై ఆదివాసీల జీవన విధానం, వారి దేవతల బొమ్మలు, ఇంకా 750 కోయ ఇంటి పేర్లకు సంబంధించిన జీవన చిత్రాలను గీశారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా వ్యవహరించిన సమ యంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. ఆ సమయంలో ప్రజలు, ఆదివాసీలు మేడారంలో అభివృద్ధి పనులు, పునర్నిర్మాణ పనులు చేపట్టాలనీ, జాతరకు అన్నిహంగులు కల్పించాలని కోరారు. తాము అధికారంలోకి రాగానే తప్పకుండా మేడారంలో పునర్నిర్మాణ పనులు చేసి తీరుతామన్న హామీ నేడు నిజమైంది. నేడు మేడారం అభివృద్ధికి అడుగులు పడ్డాయి. మేడారం ఆలయంలో పునః నిర్మాణం పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతి రోజూ సమీక్షించడం విశేషం. మన దేశంలో లెక్కలేనన్ని జాతర్లు ఉన్నప్పటికిని మేడారం జాతర ప్రత్యేకతనే వేరు. చరిత్ర ప్రసిద్ధి చెందింది. 2026 జనవరి 28వ తేదీ బుధ వారం సారలమ్మ రాకతో మేడారం మహాజాతర ప్రారంభమ వుతుంది. 29న గురువారంసమ్మక్క దేవత గద్దెకు రావడం, 30న శుక్రవారం భక్తులు మొక్కులు సమర్పించుకోవడం, 31వ తేదీ దేవతల వనప్రవేశంతో జాతర ముగియనుంది. సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు దేశ విదేశాల నుంచి సైతం భక్తులు వస్తుంటారు. తాము మారుతున్నా ఈ జాతర తీరు మారలేదు. ఇదొక ఆధ్యాత్మిక శోభాయాత్రంగా రూపుదిద్దుకొంది. ●

(అసిస్టెంట్ డైరెక్టర్ సమాచార,పౌర సంబంధాల శాఖ కరీంనగర్)

# కొత్త సుంకాలు 'పొగాకు'ను ఆపగలవా?

డా : చిట్యాల రవీందర్

దేశవ్యాప్తంగా పొగాకు ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకాలు భారీగా పెరగనున్నాయి. ఇది కేవలం పన్నుల పెంపు మాత్రమే కాదు, ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభు త్వం సంధించిన ఒక శక్తివంతమైన అస్త్రం. ముఖ్యంగా యువతను, సామాన్యులను ఈ ప్రాణాంతక వ్యసనంనుండి దూరం చేయడమే లక్ష్యంగా ఈ నూతన పన్ను విధానం రూపొందించబడింది. ఈ మార్పుల వల్ల సిగరెట్లు, గుట్కా, నశ్యం వంటి ఉత్పత్తుల ధరలు సామాన్యుడికి భారంగా మారనున్నాయి, తద్వారా వినియోగం తగ్గుతుందని నిపు ణులు భావిస్తున్నారు. రానున్న పన్నుల నూతన ముఖచిత్రం ఆలోచింపజేసేదిలా వుంది. ప్రస్తుత జీఎస్టీ పరిహార సెస్ స్థానంలో కేంద్రం నేరుగా ఎక్సైజ్ సుంకాలనుప్రవేశపెట్టింది. సిగరెట్ల పొడవు, వాటి నాణ్యత ఆధారంగా పన్ను రేట్లలో భారీ వ్యత్యాసాలు ఉన్నాయి. ఉదాహరణకు, 65 మిల్లీమీటర్ల లోపు ఉండే ఫిల్టర్ సిగరెట్లపై వేయి స్టిక్కులకు సుమారు 2,100 రూపాయల సుంకం విధిస్తుండగా, ప్రీమియంరకం సిగరెట్లపై అది 8,500 రూపాయల వరకు పెరిగింది. అంటే ఒక్కో సిగరెట్ ధరపై కనీసం రెండు నుండి ఐదు రూపా యల వరకు భారం పడే అవకాశం ఉంది. అదేవిధంగా గుట్కా వంటి ప్రమాదకర పదార్థాలపై 91శాతం, నమలడం ద్వారా తీసుకునే పొగాకుపై 82 శాతం సుంకం విధించడం గమనార్హం. దీనివల్ల మార్కెట్‌లో వీటి ధరలు ఆకాశాన్ని తాకనున్నాయి. ఇది ఒక రకంగా పొగాకు వినియోగదారుల కు ప్రభుత్వం ఇస్తున్న హెచ్చరిక వంటిదే. ప్రభుత్వ ప్రయత్నమల్లా వ్యసనం నుండి విముక్తి కోసమే అనేది గమనించాల్సిన సంగతి.

పొగాకు వినియోగం అనేది కేవలం వ్యక్తిగత అలవాటు కాదు, అది ఒక సామాజిక జాడ్యం. భారతదేశంలో ఏటా లక్షలాది మంది క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలతో మరణి స్తున్నారు. ఒక ఇంట్లో సంపాదించే వ్యక్తి పొగాకు బారిన పడి అనారోగ్యానికి గురైతే, ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా, మానసికంగా



చితికిపోతుంది. ప్రభుత్వం విధిస్తున్న ఈ అధిక పన్నులు ముఖ్యంగా విద్యార్థులు, యువతను దృష్టిలో పెట్టుకుని చేసినవి. తక్కువ ధరలో దొరికే ఉత్ప త్తులకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసు కుంటున్న వేళ, ఈధరల పెంపు వారిని నియంత్రించగల దు. ధర పెరిగినప్పుడు కొనుగోలు శక్తి తగ్గుతుంది. తద్వారా కొత్తగా వ్యసనానికి లోబడే వారి సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఈ పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజారోగ్య రక్షణ కోసం, ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సాలయాల ఏర్పాటుకు, అవగాహన కార్యక్రమాలకు వినియోగించనుంది. పొగాకు వల్ల కలిగే నష్టాలను చికిత్స చేయడం కంటే, దాని వినియోగాన్ని నిరోధించడమే మేలని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోంది. 'హెల్త్ అండ్ నేషనల్‌సెక్యూరిటీ సెస్' పేరుతో వసూలు చేసే ఈ నిధులు దేశ ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి తోడ్పడతాయి. ఇది దీర్ఘకాలంలో దేశ ఉత్పాదకతను పెంచుతుంది. ఆరోగ్యవంతమైన పౌరులే దేశానికి నిజమైన సంపద అనేసూత్రాన్ని ప్రభుత్వం ఈ రూపంలో ఆచరణలో పెడుతోంది. ఈ పన్నుల పెంపు వల్ల పొగాకు దిగ్గజ సంస్థల లాభాలపై ప్రభావం పడవచ్చు. కానీ ప్రభుత్వ ఉద్దేశం లాభాల కంటే ప్రజల ప్రాణాలకే ప్రాధాన్యత ఇవ్వడం. పన్నుల ఎగవేతను అరికట్టడానికి యంత్రాల సామర్థ్యం ఆధారంగా పన్ను లెక్కించే విధానాన్ని తీసుకురావడం ఒక విప్లవాత్మక మార్పు. ఇది అక్రమ తయారీని అరికట్టడమే కాకుండా, మార్కెట్‌లో పారదర్శకతను పెంచుతుంది. గిరిజన, పేద కార్మికులు ఆధారపడి ఉన్న బీడీ పరిశ్రమపై సుంకాలను కనిష్టంగా ఉంచడం ద్వారా ప్రభుత్వం సామాజిక సమతుల్యతను కూడా కాపాడింది. పొగాకు మహమ్మారిని దేశం నుండి తరిమికొట్టే ప్రయాణంలో ఫిబ్రవరి 1 నుండి అమలులోకి వచ్చే ఈ ఎక్సైజ్ సుంకాలు కీలక పాత్ర పోషించనున్నాయి. పౌరులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఈ ధరల పెరుగుదల ఒక మంచి సాకుగా మారుతుందని ఆశిద్దాం. పొగాకురహిత భారతమే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రస్థానంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. డబ్బు కంటే ప్రాణం విలువైనదని గుర్తించి, ఈ విషపూరిత అలవాట్లకు స్వస్తి పలకడమే మనం దేశానికి ఇచ్చే నిజమైన గౌరవం. ●

# ఉరిశిక్షలతో మసకబారుతున్న సౌదీ ప్రతిష్ట

జి.సత్యనారాయణరాజు

తెలుగు సినిమా అభిలాషలో అమాయకుడికి శిక్ష పడకూడదనే సందేశం ఇస్తారు మెగాస్టార్ చిరంజీవి. స్టాప్ అనే అరుపుతో ఉరిశిక్ష ఆగిపోవడం అనేది మనం సినిమాల్లోనే చూస్తుంటాం. కానీ పెద్ద పెద్ద నేరాలకు ఇస్లామిక్ దేశాల్లో ఉరిశిక్షలు సర్వసాధారణం. సౌదీ అరేబియా లాంటి దేశాల్లో వందలాది ఉరిశిక్షలు అమలవుతుంటాయి. 2025లో సౌదీ రికార్డు స్థాయిలో 356 మందికి ఉరిశిక్షల్ని అమలు చేసింది. ఒకే ఏడాదిలో మరణశిక్షలకు గురైనఖైదీల విషయంలో సౌదీ రికార్డ్ సృష్టించింది. ఉరిశిక్షల పెరుగుదలకు ప్రధాన కారణం మాదకద్రవ్యాలపై యుద్ధం అనిఅక్కడి నిపుణులు చెబుతున్నారు. మొదటిసారిగా అరెస్టయిన వారిలో కూడా చాలామంది ఇప్పుడు ఉరిశిక్షలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక డేటా ప్రకారం, 2025లో కేవలం డ్రగ్స్ సంబంధిత కేసుల్లోనే 243 మందికి ఉరిశిక్ష విధించారు. 2024లో సౌదీ338 మందికి ఉరిశిక్ష విధించింది. సుమారు మూడు సంవత్సరాల పాటు మాదకద్రవ్యాల కేసులలో మరణశిక్షను నిలిపివేసిన తర్వాత, సౌదీ అరేబియా 2022లో మాదకద్రవ్యాల నేరాలకు ఉరిశిక్షలను తిరిగి ప్రారంభించింది. ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం అరబ్ ప్రపంచంలో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అయిన సౌదీ అరేబియాలోకి క్యాప్టగాన్ అనే అక్రమ ఉత్ప్రేరకానికిఅతిపెద్ద మార్కెట్ ఉంది. ముఖ్యంగా సిరియా నుంచి ఇది సరఫరా అవుతుంది. మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రారంభించినప్పటి నుండి, దేశం హైవేలు, సరిహద్దు క్రాసింగ్‌ల వద్ద పోలీసు తనిఖీ కేంద్రాలను పెంచింది. ఈ తనిఖీల్లో మిలియన్ల కొద్దీ మాదక ద్రవ్యాల మాత్రలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి డజన్ల కొద్దీ స్మగ్లర్లు పట్టుబడ్డారు. ఇలా పట్టుబడుతున్నవారిలో విదేశీయులే ఎక్కువగా ఉన్నారు. ఖైదీల్లో ప్రవర్తన మార్చడానికి బదులు ఇలా విచ్చలవిడిగా ఉరిశిక్షలు అమలు చేయడం సౌదీ ప్రతిష్టను దెబ్బతీస్తుందని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఆధునిక దేశంగా మారాలని భావిస్తున్న సౌదీ అరేబియాకి ఇది విరుద్ధమని మానవ హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉరిశిక్షల అమలు క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ విజన్ 2030 సంస్కరణల ఇమేజ్‌ను దెబ్బతీస్తుందని విదేశీ నిపుణులు అంటున్నారు. శాంతి భద్రతలను కాపాడటానికి మరణశిక్షలు అవశ్యం అని అక్కడి పాలకులు చెబుతున్నారు. భారతదేశంలో అత్యాచారం చేసినవారికి కూడా మరణశిక్షలు విధించడం చాలా అరుదు. అత్యాచారం చేస్తే మహా అయితే జైలు శిక్ష వేస్తారు అనే చులకన భావంతో కొంతమంది మూర్ఖులు



రెచ్చిపోతున్నారు. అలా కాకుండా అత్యాచారానికి కూడా మరణశిక్ష లాంటి వాటిని అమలు చేస్తే తప్ప సమాజంలో విప్లవాత్మకమయిన మార్పు రాదంటున్నారు. కొన్ని దేశాలు అత్యాచారాన్ని తీవ్ర నేరంగా పరిగణించి ఉరి శిక్షను అమలు చేస్తున్నాయి. అమెరికాలో అయితే అత్యాచార నిందితులకు గరిష్టంగా 30 ఏళ్ల జైలు శిక్ష విధిస్తారు. చిన్నపిల్లలపై అత్యాచారం చేస్తే మాత్రం మరణశిక్ష విధిస్తారు. రష్యాలో అయితే నిందితులకు 4 నుంచి 20 ఏళ్ల జైలు శిక్ష విధించే అవకాశముంది. ఇటు వంటికేసులలో అరెస్టయిన వారికి 20సంవత్సరాల వరకూ ఎటువంటి ఉద్యోగమూ ఇవ్వరు. ఈ విధమైన శిక్షల వల్ల నేరం చేయాలంటే భయపడే పరిస్థితి ఏర్పడుతుంది. టెక్నాలజీలో ఎంతో ముందున్న జపాన్‌లో అయితే అత్యాచారం చేస్తే 20ఏళ్ల జైలు శిక్ష విధిస్తారు. అత్యాచారంతో పాటు దోపిడీ కూడా చేస్తే మాత్రం మరణ శిక్ష ఖాయం. నార్వేలో మరణశిక్షలుండవు. ఇక్కడ నిందితులకు 4 నుంచి 15 ఏళ్ల కఠినశిక్ష విధిస్తారు. నెదర్లాండ్స్‌లో బహిరంగంగా కిస్ చేస్తే కఠిన శిక్షలు అమలుచేస్తారు. నిబంధనల్ని ఉల్లఘించి ప్రవర్తిస్తే అత్యాచారంగా భావించి 4 నుంచి 15 ఏళ్ల శిక్ష విధిస్తారు. బంగ్లాదేశ్‌లో అయితే నిందితులకు జీవిత ఖైదు విధిస్తారు. కొన్ని అసాధారణ, అరుదైన పరిస్థితు ల్లో మాత్రమే మరణశిక్ష విధిస్తారు. యూఏఈ లో నిందితుడికి 7 రోజుల్లోనే మరణశిక్షను అమలు చేస్తారు. బాధితులు అంగీకరిస్తే తప్ప శిక్ష నుంచి తప్పించుకోవడం కష్టం. మన పొరుగున ఉన్న పాకిస్థాన్ గ్యాంగ్ రేప్, పిల్లలపై అత్యాచారం కేసులకు మరణశిక్ష విధిస్తారు. ఫ్రాన్స్ దేశంలో బాధితురాలు మరణిస్తే 30 ఏళ్ల జైలు శిక్ష నుంచి జీవిత ఖైదు విధిస్తారు. తక్కువలో తక్కువగా 15ఏళ్ల శిక్షవిధించడం ఖాయం. ఇజ్రాయిల్ దేశంలో అయితే ఏవిధమైన లైంగిక నేరంచేసినా 16ఏళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. క్యూబా దేశంలో శిక్షలు ఘోరాతిఘోరంగా ఉంటాయి. అత్యాచారం కేసులో ఇరుక్కొని మరోసారి అత్యాచారం చేసినా లేదా 12 ఏళ్లలోపు పిల్లలపై అత్యాచారం చేసినా ఉరిశిక్ష వేస్తారు. అయితే ప్రపంచంలో అనేక దేశాలు ఉరిశిక్షను రద్దుచేశాయి. ఆ జాబితాలో పోర్చుగల్, నెదర్లాండ్స్, డెన్మార్క్, బెల్జియం, ఐర్లాండ్, ఇటలీ, స్పెయిన్, హంగేరీ, రొమేనియా, వెనిజులా, అర్జెంటీనా, పరాగ్వే, కెనడా, కోస్టారికా, డొమినికన్ రిపబ్లిక్, ఆసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫిజి, మొజాంబిక్, అంగోలా, కంబోడియా, సైప్రస్, జింబాబ్వేలు ఉరి శిక్షకు చరమగీతం పాడాయి. అన్నినేరాలకు మరణశిక్షను రద్దు చేసిన మొదటి దేశం వెనిజులా. 1863లో ఉరిశిక్ష రద్దుచేస్తూ వెనిజులా ప్రభుత్వం నిర్ణయించింది. బ్రెజిల్, ఫిజీ, పెరు, కెన్యా వంటి దేశాలు సాధారణ నేరాలకు మాత్రమే మరణశిక్షను రద్దుచేశాయి, సైనిక నేరాలకు ఉరిశిక్షను అమలుచేస్తున్నాయి. కొన్నిదేశాలు చట్టంలో మరణశిక్ష ఉన్నప్పటికీ, కనీసం 10 సంవత్సరాలుగా అమలు చేయడంలేదు. 2021 చివరి నాటికి 108 దేశాలు మరణశిక్షను పూర్తిగా రద్దు చేశాయి. ఇది ప్రపంచ దేశాలలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. ●

# కలెక్టర్ జోక్యంతో ఆవకాయ అమరావతి మహోత్సవానికి తొలగిన అడ్డంకులు



**అమరావతి, జనవరి 7, ప్రభాతవార్త :** అమరావతి మహోత్సవానికి విజయవాడ పున్నమిఘాట్లో స్థలం ఇవ్వడంతో స్థల యజమానులు ఒప్పుకున్నారు. కలెక్టర్ లక్ష్మీషా ఆ స్థల యజమానులతో చర్చించడంతో ఈ నెల 8 వ తేదీ నుంచి మూడు రోజుల పాటు టూరిజం శాఖ నిర్వహిస్తుంది. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ ఉత్సవంలో తమకు ప్రాధాన్యత కల్పించాలని స్థల యజమానులు కోరగా కలెక్టర్ లక్ష్మీషా అన్ని విధాల ముందు ప్రయారిటీ గా చూస్తామని అని వారికి హామీ ఇచ్చారు.

విజయవాడ వార్త

# రూ.3వేల కోట్లతో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి శ్రీకారం

## (రహదారులు,భవనాలు,మౌలిక సదుపాయాలు,పెట్టుబడుల శాఖమంత్రి బీసీ.జనార్ధనరెడ్డి)



పెనమలూరు జనవరి7, ప్రభాతవార్త : పెనమలూరు నియోజకవర్గానికి అధికమొత్తంలో నిధులు కేటాయించి రహదారులు అభివృద్ధి చేస్తామని రాష్ట్రరహదారులు, భవనాలు, మౌలిక సదుపాయాలు,పెట్టుబడులశాఖా మంత్రివర్యులు బి.సి.జనార్దనరెడ్డి తెలిపారు. రూ. 350కోట్లతో చేపడుతున్న ఉప్పులూరు వంతెన నుంచి ఈడుపుగల్లు వరకు రహదారి అభివృద్ధికి బుధవారం ఆయన శంకుస్థాపన చేసారు. అధికారులను ప్రమాణికలను అడిగి తెలుసుకున్నారు. విలేఖరులతో మాట్లాడుతూ పెనమలూరు నియోజకవర్గంలో దాదాపు రూ. 16కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. వంతెనలు, రహదారులతో కలిపి నియోజకవర్గంలో 60కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రాబోయే మార్చి, ఏప్రిల్ నాటికి రాష్ట్రంలో అన్ని రహదారులను అభివృద్ధి చేస్తామన్నారు. గతప్రభుత్వం రాష్ట్రంలో రహదారులను అభివృద్ధి చేయనందున దాదాపు27వేల కిలోమీటర్లు రహదారులు పూర్తిగా పాడయ్యాయని, అధిక వర్షపాతంతో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపు రూ3వేల కోట్లతో రాష్ట్రంలో రహదారులు అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. పెనమలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బోడేప్రసాద్ స్వంత నిధులతో, దాతల సహకారంతో రూ.12కోట్లతో రోడ్లు అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రహదారులు చీఫ్ ఇంజనీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.శ్రీనివాసరెడ్డి, రహదారులు భవనాలు ఎస్ఈ భాస్కరరావు, ఈఈ లోకేష్‌రావు, జనసేన పార్టీనేత బండ్రెడ్డి రామకృష్ణ, స్థానిక కూటమినాయకులు పాల్గొన్నారు.

# వ్యాపారస్థులకు కౌన్సిలింగ్

**విజయవాడ కార్పొరేషన్, జనవరి 7, ప్రభాతవార్త:** సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిసిపి షిరీన్ బేగం సూచనల మేరకు వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు అధ్వర్యంలో వన్ ట్రాఫిక్ సిఐ ఏ.ఉమామహేశ్వరరావు, వన్ టౌన్ సిఐ గుణరాం, టు టౌన్ సిఐ కొండలరావు, ఆర్ఎస్ఐ శ్రీధర్లు వారి వారి సిబ్బందితో కలిసి ట్రాఫిక్ అర్బానిజం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కాళేశ్వరరావు మార్కెట్ నుండి పంజా సెంటర్ వరకు, పంజా సెంటర్ నుండి తారాపేట, గణపతిరావు స్ట్రీట్ వైపు రోడ్డుకి ఇరువైపులా ఆక్రమించి, పాదచారులను, ట్రాఫిక్‌కి అంతరాయం కల్గిస్తున్న వివిధ రకాల షాపుల యాజమాన్యాలకు నోటీసులిచ్చి సమావేశానికి హాజరుకమ్మని పిలిచారు. ఈ నేపథ్యంలో బుధవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సదరు వ్యాపారస్తులతో మీటింగ్ నిర్వహించి, యజమానులకు రోడ్డును ఆక్రమించరాదని, ఇష్టానుసారం రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయరాదని, రోడ్డుపై ఎటువంటి వస్తువులను పెట్టరాదని, వాహన దారులను ఇబ్బందులకు గురి చేయకుండా వస్తువులను లోనికి పెట్టుకోవాలని తెలిపారు. టెక్నికల్ అర్బానిజం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రతి రోజు తనిఖీలను నిర్వహించ నున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇటువంటి రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి పట్టణ అధ్యక్షుడిగా బుధవారం రేగళ్ల మోహన్‌రెడ్డి

**తిరువూరు, జనవరి 7, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు వైసిపి పట్టణ అధ్యక్షుడిగా బుధవారం రేగళ్ల మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ ఎన్ సుధారాణి, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల పట్టణ స్థాయి నాయకులు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 12న అన్‌క్లయిమ్ ప్రాపర్టీ బంగారు నగల వేలం : ఎస్సై గంధం మహాలక్ష్ముడు



**ఎ కొండూరు, జనవరి 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు మండల తహాశీల్దార్ ఆదేశాల మేరకు ఎ కొండూరు పోలీస్‌స్టేషన్‌లో 2015లో 102సిఆర్‌పిసి కేసులో అన్‌క్లయిమ్డ్ ప్రాపర్టీ రూ.3,12,400/-లు విలువ చేసే 48.4 గ్రాముల బంగారు నగలను ఈ నెల 12న ఎ కొండూరు మండల తహాశీల్దార్ సమక్షంలో ఉదయం 9 గంటలకు స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్సై గంధం మహాలక్ష్ముడు బుధవారం మీడియాకు తెలిపారు. ఈ బంగారు నగల వివరాలను ఎస్సై ఈ క్రింద పేర్కొన్న విధంగా గోల్డ్‌చైన్, గోల్డ్ బ్యాంగిల్స్ చెవి జూకాలు చెవి రింగులు చిన్నవి చెవి రింగులు జూకాలు 3 మొత్తం రూ.3,12,400/-లు విలువ చేసే 48.4 గ్రాముల బంగారు నగలను అధికారుల సమక్షంలో వేలం వేస్తున్నట్లు ఎస్సై గంధం మహాలక్ష్ముడు తెలిపారు.

# 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతవసంతాల వేడుకను జయప్రదం చేయండి

## ఎన్‌టిఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య పిలుపు

**ఎ కొండూరు, జనవరి 7, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సందర్భంగా శతవసంతాల వేడుకలను ఈ నెల 11, 12, 13 తేదీల్లో ఆది సోమ మంగళ వారాల్లో జీపుజాతా నిర్వహణ జనవరి 18న ఖమ్మంలో జరిగే వందేళ్ల వేడుకను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార జీపు జాతను తిరువూరు పట్టణం నుండి ప్రారంభిస్తున్నట్లు సిపిఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య తెలిపారు. ఎ కొండూరు మండల సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ కార్యదర్శి ఎ వెంకటేశ్వరరావు అధ్యక్షతన చీమలపాడు గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల డేవిడ్, వెంకటేశ్వరరావు, సిపిఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కె నాగుల్‌మీరా ఎపి రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఉన్నం సాంబశివరావు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# సైబర్ క్రైంలపై శిక్షణ దర్యాప్తులో ఖచ్చితమైన సాక్ష్యాలను సేకరించడానికి ఉపయోగపడుతుంది : సిపి

**విజయవాడ కార్పొరేషన్, జనవరి 7, ప్రభాతవార్త:** సైబర్ క్రైంలపై శిక్షణ దర్యాప్తులో ఖచ్చితమైన సాక్ష్యాలను సేకరించడానికి ఉపయోగపడుతుందని



సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. సైబర్ నేరాలు, సోషల్ మీడియాలో నేరస్థులకు శిక్షలు పడాలంటే ఎటువంటి సాక్ష్యాలను సేకరించాలనే అంశంపై నిర్వహించిన శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ టెక్నాలజీని పోలీసులు సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. ఈ శిక్షణ వలన ఆయా కేసులను త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, దర్యాప్తులో ఖచ్చితమైన సాక్ష్యాలు సేకరించి నిందితులు తప్పించుకోకుండా చర్యలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందని, అదే విధంగా పోలీసులకు పనిభారం తగ్గుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ ప్రొఫెసర్లు సైబర్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ఫోరెన్సిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ పాటిబండ్ల, డాక్టర్ మనీష్ యాదవ్, కృష్ణ కిరణ్, సంజయ్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, శివ కుమార్, కుమారి ప్రసన్న లక్ష్మిలను ఆయన మెమొంటోలతో సత్కరించారు.

# విజ్ఞాన కేంద్రం త్వరలో ప్రారంభోత్సవం

**వత్సవాయి, జనవరి 7, ప్రభాతవార్త :** 2023 ఆగస్టులో బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రం శంకుస్థాపన చేసిన బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రమును వత్సవాయిలో గురువారం ప్రారంభించనున్నట్లు బీవికే ట్రస్ట్ కమిటీ చైర్మన్ చిరుమామిళ్ల హనుమంతరావు తెలిపారు. ఈ ట్రస్‌కు స్థల దాత, స్థానికులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ పులిపాటి చంద్రశేఖర్ సతీమణి పుష్పలత ఆధ్వర్యంలో నాలుగున్నర సెంట్లు స్థలం ఉచితంగా అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా మరో రెండు సెంట్లు కోసం ప్రముఖ వ్యాపారవేత్త బొగ్గవరపు వెంకట రాజారావు, మరియు మండే పూడి చంద్రశేఖర్ లు వీరిద్దరూ రెండు లక్షల రూపాయలతో రెండు సెంట్లు స్థలాన్ని అదనంగా కొని ఇవ్వటం జరిగిందని తెలిపారు. మొత్తం ఆరున్నర సెంట్లులో బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కమిటీ పేరుతో నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. విజ్ఞాన కేంద్రానికి ప్రజలు సహాయ సహకారాలు ఆర్థికంగానూ, వస్తు రూపంగానూ సహకరించారని తెలిపారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారంతో సుమారు 40 లక్షలు రూపాయలతో ఈ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, పారమోంటు బిల్డింగ్ సొల్యూషన్ అధినేత వెనిగళ్ళ సురేష్ మరియు గౌరవ అతిథులుగా చిరుమామిళ్ల రాంబాబు (అమెరికా), విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర సమన్వయకర్త పిన్నమనేని మురళీకృష్ణ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనవలసిందిగా కోరారు.

# నగర ప్రజలకు సంక్రాంతికి ఎగ్జిబిషన్ సందడి

**విజయవాడ, జనవరి 7, ప్రభాతవార్త :** అయోధ్య రామ మందిరం నమూనా ప్రదర్శన ఈనెల 11వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని,



విజయవాడ నగర ప్రజలు ఉచితంగా వీక్షించవచ్చని విజయవాడ ట్రేడ్ ఫెయిర్, కే ఎస్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నిర్వాహకులు మొగిలి రాజా తెలిపారు. శ్రీరామచంద్రుని దివ్య ఆశీస్సులు పొందేందుకు నగర ప్రజలు తరలిరావాలన్నారు. బుధవారం భవానిపురం బబ్బురి గ్రౌండ్స్‌లో విజయవాడ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ కే ఎస్ ఫన్ ఫెయిర్ నిర్వాహకులు మొగిలి రాజా, మణి , నారాయణ మాట్లాడుతూ ఎగ్జిబిషన్ ప్రారంభానికి ఎదురైన అవాంతరాలను పరిష్కరించిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అయోధ్య రామ మందిరం నమూనా, టైటానిక్ షిప్ నమూనా, లండన్ బ్రిడ్జి నమూనాలతో ట్రిపుల్ ధమాకా ఆఫర్ అందిస్తున్నా మన్నారు. సంక్రాంతిని పండుగను నగర ప్రజలు తమ ఎగ్జిబిషన్‌లో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎర్రపాటి విష్ణువర్ధన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# డివిజన్ స్థాయి సమన్వయ సమావేశం

**తిరువూరు, జనవరి 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ డివిజనల్ అధికారి కుమారి కె.మాధురి అధ్యక్షతన డివిజన్ స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో తిరువూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో కోడి పందాల నిర్వహణను పూర్తిగా నిరోధించేందుకు తీసుకోవలసిన చర్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశానికి డివిజన్‌లోని అందరు తహసీల్దార్లు, మండల పరిషత్ అధికారులు,



పోలీస్ అధికారులు మరియు సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు హాజరయ్యారు. కోడి పందాలు నిర్వహించడం చట్ట విరుద్ధమని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని రెవెన్యూ డివిజనల్ అధికారి స్పష్టంగా తెలియజేశారు. కోడి పందాలు నిర్వహించినా, నిర్వహణకు సహకరించినా, ప్రేక్షకులుగా పాల్గొన్నా సంబంధిత వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, ఈ అంశంపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి తమ తమ పరిధుల్లో నిరంతర నిఘా మరియు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు కూడా కోడి పందాల నివారణకు సహకరించాలని, ఎక్కడైనా అక్రమంగా కోడి పందాలు జరుగుతున్నట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# జాతీయ పాఠశాల క్రీడలకు దాల్మియా భారత్ ఫౌండేషన్ సహకారం



**విజయవాడ, జనవరి 7, ప్రభాతవార్త :** కడప జిల్లా జమ్మలమడుగులో జనవరి 5 నుంచి 9, 2026 వరకు నిర్వహిస్తున్న 69వ జాతీయ పాఠశాల క్రీడలు (అండర్14 బాలికల వాలీబాల్) పోటీలకు మద్దతు అందిస్తున్నామని దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్, కడప యూనిట్ హెడ్ ప్రియ రంజన్ తెలిపారు. అండర్14 బాలికల వాలీబాల్ పోటీలకు దేశవ్యాప్తంగా 400 మందికి పైగా బాలిక క్రీడాకారిణులు పాల్గొన్నారని, రూ.1,00,000 విలువైన 250 జెర్సీ టీషర్టులను కడప జిల్లా క్రీడల కమిటీకి అందిస్తున్నామన్నారు.

# హారన్ సౌండ్స్ వినపడేలా హెల్మెట్లు తయారు చేయాలి

**విజయవాడ, జనవరి 7, ప్రభాతవార్త :** హారన్ సౌండ్స్ వినపడేలా హెల్మెట్లు తయారు చేయాలని ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శ్రీనివాసరావు అన్నారు. విజయవాడలో ఆయన కార్యాలయంలో పోస్టర్లన ఆవిష్కరించిన అనంతరం హెల్మెట్ల పైన, సీట్ బెల్ట్ ల పైన షార్ట్ ఫిలిం తీసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అంకితం చేసిన జనసేన నేత జొన్నా రాజేష్, అతని టీంను ప్రశంశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సెంటర్లలో లినిదీ స్క్రీన్స్ లో ఇటువంటి సోషల్ మెసేజ్ వున్న సినిమాలు ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో నవీన్, గాజుల సురేష్, సినిమా డైరెక్టర్ డిఓపి, నటుడు పవన్ లావురి, అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ కే బుడ్డు, స్టోరీ, స్క్రీన్ ప్లే, నటుడు దినేష్ కంద్రకుంట, నటి నటులు మోనిక, శశి రాజు, కోటేశ్వరి, పండు, మెండే నవీన్ బాబు, గంగిరెడ్డి ఈశ్వర సాయి, మణిదీప్ పాల్గొన్నారు.



# హత్యకేసులో నిందితుని అరెస్టు

## హత్యకేసు చేధించిన పోలీసులకు ఎస్పీ అభినందన

**పొన్నూరు, జనవరి 7, ప్రభాతవార్త:** ఇటీవల మండల పరిధిలోని కొండముది గ్రామంలో జరిగిన ఓ హత్యకేసులో నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు రూరల్ సిఐ పి.కృష్ణయ్య తెలిపారు. స్థానిక రూరల్ స్టేషన్‌లో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కొండముది గ్రామానికి చెందిన కొమ్ము జయమ్మ తన కుమారుని చేతిలో హత్యకు గురైంది. మద్యానికి బానిసైన కొమ్ము నాగరాజును తల్లి జయమ్మ తరచూ మద్యం సేవించవద్దని, గాలి తిరుగుళ్ళు తిరగవద్దని కుటుంబాన్ని సక్రమంగా నిర్వహించుకునే విధంగా మారమని పదే పదే చెప్తుండేది. తల్లి జయమ్మ చెప్పే మాటలు కుమారుడు నాగరాజుకు ఇబ్బందిగా మారడంతో ఈ నెల 3వ తేదీన జయమ్మను పక్కనే ఉన్న మంచం కోడు తీసుకొని తల వెనుక భాగాన బలంగా కొట్టడంతో జయమ్మ కూలబడిపోయి అక్కడిక్కడే మృతి చెందింది. అంతటా నాగరాజు అదే రోజు సాయంత్రం 4గంటల సమయంలో ఇంటికి వెళ్ళి తలుపు తీసి ఏమీ తెలియనట్లు పెద్దగా ఏడుస్తూ తన తల్లిని ఎవరో దొంగలు బంగారం కోసం కొట్టి చంపేశారని బంధువులకు, తన ఇద్దరు అన్నలకు ఫోన్ చేసి చెప్పాడు. అంతటా వచ్చిన బంధువులతో, ఇద్దరు అన్నలతో త్వరగా శవాన్ని పూడ్చి పెట్టేద్దాం అంటూ తొందర పెట్టాడు. కానీ నాగరాజు పెద్ద అన్న తనకు అనుమానంగా ఉందని, పోలీస్ రిపోర్టు ఇస్తానని పొన్నూరు రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు విచారణ చేసి హత్య చేసింది నాగరాజేనని నిర్ధారణకు వచ్చి అతన్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. హత్య కేసును ఛేదించడంలో సఫలీకృతులైన రూరల్ సిఐ పి.కృష్ణయ్యను, రూరల్ ఎస్సై వాగాల శ్రీహరిని, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

# కోల్డ్ స్టోరేజీ యాజమాన్యాల సమస్యల పరిష్కారానికి కృషి

## రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు కింజరపు అచ్చంనాయుడు

**గుంటూరు జనవరి 7 ప్రభాతవార్త:** జిల్లాలో శీతల గడ్డంగుల యాజమాన్యాల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి తన వంతు తప్పనిసరిగా కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కె అచ్చంనాయుడు పేర్కొన్నారు. ది గుంటూరు డిస్ట్రిక్ట్ కోల్డ్ స్టోరేజ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి వర్గం బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చంనాయుడును టిడిపి నాయకులు వేములపల్లి శివరాం ప్రసాద్ తో కలిసి మిర్చియార్డ్ లో తమ సమస్యలపై విజ్ఞాపన పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోల్డ్ స్టోరేజ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సురేంద్రబాబు మాట్లాడుతూ కోట్లాది రూపాయల బ్యాంకు రుణాలతో నిర్మించుకున్న కోల్డ్ స్టోరేజీల యాజమాన్యాలు గత పది సంవత్సరాలుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణం తమని ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యంగా మారే అవకాశాలు ఉన్నాయని ఆవేదన



వ్యక్తం చేశారు. కోల్డ్ స్టోరేజ్ లను వ్యవసాయ పరిశ్రమగా గుర్తించగలిగితే కొంత ఉపశమనం కలుగుతుందని చెప్పారు. కోళ్ల, రొయ్యల పరిశ్రమలను వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా గుర్తించినట్లు తమను కూడా గుర్తించినట్లయితే కరెంటు టారీఫులు తగ్గి కొంత ఉపశమనం కలుగుతుందని మంత్రి అచ్చం నాయుడు కు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో అసోసియేషన్ కార్యదర్శి కే ఎస్ రాఘవయ్య, కోశాధికారి ఆర్ రమణ, ఇసి మెంబర్ జుగ్రాజ్ బండారి తదితరులు ఉన్నారు

# 26మంది ఏఎన్‌యు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి7, ప్రభాతవార్త: ఏఎన్‌యులోని ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన 26మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చాయి. పలు విడతల్లో జరిగిన ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించిన పలు కంపెనీలు విద్యార్థులకు ఉద్యోగాలు ఇచ్చాయి. ఇందులో 16మంది సివిల్, 10మంది మెకానికల్ బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా వీసి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.లింగరాజులు విద్యార్థులకు నియామకపత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ యం.గోపీకృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం ఆఫీసర్ డాక్టర్ ఎండి తౌసిఫ్ అహ్మద్, మెకానికల్ బ్రాంచ్ విభాగాధిపతి డాక్టర్ బోయపాటి పూర్ణచంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL, (MSEFC) RANGA REDDY REGION, HYDERABAD
Case No. 729/MSEFC/2025
Dispute Between:
**M/s. Sri Dhanalakshmi Paper Cones,**
3-1-171, Plot No 15, Road No 3, LB Nagar, Goutham Nagar, Hyderabad- 500074 **...CLAIMANT**
Vs
**M/s. Vantage Spinners Pvt Ltd.**
R.S. No.: 50, 53/2, Hanuman Junction Road, Gollapalli, Krishna Dist., Andhra Pradesh, India-521111. **...RESPONDENT**
**NOTICE**
The above named Claimant had filed Refrence and statement of claim against the Respondent for recovery of dues by statutory **Arbitration** as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (DOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District -Pin code-501510 on **24.01.2026 at 10.30 AM** in case of non-compliance, the said claim will be decided on merits by Council.
**//BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY//**

పల్నాడు జిల్లా వార్త



## జిలాని మృతికి 'మర్రి' సంతాపం

చిలకలూరిపేట, జనవరి 7, (ప్రభాతవార్త): చిలకలూరిపేట పట్టణం గుర్రాలచావిడి వాస్తవ్యులు షేక్ సలాం అన్నయ్య షేక్ జిలాని (వంకాయలపాడు జిలాని) స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్. ఈ కార్యక్రమంలో సయ్యద్ హిదాయతుల్లా , షేక్ కాలేషా సాహెబ్ , షేక్ మౌలాలి , షేక్ సుభాని తదితరులున్నారు.



## సేవా కార్యక్రమాల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

యడ్లపాడు, జనవరి 7, ప్రభాతవార్త : సేవ చేయాలన్న ఆలోచన రావటం అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలను చూసిన తరువాత దీనిని పది మంది ఆదర్శంగా తీసుకొని కార్యక్రమాలను చేపట్టిదే చాలా సంతోషం దాయకంగా ఉంటుందని, చిన్నారి సాధన జన్మదిన కార్యక్రమాన్ని ఆట్టహాసంగా చేపట్టకుండా పది మంది వృద్ధులకు దుస్తులు పంపిణీచేయటం చాలా సంతోషకర విషయమని కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులు అభినందనలు తెలిపారు. యడ్లపాడు



గ్రామంలోని ఎర్రచెరువులో కేతా రామబ్రహ్మం, విజయలు కుమార్తె సాధన పుట్టిన రోజు కార్యక్రమంలో భాగంగా 150మంది వృద్ధులకు చీరల పంపిణీ నిర్వహించిన కార్యక్రమంలో పలువురు విచ్చేసి ప్రసంగించారు. విచ్చేసి ప్రసంగించిన వారిలో స్థానిక ఎస్సై టి శివరామకృష్ణ, బాసట ట్రస్టు నిర్వాహకులు నూతలపాటి కాళిదాసు, పిహెచ్సీ వైద్యులు భరద్వాజ్, ఎల్ఐసీ మేనేజర్ జాన్ విక్టర్, చిలకలూరిపేట బ్యాంక్ ఆఫ్ ఇండియా వీపీమేనేజర్ యస్ రంగరాజన్, ఎంఇవో నాగరత్నం, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## జూదం స్థావరంపై దాడులు..7గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

యడ్లపాడు, జనవరి 7, ప్రభాతవార్త : మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ శివారు ప్రాంతంలో అక్రమంగా జూదం నిర్వహిస్తున్నారన్న సమాచారంపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో జూదం కార్యకలాపాల్లో పాల్గొంటున్న 7 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.31,450/ నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్సై టి శివరామకృష్ణ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి చట్టప్రకారం కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు



చేపడుతున్నామన్నారు. ప్రజలు ఎవరూ కూడా అక్రమ కార్యకలాపాలలో, ముఖ్యంగా జూదం వంటి నేరాలలో పాల్గొనకుండా ఉండాలని సూచించడమైనదని, ఇటువంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే, సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరడమైనదన్నారు.

## బోయపాలెంలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్

యడ్లపాడు, జనవరి 6, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు కబడ్డీ కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఈ నెల 10వ తేది నుండి 11వ తేది వరకు బోయపాలెం గ్రామంలోని రైస్ మిల్ గ్రౌండ్ నందు ప్రతిరోజు సాయంత్రం 5గంటల నుండి నిర్వహించటం జరుగుతుందని,గెలు పొందిన వారికి మొదటి, రెండవ, మూడవ, బహుమతులు అందజేయటం జరుగుతుందని కమిటీ నిర్వాహకులు తెలిపారు.పూర్తి వివరాలకు షేక్ మౌలాలి 6304107716, షేక్ ఆరిఫ్,7816079013, వి. గోపి939296347 ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చునన్నారు.

## రాష్ట్రమహాసభకు ఆర్ఎంపీలు హాజరుకావాలి

కారంపూడి, జనవరి 7 ప్రభాతవార్త: ఈ నెల 10వ తేదీన గుంటూరులో నిర్వహించే రాష్ట్ర మహాసభకు ఆర్ఎంపీ, పీఎంపీ సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కారంపూడి మండలం ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు



తాళ్లపోగు వంటి అన్నారు. ప్రతీఒక్కరూ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కారంపూడి వైస్ ప్రెసిడెంట్ షేక్ జానీ బాషా, ట్రెజరర్ జమాల్, కమ్యూనికేటర్ యు.వాసు, గౌరవాధ్యక్షులు కేశవదాసులు ఉన్నారు.

## ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలి

### - నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు

### - డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి గబ్రునాయక్

కారంపూడి, జనవరి 7 ప్రభాతవార్త: ఇంటి పన్నుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని, పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి గబ్రునాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నుల విషయంలో కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికి 10 శాతం మాత్రమే వసూళ్లు చేశారని అన్నారు. ఈ నెలాఖరు నాటికి 50 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.



పేటసన్నెగండ్ల, ఒప్పిచర్ల, కాచవరం గ్రామాల్లో ఇప్పటికి ఇంటి పన్నులు ప్రారంభం కాలేదని తెలిపారు. చింతపల్లి గ్రామంలో చేనేత బ్యాగుల తయారీ కేంద్రాన్ని 100 మంది మహిళలతో యూనిట్ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష యోజన, జీవన జ్యోతి, బీమా యోజన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, ఏపీఎం రంగారెడ్డి, ఏపీఓ కట్టా నాగేశ్వరావు, డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శులు కసిన్యానాయక్, రామరాజు, రవీంద్ర, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడాస్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించాలి: ఎమ్మెల్యే

మాచర్ల, జనవరి 7 ప్రభాతవార్త: యువత క్రీడాస్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్‌కేబీఆర్ కళాశాల ఆటస్థలంలో



సంక్రాంతి సంబరాల్లో భాగంగా భవనాశి పద్మావతి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే, యువ నాయకులు జూలకంటి గౌతమ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంటును ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మానసిక ఉల్లాసానికి దోహదపడే క్రీడలను ప్రోత్సహిస్తున్న కమిటీ సభ్యులను వారు అభినందించారు. అనంతరం మైదానంలో బ్యాట్ పట్టుకుని క్రికెట్ ఆడి, ఉల్లాసంగా సేద తీరారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో అరాచకాలు ఎక్కువ.. అభివృద్ధి తక్కువ

### 12న నూతన మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవం

### మంత్రి నారాయణ చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

### గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, జనవరి 7 ప్రభాతవార్త : గత వైసీపీ పాలనలో అరాచకలు ఎక్కువ.. అభివృద్ధి తక్కువ అని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మార్కెట్‌యార్డులో ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెడుతుందన్నారు. నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయాన్ని ఈనెల 12వ తేదీన మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ ప్రారంభించనున్నట్లు చెప్పారు. పట్టణంలోని ఐలాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని, వాటర్ ఫౌంటెన్‌ను మంత్రి ప్రారంభిస్తారన్నారు. పిడుగురాళ్ల మున్సిపాలిటికి రూ.218 కోట్ల 56 లక్షలతో డ్రింకింగ్ వాటర్ ఫౌండేషన్, రూ. 13 కోట్లతో చెరువు స్థలంలో పార్కు ఏర్పాటుకు శంకుస్థాపనలు జరుగుతాయన్నారు. పిడుగురాళ్ల పట్టణంలో గ్రీనరీ మార్చుతున్నట్లు చెప్పారు. మున్సిపల్ బిల్డింగ్ పైన త్రీసూట్ బిల్డింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు



పంపనున్నట్లు తెలిపారు. 40 ఎకరాల్లో సోలార్ సిస్టం ఏర్పాటు చేయబోతున్నామని, పట్టణంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, ప్రతి ఇంటికి నీరు అందించేందుకు త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. ఎన్డీవో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటన మరమ్మతులకు గురైనా కెనాల్స్‌ను సొంత డబ్బుతో బాగు చేయించామన్నారు. రానున్న రోజుల్లో 33 వార్డుల్లో ప్రతి ఇంటికి నీరందేలా చేస్తున్నట్లు చెప్పారు. గతంలో టీడీపీ హాయాంలో నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అరాచకాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందన్నారు. 11 సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పినా రప్పా రప్పా అంటూ హంగామా చేస్తున్నారని, వైసీపీ నేతల డీఎన్ఏలోనే అరాచకం ఉందని, వారి మానసిక పరిస్థితి ఇందుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా వారు మారకపోతే రానున్న రోజుల్లో జీరోకి పోయేలా ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. గురజాల నియోజకవర్గంలో గతంలో జరిగిన అరాచకాలను రిపీట్ కానివ్వమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆరాచకం నుంచి ఆధ్యాత్మికవైపు నడుపుతున్నామన్నారు. రైతులు, వ్యాపారులు, బడుగు, బలహీన వర్గాలు అందరూ బాగుండాలనేది తమ ధ్యేయన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకటసుబ్బారావు, మార్కెట్‌యార్డు చైర్మన్ తురకా వీరాస్వామి, పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో చెట్లు నాటాలి: ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, జనవరి 7 ప్రభాతవార్త ః సకాలంలో వర్షాలు కురవాలన్నా, మన ఆరోగ్యం బాగుండాలన్నా ప్రతి ఒక్కరఊూ చెట్లు నాటాలని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు కోరారు. పట్టణంలోని మన్యం పుల్లారెడ్డి హైస్కూల్ బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల లైవ్ సిటీ సంయుక్తంతో ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్స్ లైన్ సిటి గ్రీన్ సిటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య





అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలు అనాగరికంగా చెట్లను నరుకుతున్నారని, దీంతో వాతావరణం దెబ్బతింటుందన్నారు. చెట్లు నాటే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని అన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, గతంలో మెడికల్ క్యాంపులు, వికలాంగులకు ట్రైసైకిళ్లు, పేద విద్యార్థులకు బుక్స్ అందించడంలో ముందున్నారన్నారు. ప్రతి విద్యార్థి వారి గృహాల్లో చెట్లు నాటేలా చూడాలన్నారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తమ సహకారం అందిస్తామన్నారు.

**సీఎం సహాయనిధి చెక్కులు అందజేత**

పిడుగురాళ్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందించారు. గురజాల నియోజకవర్గ పరిధిలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకొని, ఆర్థిక స్తోమత లేక చికిత్స



చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయుక్తమన్నారు. అనంతరం రూ.34,11,275ల విలువైన సీఎం సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఇప్పటి వరకు 545 మందికి రూ. 5,32,25,261ల చెక్కులను ఎమ్మెల్యే యరపతినేని అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు వడ్డపల్లి సర్వేశ్వరరావు, సాంబశివరావు, సయ్యద్ అమీర్ అలి, లెక్కల వెంకటేశ్వర్లు, పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన

మాచర్ల, జనవరి 7 ప్రభాతవార్త: మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని అయిదు మండలాల ఎరువుల డీలర్లకు మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వి.జగదీశ్వరరెడ్డి అధ్యక్షతన ఎరువుల నియంత్రణపై అవగాహన కార్యక్రమం స్థానిక కోదండ రామాలయంలో జరిగింది. ముఖ్యఅతిథిగా



పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు పాల్గొని ప్రసంగించారు. ఎరువుల డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎరువుల అమ్మకాలు జరపాలన్నారు. విధిగా బిల్లులు ఇవ్వాలన్నారు. యూరియా లభ్యత వివరాలు బోర్డులో రాయాలన్నారు. అధిక ధరలకు అమ్మకాలు జరపరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అయిదు మండలాల వ్యవసాయ అధికారులు డి.పాపకుమారి, టి.బాలాజీ గంగాధర్, అమీర్‌రెడ్డి, కె.లక్ష్మారెడ్డి, పుల్లారెడ్డి, ఎరువుల డీలర్లు, వ్యవసాయ విస్తరణాధికారి ఎం.మార్కండేయులు, అభిషిక్తవర్మ, ప్రతాప్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి నుంచి లోకేష్ పుట్టినరోజు వరకు జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి 7, ప్రబాతవార్త: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి (జనవరి 18) నుంచి, భవిష్యత్ నాయకుడు మంత్రి నారాలోకేశ్ జన్మదినం (జనవరి 23) వరకు చిలకలూరిపేటలో జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్టు మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ఎడ్ల పోటీలతో రైతులకు, ప్రజలకు ఎనలేని ఆనందం..ఉత్సాహం బుధవారం ఆయన ఎడ్ల బలప్రదర్శన పోటీల ఏర్పాట్ల పనుల్ని ప్రారంభించి, మీడియాతో మాట్లాడారు. చిలకలూరి పేటలోని స్థానిక గోల్కొండ గార్డెన్స్ లో పాలపళ్ల సైజు నుంచి సీనియర్ విభాగం వరకు ఎడ్ల పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సంక్రాంతి పండుగ అనంతరం రైతులు అమిత ంగా ఇష్టపడే ఎడ్ల పోటీల



పండుగ ప్రారంభంతో వారికి ఎనలేని ఆనందం, ఉత్సాహం లభిస్తాయని ప్రత్తిపాటి చెప్పారు. ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో విశేష అనుభవమున్న సాంబశివరావు పర్యవేక్షణలో పోటీలు ఘనంగా నిర్వహించ నున్నట్టు తెలిపారు. పశువులు, ముఖ్యంగా ఒంగోలు జాతి ఎడ్ల పోషణపై రైతులకు ఆసక్తి పెంచేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, జిడిసిసి మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పోటీల నిర్వాహకులు సాంబశివరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు , టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, ముద్దన నాగేశ్వరరావు, పోపూరి వెంకయ్య, కంచర్ల శ్రీనివాసరావు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి అభ్యర్థులే దొరకరు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి 7, ప్రభాతవార్త: అధికారంలో ఉన్నప్పుడు ప్రచారపిచ్చితో, 11 స్థానాలకు పరిమితమయ్యాక విమర్శలు, విషప్రచారంతో పార్టీని, కార్యకర్తల్ని జగన్ పూర్తిగా విస్మరించాడని, తమ గోడు వినేవారు లేక, దిక్కుతోచని స్థితిలో వైసీపీ కేడర్ పక్కచూపులు చూస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నాదెండ్ల మండలం చిరుమామిళ్లకు చెందిన 70 వైసీపీ కుటుంబాలు బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో తిరిగి మాజీమంత్రి ప్రత్తిపాటి సమక్షంలో మరలా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గిరిజన పెద్దలు మొగిలి



శ్రీనివాసరావు, తోకల వీరస్వామి, మొగిలి నాగయ్య, కోటేశ్వరరావు మరియు ఇతర కార్యకర్తల కుటుంబాలకు చెందిన సుమారు 200 మంది వైసీపీ కార్యకర్తలకు తెలుగుదేశం కండువాలు కప్పిన ప్రత్తిపాటి, వారిని ప్రేమగా సొంత కుటుంబంలోకి ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు.. కూటమిప్రభుత్వంపై కువిమర్శలతో జగన్ ప్రజల్లో, పార్టీలో పలుచన అవుతున్నారు ప్రజల్ని, రాష్ట్రాన్ని విచ్చలవిడిగా దోచేసినందుకే ప్రజలు తనను ఇంటికి పంపారనే కనీస ఇంగితం లేకుండా, అధికారం దక్కలేదన్న అక్కసుతో జగన్ నిత్యం కూటమిప్రభుత్వంపై కువిమర్శలు చేస్తూ ప్రజల దృష్టిలో, సొంత పార్టీలో పలచన అవుతున్నాడని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. జగన్ వ్యవహారశైలి ఇలానే కొనసాగితే, స్థానిక సంస్థల ఎన్నికల నాటికి వైసీపీకి అభ్యర్థులే దొరకరని ఆయన స్పష్టంచేశారు. గతంలో టీడీపీ మద్ధతుదారులైన గిరిజనుల్ని గత పాలకులు ప్రలోభాలకు గురిచేసి, భయపెట్టి తమ పార్టీలోకి తీసుకున్నారని, వారికి ఇళ్లు, ఇళ్లపట్టాలు ఇస్తామని చెప్పి మోసగించారని, వారంతా నేడు మరలా టీడీపీలోకి రావడం సంతోషకరమని ప్రత్తిపాటి తెలిపారు.ఇళ్ల పట్టాల పేరుతో మాజీమంత్రి రజనీ తమను మోసగించి డబ్బులు తీసుకున్నారు మాజీమంత్రి విడదల రజనీ మంత్రిగా ఉన్నసమయంలో తమను ఇబ్బందిపెట్టి, భయపెట్టి వైసీపీలోకి వెళ్లేలా చేశారని, ఇళ్ల పట్టాల పేరుతో ఒక్కోకుటుంబం నుంచి తమ వద్ద రూ.20వేల నుంచి రూ.50వేల వరకు వసూలు చేశారని నాదెండ్ల మండలం చిరుమామిళ్లకు చెందిన హరికృష్ణ చెప్పారు. ఆనాడు రజనీ బెదిరింపులకు భయపడి టీడీపీని వీడి, వైసీపీలో చేరిన 70 గిరిజన కుటుంబాలకు చెందిన 200 మంది కార్యకర్తలం నేడు ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమక్షంలో సంతోషంగా టీడీపీలో చేరామని హరికృష్ణ తెలిపారు. చంద్రబాబు నాయకత్వ పనితీరు, సమర్థత.. కూటమి ప్రభుత్వ సుపరిపాలన, నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి అభివృద్ధి చేస్తున్నతీరు బాగున్నాయని పార్టీలోకి వచ్చినవారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, దగ్గుమల్లి సాంబశివరావు, భవనం శ్రీనివాస్ రెడ్డి, గంట వెంకట హరికృష్ణ యాదవ్, దగ్గుమలి సాంబశివరావు, గుర్రం ఉపేంద్ర , మావులపల్లి పోతురాజు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రోడ్ల నిర్మాణ పనుల్ని సకాలంలో పూర్తి చేయండి: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి 7, ప్రభాతవార్త: రోడ్లు భవనాల శాఖ పరిధిలో నియోజకవర్గంలో ఎక్కడా రోడ్లకు సంబంధించిన సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని, కొత్తగా మంజూరైన రోడ్లను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని, కూటమిప్రభుత్వంలో రోడ్ల సమస్య ఉండటానికి వీల్లేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. బుధవారం ఆయన తన నివాసంలో నరసరావుపేట డివిజన్ ఆర్ బీ అధికారులతో నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక సూచనలు చేశారుకొత్తగా నిధులు మంజూరైన దింతెనపాడుసాతులూరు (రూ. 5కోట్ల



వ్యయం), చిలకలూరిపేటనరసరావుపేట (వయా కోటప్పకొండ) (రూ.4కోట్లు), సంక్రాంతి పాడు (ఇస్కాన్ టెంపుల్) నుంచి కొండవీడు కోట (రూ.1.45 కోట్లు) రోడ్లను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. టెండర్ల ప్రక్రియ పూర్తైనందున, గుత్తేదారుల్ని సంప్రదించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అలానే శివరాత్రి నాటికి చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి కోటప్పకొండకు వెళ్లే ప్రతి ప్రధాన రోడ్డు బాగుండాలని, ఎక్కడా గుంతలు లేకుండా చూడాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు.నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా రోడ్ల నిర్మాణం, మరమ్మతులు పూర్తి చేయండి కూటమిప్రభుత్వంలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు సంబంధించి ప్రజలనుంచి ఎలాంటి ఫిర్యాదులు రావడానికి వీల్లేదన్న ప్రత్తిపాటి, రోడ్ల పనుల్లో అధికార యంత్రాంగం నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూడాలన్నారు. ఈ 18 నెలల్లో నియోజకవర్గంలోని ఆర్ బీ రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు ప్రభుత్వం నుంచి రూ.30 కోట్లు మంజూరయ్యాయని, నిధుల్ని సకాలంలో సద్వినియోగం చేసి, ప్రజల బాధలు తొలగించామని ప్రత్తిపాటి, అధికారులకు చెప్పారు. తాజాగా మంజూరైన కొత్త రోడ్లు పూర్తయితే, చిలకలూరిపేట పరిధిలోని మొత్తం 250 కిలోమీటర్ల ఆర్ బీ రోడ్లన్నీ మెరుగుపడతాయన్నారు. రహదారి సౌకర్యాల కల్పనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎట్టిపరిస్థితుల్లో రాజీపడరని, అలాంటి నాయకుడి హాయాంలో ప్రజలకు రోడ్ల సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. సమీక్ష సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, యడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, గట్టినేని రమేష్, మద్దినిడి శివరామకృష్ణ, ఆర్ బీ ఈఈ గీతారాణి, డీ.ఈ నరేంద్ర రెడ్డి, ఏఈఈ సురేశ్ ఇతర సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## నూతన ప్రారంభం

చిలకలూరిపేట, జనవరి 7, ప్రబాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని, నరసరావుపేట రోడ్డు నందు, నూతనంగా ఏర్పాటుచేసిన ఆపిల్ రెస్టారెంట్ ను ప్రారంభించి, రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేసి, యాజమాన్యం వారు ఏర్పాటు చేసిన తేనేటి కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు మరియు పార్టీ నాయకులు.

## సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందజేసిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి 7, ప్రబాతవార్త: ప్రభుత్వం నుంచి అనారోగ్య బాధితులకు మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి మంగళవారం లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులకు అందజేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి 28 మందికి రూ.17.80 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల్ని స్వయంగా అందించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## నరసరావుపేట రోటేరియన్‌కు అంతర్జాతీయ పదవి

### రోటరీ అంతర్జాతీయ కౌన్సిలర్ లెజిస్లేషన్ ప్రతినిధిగా రాజశేఖరరెడ్డి



నరసరావుపేట, జనవరి 7 ప్రభాతవార్త : : రోటరీ జిల్లా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రోటేరియన్ తాళ్ల రాజశేఖరరెడ్డి కౌన్సిలర్ లెజిస్లేషన్ ప్రతినిధిగా ఎన్నికయ్యారు. 2026 2028 వరకు 3 సంవత్సరాలపాటు ఈ పదవిలో కొనసాగుతారు. వీరు రోటరీ కాన్స్యూషన్ బైలాస్ మరియు సభ్యులఅభిప్రాయాలను, సభ్యుల అటెండెన్స్ ను తెలుసుకునేందుకు, న్యూస్ స్ట్రెచ్చర్స్ ను మరియు భవిష్యత్తులో రోటరీ చేపట్టనున్న కార్యక్రమాలకు బైలాస్ మార్పుచేసే విధంగా వీరు పనిచేయనున్నారు. సింగిల్ రిప్రజంటేటివ్ గా 3150 జిల్లాకు రాజశేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. ప్రపంచంలో ఉండే 530 జిల్లాలకు గాను మన జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించడం, అమెరికా మరియు ఇతర దేశాలలో జరిగే సమావేశాలకు కౌన్సిలర్ లెజిస్లేషన్ ప్రతినిధిగా రాజశేఖరరెడ్డి హాజరవుతారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డిని నరసరావుపేట రోటరీ సభ్యులు షేక్. కరీమ్, కె.పి. రంగారావు, మునీంద్రరెడ్డి, చేకూరి సాంబశివరావు, సుమిత్రకుమార్, జమ్ముల రాధ, సుబ్బారావు, రాయల శ్రీను, లింగా ఆంజనేయులు, అచ్యుత్, పులిపాటి రమేష్, మురారిశెట్టి వెంకటేశ్వరరావు, ఆంజనేయులు తదితరులు అభినందనలు తెలిపారు.

## స్కూల్ బస్సుల డ్రైవర్ల కోసం హెల్త్ క్యాంప్

నరసరావుపేట క్రైమ్, జనవరి 7 ప్రభాతవార్త ::నరసరావుపేట పరిధిలోని స్కూల్ బస్సుల డ్రైవర్లకు పునఃశ్చరణ తరగతులు, హెల్త్ క్యాంప్ నిర్వహించారు. 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని బుధవారం నరసరావుపేట పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో పల్నాడు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 250 మంది స్కూల్ బస్సుల డ్రైవర్లు హాజరయ్యారని జిల్లా రవాణా శాఖ అధికారి జి. సంజీవ్ కుమార్ తెలిపారు. డ్రైవర్లు అరందరికీ రామలింగారెడ్డి మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ వైద్యులు కంటి, చక్కర మరియు అధిక రక్తపోటు పరీక్షలు నిర్వహించారు.సమస్యలు ఉన్నట్లు గుర్తించిన డ్రైవర్లకు కంటి అద్దాలు తక్కువ ధరకు అందజేస్తామని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరం నిర్వహించి డ్రైవర్స్ నుండి రక్తం సేకరించారు. అగ్నిమాపక దళ సిబ్బంది అగ్నిమాపక యంత్రాలను ప్రయోగాత్మకంగా ఉపయోగించే విధానం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ మాధవి లత, ఆర్టీసి ఆర్ఎం అజితకుమారి, పోలీస్ శాఖ తరపున ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లోకనాథ్, రోడ్ సేఫ్టీ ఎన్జీవో బంగారయ్య, నెహ్రూ యువ కేంద్రం సభ్యులు అన్సారీ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాస సాయి, అగ్నిమాపక శాఖ అధికారి వెంకటేశ్వరరావు, నరసరావుపేట ఫార్మసీ కాలేజ్ విద్యార్థులు, రెడ్ క్రాస్ సిబ్బంది మరియు పల్నాడు రవాణా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. రవాణా శాఖ సీనియర్ మోటార్ వాహన తనిఖీ అధికారి ఎన్.శివనాగేశ్వరరావు, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి పి.పవన్ కుమార్, వంశీకృష్ణ మరియు సిబ్బంది కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు.



## పాసు పుస్తకాలపై రాజముద్రతో రైతుకు భరోసా : ఎమ్మెల్యే అరవింద్ బాబు

నరసరావుపేట, జనవరి7 ప్రభాతవార్త : : ప్రభుత్వ రాజముద్రతో జారీ చేస్తున్న పట్టాదారు పాస్‌పుస్తకాలు రైతులకు మరింత చట్టబద్ధమైన విలువను కల్పిస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు స్పష్టం చేశారు. నరసరావుపేట మండలం పాలపాడు గ్రామంలో నిర్వహించిన ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, రైతులకు పాస్‌పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గతంలో పట్టాదారు పాస్‌పుస్తకాల విషయంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. రైతులకు చట్టబద్ధమైన రక్షణ ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పట్టాదారు పాస్‌పుస్తకాలు బ్యాంకు రుణాలు, భూ లావాదేవీలు, వారసత్వ బదిలీలు తదితర అంశాల్లో ఉపయోగపడతాయని వివరించారు. భూ వివాదాలను తగ్గించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి బలమైన పునాది పడుతుందని అన్నారు. రైతులకు భూమిపై పూర్తి నమ్మకం కలిగితే వ్యవసాయం మరింత అభివృద్ధి చెందుతుందని, దాంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. పాలపాడు గ్రామంలో 1187 మంది రైతులకు రాజముద్ర కలిగిన పట్టా దార్ పసుపుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాలరావు, నరసరావుపేట రూరల్ ఎస్ఐ శ్రీకాంత్, వీఆర్వో సత్యనారాయణ, టీడీపీ నాయకులు పులిమి రామిరెడ్డి, అలవాల సాంబిరెడ్డి, పులగం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపాలెం రోడ్డులోని కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి: సీపీఐ

అచ్చంపేట జనవరి 7,ప్రభాతవార్త: అచ్చంపేట గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్దపాలెం రోడ్డులో గత ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన కాలనీని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శి ఎస్కే మస్తాన్ బుజ్జి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా పేదలు పేదలుగానే మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ కాలనీ అనేక అవకతవకలతో నిర్మించబడిందని, కనీస మౌలిక వసతులు కూడా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, కరెంటు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు పూర్తిగా లేవని, విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని పేర్కొన్నారు. కనీసం ప్రస్తుత ప్రభుత్వం అయినా స్పందించి ఈ కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు కోటేశ్వరరావు, సంపంగుల ఏడుకొండలు, ఎస్కే మీరాసాబుడే, నరసయ్య, మార్పురి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేత

సత్తెనపల్లి, జనవరి 7, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు బీసీ





వెల్ఫేర్ హాస్టల్.విద్యార్థినీ లకు నోటు పుస్తకాలు. మరియు పెన్నులు, దుప్పట్లు పంపిణీ చేసిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. కన్నా లక్ష్మీనారాయణ విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని.తల్లిదండ్రులకు మరియు విద్య నేర్పిన గురువులకు. మంచి పేరు తెచ్చుకునేలా చేయాలని .భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని. పాఠశాల అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం తరపున అన్నివేళలా అందుబాటులో ఉంటామని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు

## గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజనింగ్ :

### ఇద్దరు విద్యార్థినులకు అస్వస్థత



సత్తెనపల్లి, జనవరి 7, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఫుడ్ పాయిజనింగ్ కారణంగా కాలేజికి వెళ్లిన ఇద్దరు విద్యార్థినులు సొమ్మసిల్లి పడిపోయారు. అస్వస్థతకు గురైన విద్యార్థి నులను ఏరియా వైద్యశాలకు తరలించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు



సత్తెనపల్లి, జనవరి 7, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస పూజలలోని భాగంగా శ్రీవారిని ఉప్పిలి యప్పన్ పెరుమాళ్ అంటే కుంభకోణం సమీపంలోని తిరువిన్నగర్‌లోని ఉప్పిలియప్పన్ ఆలయానికి ప్రధాన దైవం (శ్రీ విష్ణువు), ఇతన్ని “ఉప్పు లేని అప్పన్“ (ఉప్పిలియప్పన్) అని పిలుస్తారు, ఎందుకంటే భూదేవిని పెళ్లి చేసుకోవడానికి, ఆమె తండ్రి మార్కండేయ మహర్షి చెప్పిన విధంగా ఉప్పు లేకుండానే భోజనం చేస్తారని. ఈ ఆలయం 108 దివ్య దేశాలలో ఒకటి, మరియు తిరుపతికి దక్షిణపు ప్రతిరూపంగా పరిగణించబడుతుంది, ఇక్కడ పెళ్లిళ్ళు, మొక్కులు చెల్లించుకుంటారు.

## మిరప పంటపై రైతు అవగాహన సదస్సు



సత్తెనపల్లి, జనవరి 7, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండల పరిధి లోని గ్రామ రైతులకు సింజెంటా కంపెనీ ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా రైతులకు మిరప పంట సాగులో తీసుకోవాల్సిన మెళుకుల గురించి వివరించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించని సమయంలో మిర్చి పంటకు పలు రకాల తెగుళ్ల వ్యాప్తి చెందుతాయని, వాటిని గుర్తించి సకాలంలో తగు నివారణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంటుందని తెలిపారు. ఇందుకు స్థానిక వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల నుంచి ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు తీసుకోవాలని కోరారు. అనంతరం సింజెంటా కంపెనీ రైతులకు ప్రోత్సాహంగా చేస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు. ఎడిఎ రవి బాబు, ఏఓ సుబ్బారెడ్డి సింజెంటా కంపెనీ ప్రతినిధులు,అల్ఫ్రెడ్,రామ్ మోహన్,మురళి, డిస్ట్రిబ్యూటర్లు, దూపగుంట్ల పూర్ణచంద్రరావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## పురుషుల బాల్ బాడ్మింటన్ పోటీలు ప్రారంభం

నకరికల్లు, జనవరి 7 ప్రభాతవార్త: : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పురుషుల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను రొటరీ ఇంటర్నేషనల్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రసాద్ రావు, ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జాజుల శంకర్ పాల్గొన్నారు. ఈ పోటీలకు విశ్వవిద్యాలయ పరిధిలోని ఏడు కళాశాలలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ సభ్యులు పాతూరు శ్రీనివాసరావు, ఈదర ఆదిబాబు, డాక్టర్ పి.ఎస్.ఆర్.ఎం. బాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రామారావు ఎంఏఎం లా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. బ్రహ్మయ్య చౌదరి పాల్గొన్నారు. మొదటి రోజు నాకౌట్ మ్యాచ్ లు జరిగాయి.




## ఆలయ అధికారులపై జనసేన నాయకుల ఫిర్యాదు

నరసరావుపేట, జనవరి 7 ప్రభాతవార్త : : కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానంలో గత కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తున్న చిరుమామిళ్ల నాసరయ్య మరణించడానికి కారణమైన ఆలయ ఈఓ దాసరి చంద్రశేఖర్ రావు,సూపరింటెండెంట్ చల్లా శ్రీనివాసరావులపై తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ కోరుతూ నరసరావుపేట జనసేన పార్టీ నాయకులు బుధవారంరాష్ట్ర సచివాలయంలోని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ.ఎస్.డి ని, రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ ని కలిసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న అనేక అవకతవకలను వారి దృష్టికి తీసుకువచినట్లు వారు తెలిపారు. ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి సమాచారం అందజేస్తామని, అలాగే రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆర్.కే. యాదవ్, క్రిష్ణంశెట్టి ఏడుకొండలు, సోము, షేక్. బాషా, గురజాల వాసు పాల్గొన్నారు.



## క్యాంపస్ డ్రైవ్‌లో 41 మంది విద్యార్థుల ఎంపిక

నరసరావుపేట, జనవరి 7 ప్రభాతవార్త ::స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్సు సంస్థ ప్రతినిధి పుష్ప ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ విజయవంతం అయిందని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ డ్రైవ్ లో లైరోస్, టెక్ మహేంద్ర మరియు సాగిలిటి వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొని మొత్తం 41 మంది విద్యార్థులను వివిధ హోదాల్లో ఎంపికలు చేశారన్నారు. లైరో సంస్థలో హెచ్ఆర్ టెక్ మరియు టెక్నికల్ సపోర్ట్ విభాగాలకు నలుగురు (వార్షిక వేతనం 2.5 3.8), టెక్ మహీంద్రాలో కస్టమర్ సపోర్ట్ విభాగాలకు 29 మంది ( వార్షిక వేతనం 2.12.8), సాగిలిటి సంస్థలో కస్టమర్ సపోర్ట్ విభాగాలకు 8 మంది (వార్షిక వేతనం 2.5 3.8) ఎంపికయ్యారని చెప్పారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకొని ఇలాంటి అవకాశాలు అందిపుచ్చుకోవాలని నాతాని కోరారు. రిక్రూట్మెంట్ డ్రైవ్ లో ఎంపికైన విద్యార్థులను కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ యోగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎంఆర్కే. సతీష్ బాబు, టిపిఓ బాల కోటేశ్వరరావు అభినందనలు తెలిపారు.



## సమస్యలపై ప్రశ్నిస్తే రౌడీషీట్లు ఓపెన్ చేస్తున్నారు

### విద్యార్థి సంఘాల నాయకుల ఆరోపణ

నరసరావుపేట, క్రైమ్ జనవరి 7 ప్రభాతవార్త :: విద్యార్థి, యువకుల సమస్యలపై కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, ఉద్యమాలు చేసిన విద్యార్థి, యువ నాయకులపై అక్రమ కేసులు బనాయించి, రౌడీ షీట్లు ఓపెన్ చేస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. స్థానిక అరండల్ పేటలోని అవ్వారు భావన్నారాయణ భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు గుజ్జర్లపూడి ఆకాష్ కుమార్, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుతోల వేణుమాధవ్, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు షేక్. నాగూర్ వలి మాట్లాడారు. సుమారు 15 రోజుల క్రితం విశాఖపట్నంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపై మూడేళ్ల క్రితం చేసిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న రాంబాబు, అచ్యుత్, నాగరాజు, మరికొందరి యువ నాయకులుపై రౌడీ షీట్లు ఓపెన్ చేసారన్నారు. వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్యపై అక్రమ కేసులు పెట్టి రిమాండ్ కి పంపించారని తెలిపారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో చాలా జరిగాయని చెప్పారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి యువజన సంఘాల నాయకులపై పెట్టిన కేసులన్నీ తీసివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థి, యువకులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని, పీజీ చదివే విద్యార్థులకు కూడా ఫీజు రీయంబర్స్మెంట్ అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలనీ, ఉద్యోగం ఇవ్వలేకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులు, రౌడీ షీట్లు తీసివేయాలని కోరుతూ ఈనెల 9 న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం, 14 న విద్యార్థి, యువజనలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన తీరుకు నిరసనగా భోగి రోజున కూటమి ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టోను భోగిమంటల్లో కాల్చాలని విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ పిలుపుమేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీనివాస్, రాజు, వైసీపీ విద్యార్థి నాయకులు బండి శాంతి కుమార్, భోగిరాల పార్థు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై ఏఎం రెడ్డి విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన

నరసరావుపేట,జనవరి 7 ప్రభాతవార్త ::హార్ట్ స్ట్రోక్ వంటి అత్యవసర పరిస్థితులలో సిపిఆర్ విధానం ద్వారా ఆఖరి నిమిషాలలో మానవుని ప్రాణాలను కాపాడగలమని గుంటూరు రమేష్ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ డాక్టర్ షుకుర్ తెలిపారు. పెట్లూరివారిపలెం గ్రామంలోని ఏఎం.రెడ్డి స్మారక విద్యాసంస్థలు మరియు హైదరాబాద్ ఐఐఐటి డేటా హబ్ అనుసంధానంగా నిర్వహిస్తున్న వర్క్ షాప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రముఖ డాక్టర్ షుకుర్ హాజరై విద్యార్థులకు సిపిఆర్ విధానంపై అవగాహన కల్పించారు. సిపిఆర్ విధానాన్ని సరైన పద్ధతిలో చేయడం ద్వారా అనేకమంది ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. మనిషి నాడీ వ్యవస్థ సరైన పద్ధతిలో లేనప్పుడు, అచేతన స్థితిలో ఉన్నప్పుడు సిపిఆర్ విధానాన్ని ప్రయోగించవచ్చని చెప్పారు. మానవుని గుండె ఆగిపోయినప్పుడు ఆక్సిజన్ సరఫరా లేనటువంటి సమయాలలో సిపిఆర్ విధానం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం వివిధ నమూనాల ద్వారా విద్యార్థులకు సిపిఆర్ విధానాన్ని ప్రత్యక్షంగా వివరిస్తూ ప్రయోగాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మరియు కార్యదర్శి అట్లూరి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ అట్లూరి శాంతి, ప్రిన్సిపల్స్, అకాడమిక్ డీన్, విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన చిట్టా విజయభాస్కరరెడ్డి



సత్తెనపల్లి, జనవరి 7, ప్రభాతవార్త: మాజీ సిఎం, వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో కలిసిన వైకాపా మీడియా ప్యానలిస్టు చిట్టా విజయభాస్కరరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.. మీడియా ప్యానలిస్టు పదవి ఇచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి: సీపీఐ నాయకులు

మాచర్ల, జనవరి 7 ప్రభాతవార్త: ఏడు దశాబ్దాల నుంచి పల్నాడు ప్రాంత వాసులకు కలగా మిగిలిన వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే చేపట్టాలని సీపీఐ నాయకులు అన్నారు. మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి వరికపూడిసెల జలసాధన సమితి అధ్యక్షులు బత్తుల వీరయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీనునాయక్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటనాయక్, ఎం.సీపీఐ నాయకులు అబ్రహం లింకన్, ట్రెజరర్ కుర్రి పున్నారెడ్డి, రిటైర్డు డిప్యూటీ డీఈఓ గాదె రామకృష్ణ, ఎంసీపీఐ యు నాయకులు మాచవరపు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కొమెర వీరాస్వామి భవన్‌లో బుధవారం జరిగిన నూతన కమిటీ నిర్మాణం భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా వరికపూడిసెల పూర్తి కావడం లేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో జాప్యం వహిస్తే ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. అయిదు నెలల కాలంలో ఇంటింటికి వరికపూడిసెల కరపత్రాలతో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. తర్వాత నిరవధిక దీక్షకైనా వెనుకాడేది లేదన్నారు. జలసాధన సమితి సమితి ప్రధాన కార్యదర్శి పల్నాడు శ్రీను, ఎంఆర్‌పీఎస్ నాయకులు మాచర్ల దానియేలు, మాచర్ల రూబేను, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము శ్రీనివాసరావు ముదిరాజ్, సింగాల నరేష్, జెట్టి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గుండ్లపాడులో ఫ్యాక్షన్‌రహిత సమాజం కోసం అవగాహన సదస్సు

వెల్దుర్తి, జనవరి 7 ప్రభాతవార్త: పల్నాడు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణ, ఫ్యాక్షన్ రహిత సమాజం కోసం అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో భాగంగా మాచర్ల రూరల్ సీఐ నఫీజ్‌బాషా, వెల్దుర్తి తహశీల్దారు, వెల్దుర్తి ఎస్సై ఎం.సత్యనారాయణ వెల్దుర్తి మండలం గుండ్లపాడులో పర్యటించి గ్రామస్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు గ్రామస్థులకు ఫ్యాక్షన్ వివాదాల వల్ల కుటుంబాలు ఎలా చిన్నాభిన్నమవుతాయి,





ఆర్థికంగా, సామాజికంగా ఎదుర్కొనే తీవ్ర పరిణామాలను వివరించారు. గొడవలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని, కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని హెచ్చరించారు. గ్రామ అభివృద్ధిలో ఐక్యతే కీలకమని, ఒకరికొకరు సహకరించుకుంటూ సోదరభావంతో మెలగడం వల్ల గ్రామం శాంతియుతంగా ఉంటుందని సూచించారు. ముఖ్యంగా యువత ఉద్వేగాలకు లోనుకాకుండా, తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా సమాజం పట్ల బాధ్యతగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గొడవలకు దూరంగా ఉండి, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ డైరెక్టర్‌గా రాపర్ల జగ్గారావు ప్రమాణస్వీకారం

వినుకొండ,జనవరి7,ప్రభాతవార్త: రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి కీలకమైన సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టర్ గా వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలానికి చెందిన టిడిపి నాయకులు రాపర్ల జగ్గారావును ప్రభుత్వం నియమించడం అభినందనీయమని చీఫ్‌విప్,వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. బుధవారం మంగళగిరిలోని గోపుగ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన జగ్గారావు ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చీఫ్‌విప్ జీ.వీ,డీసీసీబీ ఛైర్మన్ మక్కెనలు హాజరై డైరెక్టర్ రాపర్ల జగ్గారావును అభినందించి పూలమాలలు,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పనిచేసి సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కోసం డైరెక్టర్లు కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు,నిరుద్యోగం,పేదరికం తగ్గించేందుకు కొత్త పాలసీలు తీసుకురావాలని కోరారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ రాపర్ల జగ్గారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్,చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జగన్ హయాంలో ప్రజల ఆస్తులకు భద్రత కరువు: చీఫ్‌విప్ జీ.వీ

### నేడు రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు

నూజెండ్ల,జనవరి7,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ భూమి మీ హక్కు భూ రీసర్వే ప్రక్రియలో భాగంగా మండలంలోని కంభంపాడు గ్రామంలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ హాజరయ్యారు. రీసర్వే పూర్తయిన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. జీ.వీ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ద్వారా భూ వివాదాలు తొలగిపోయి రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు లభిస్తాయని తెలిపారు. జగన్ హయాంలో ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా చేశారని విమర్శించారు. ప్రభుత్వ రాజముద్రతో జారీ చేసిన ఈ పాస్ పుస్తకాలు రైతులకు కొండంత అండగా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్రోసూరులో కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష

క్రోసూరు, జనవరి 7 ప్రభాతవార్త: క్రోసూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలకు ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవిత జ్యోతి భీమా యోజన పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణం జరిగినా, సహజ మరణం జరిగినా రెండు లక్షల రూపాయల వరకు భీమా సౌకర్యం లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా అసంఘటిత కార్మికులకు ఈ పథకాలు వర్తిస్తాయని, వారి వరకు భీమా ప్రయోజనాలు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్లు, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, ఏవోలు, ఏపీవోలు, ఏపీఎం వెలుగు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## తాడువాయిలో అవగాహన కార్యక్రమం

అచ్చంపేట జనవరి 7 (ప్రభాత వార్త): అచ్చంపేట మండలంలోని తాడువాయి గ్రామంలో సీఐ శ్రీనివాస్‌రావు బుధవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని ఫోన్ కాల్స్, లింక్స్, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. అలాగే, సంక్రాంతి పండుగ సందర్భంగా కోళ్ల పందాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ నాయకులు అనుమాలు వెంకటేశ్వరరావు, పాశం సుబ్బారావు పాల్గొన్నారు.



## పట్టణ సిఐకి అర్చకుల అభినందన



సత్తెనపల్లి, జనవరి 7, ప్రభాతవార్త: శ్రీవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా ఎంతో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు కిక్కిరిసిపోయారు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసినప్పుడు పట్టణసిఐ మల్లికార్జునరావు ఎంతో సహాయ సహకారాలు అందించారు ఎక్కడా ట్రాఫిక్ కి ఇబ్బంది కలగకుండా భక్తులకి ఇబ్బంది కలగకుండా పోలీస్ డిపార్ట్మెంట్ సహాయ సహకారాలు అందించారు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేసుకుంటూ ఆలయ ప్రధాన అర్చకులు చిత్రకవి శ్యాము సిఐని వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి వారి ప్రసాదం అందజేశారు ఆలయం తరఫున శ్రీవారి సేవకులు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సత్తెనపల్లిలో పోలీసుల ఆకస్మిక తనిఖీ : 45 మంది అరెస్ట్

సత్తెనపల్లి, జనవరి 7, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం లోని సత్తెనపల్లి క్లబ్ లో సత్తెనపల్లి దీలీశి ఆధ్వర్యంలో జరిపిన సోదాలలో అక్కడ పేకాట లో పాల్గొన్న 45 మంది ఆటగాళ్లను, వారినుండి రూ 1,05,375/ నగదు 37 చరవాణిలు మరియు 11 వాహనములు స్వాధీన పరచు కొని కేసును నమోదు చెయ్యటం అయినది.

8-1Pg8exHMNWJQE 8 VJA_8-1Pg8exHMNWJQE.qxd 07/Jan/26 11:39 PM Page 1



# వైద్య సేవల్లో ప్రభుత్వ కృషికి గుర్తింపు

## - 1454 ఆస్పత్రులకు ఎన్‌క్వాస్ నాణ్యతాప్రమాణాల ధ్రువీకరణ

## - వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**సచివాలయం, జనవరి 7 ప్రభాతవార్త:** ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యసేవల నాణత పెంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఇందుకు నిదర్శనంగా ప్రాథమిక, సెకండరీ వైద్యసేవలందించే 1454 ఆస్పత్రులకు ప్రతిష్టాత్మకమైన కేంద్రప్రభుత్వ సంస్థ ఎన్‌క్వాస్ (నేషనల్ క్వాలిటీ అసెస్‌మెంట్ స్టాండర్డ్స్) సర్టిఫికేట్లు లభించినట్లు వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. సాధారణంగా నాణ్యతా ప్రమాణాల మేరకు కార్పొరేట్ ఆస్పత్రులకు లభించే ఈ స్థాయిలో రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులకు లభించడం హర్షణీయమన్నారు. గతేడాది జూన్‌లో అధికారంలోనికి వచ్చిన కూటమి ప్రభుత్వం అప్పటి నుండి వైద్య సేవల నాణ్యతను పెంచడానికి చేసిన ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి లభించిన గుర్తింపు అని మంత్రి అన్నారు. 138ప్రభుత్వాసుపత్రులకు ఎన్‌క్వాస్ సర్టిఫికెట్లు పొంది రాష్ట్రంలో తూర్పు గోదావరి జిల్లా ప్రథమస్థానంలో నిలిచింది. 122కి సర్టిఫికెట్లు పొంది వైఎస్సార్ కడప జిల్లా ద్వితీయస్థానంలో, 118కి సర్టిఫికేట్లు పొంది ఏలూరు జిల్లా తృతీయ స్థానంలో నిలిచాయి. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ళ పాలనలో 665ఆస్పత్రులకు మాత్రమే గుర్తింపు దక్కింది. ఎన్‌క్వాస్ గుర్తింపు పొందిన ప్రభుత్వాసుపత్రులకు కేంద్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలు ఇస్తుంది. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు ఏడాదికి రూ.1.26 లక్షలు చొప్పున మూడేళ్ళపాటు ఇస్తుంది. అలాగే ప్రాథమకి ఆరోగ్య కేంద్రాలకు రూ.3 లక్షల చొప్పున, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రూ.2 లక్షల చొప్పున, సెకండరీ హెల్త్ పరిధిలోని ఆస్పత్రులకు బెడ్‌కు రూ.10,000ల చొప్పున మూడేళ్ళపాటు ప్రోత్సాహకాలు అందజేస్తారన్నారు.



దుర్గమ్మవారికి వెండికిరీటం అందిస్తున్న దాతలు

## దుర్గమ్మ ఆలయంలో అభివృద్ధి పనులు

**గఇంద్రకీలాద్రి, జనవరి 7, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో భవానీ దీక్షల కారణంగా నిలిపేసిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఇఓ వికె శీనా నాయక్ అన్నారు. బుధవారం ఆయన పనులను క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం అధికారులకు కాంట్రాక్టర్‌కు పలు ఆదేశాలిచ్చారు. అనంతరం మాట్లాడుతూ త్వరగా పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలన్నారు.

వేడుకగా సంకటహర చతుర్ది పూజలు నిర్వహించారు.

- దుర్గమ్మవారి సేవలో రాజేంద్రప్రసాద్ : దుర్గమ్మవారిని బుధవారం సినీనటుడు రాజేంద్రప్రసాద్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- దుర్గమ్మవారిని వెండికిరీటం : దుర్గమ్మవారికి బుధవారం ప్రవీణ, ప్రసాద్ దంపతులు రు.2లక్షల విలువైన బంగారు పూతగల వెండికిరీటం, నిత్యాన్నదానానికి రు.2లక్షల విరాళంను అమన్, మానవ్ పేరిట నిర్వహించడానికి అందించారు. అలాగే అమ్మవారి ఆలయంలో నిర్వహించే అన్న వితరణకు రు.1,01,116ల విరాళాన్ని కొవ్వూరుకు చెందిన బోడ్డు అనసూయ కుటుంబసభ్యులు విరాళమిచ్చారు. ఆయా దాతలకు దుర్గమ్మవారిచిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

# వైద్య రంగంలో కూటమి ప్రభుత్వ కృషికి గుర్తింపు

## - మంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,జనవరి 7,ప్రభాతవార్త :** ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యసేవల నాణత పెంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఇందుకు నిదర్శనంగా ప్రాథమిక, సెకండరీ వైద్యసేవలందించే 1454ఆస్పత్రులకు ప్రతిష్టాత్మకమైన కేంద్రప్రభుత్వ సంస్థ ఎన్‌క్వాస్ (నేషనల్ క్వాలిటీ అసెస్‌మెంట్ స్టాండర్డ్స్) సర్టిఫికేట్లు లభించినట్లు వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. సాధారణంగా నాణ్యతా ప్రమాణాల మేరకు కార్పొరేట్ ఆస్పత్రులకు లభించే ఈ స్థాయిలో రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులకు లభించడం హర్షణీయమన్నారు. గతేడాది జూన్‌లో అధికారంలోనికి వచ్చిన కూటమి ప్రభుత్వం అప్పటి నుండి వైద్య సేవల నాణ్యతను పెంచడానికి చేసిన ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి లభించిన గుర్తింపు అని మంత్రి అన్నారు.

--ప్రమాణాలు

ఓపి, ఐపి సేవలు, మౌలిక సదుపాయాల కల్పన, మందుల అందుబాటు, పరిసరాల శుభ్రత, రికార్డుల్లో రోగులకు అందించిన చికిత్సా వివరాలు నమోదు, వ్యాది నిర్ధారణ పరీక్షలు, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్, చికిత్స పొందిన రోగుల అభిప్రాయాల ఆధారంగా ఎన్‌క్వాస్ సంస్థ ఈ నాణ్యతా ప్రమాణాల సర్టిఫికేట్లు జారీ చేస్తుంది.

--ఎన్‌క్వాస్ పొందిన ఆస్పత్రులు

మొత్తం 1454ప్రభుత్వాసుపత్రులు ఎన్‌క్వాస్ సర్టిఫికేషన్ పొందగా వీటిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు 1236,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 72, పట్టణ ఆరోగ్య కేంద్రాలు 139,సామాజిక ఆరోగ్య కేంద్రాలు 7 ఉన్నట్లు మంత్రి వివరించారు.

ఎన్‌క్వాస్ గుర్తింపులో తూర్పు గోదావరి ఫస్ట్

138ప్రభుత్వాసుపత్రులకు ఎన్‌క్వాస్ సర్టిఫికెట్లు పొంది రాష్ట్రంలో తూర్పు గోదావరి జిల్లా ప్రథమస్థానంలో నిలిచింది.122కి సర్టిఫికెట్లు పొంది వైఎస్సార్ కడప జిల్లా ద్వితీయస్థానంలో,118కి సర్టిఫికేట్లు పొంది ఏలూరు జిల్లా తృతీయ స్థానంలో నిలిచాయి.గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ళ పాలనలో 665ఆస్పత్రులకు మాత్రమే గుర్తింపు దక్కింది.

--ఎన్‌క్వాస్‌కు కేంద్రం నగదు ప్రోత్సాహకాలు

ఎన్‌క్వాస్ గుర్తింపు పొందిన ప్రభుత్వాసుపత్రులకు కేంద్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలు ఇస్తుంది.ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు ఏడాదికి రూ. 1.26లక్షలు చొప్పున మూడేళ్ళపాటు ఇస్తుంది.

అలాగే ప్రాథమకి ఆరోగ్య కేంద్రాలకు రూ.3లక్షల చొప్పున,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రూ.2లక్షల చొప్పున,సెకండరీ హెల్త్ పరిధిలోని ఆస్పత్రులకు బెడ్‌కు రూ.10,000ల చొప్పున మూడేళ్ళపాటు ప్రోత్సాహకాలు అందజేస్తారన్నారు.

## రాజకీయాల నుంచి తప్పకుంటా, వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను

### - బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

**విజయవాడ, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పని చేసి పేరు తెచ్చుకుంటానని కామినేని శ్రీనివాసరావు సంచలన ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని ఆయన ప్రకటించారు. రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఎప్పుడో అనుకున్నానని, కానీ అందరూ కోరుకోవడంతో పాటు బలవంతం చేయడంతోనే 2024 ఎన్నికల్లో పోటీ చేశానని ఆయన అన్నారు. అనూహ్యంగా ఎవరూ ఊహించని విధంగా భారీ మెజారిటీతో విజయం సాధించానని చెప్పారు. తాను కానీ, తన కుటుంబంలో, ఎవరూ కానీ ఇకపై ఎన్నికల్లో పోటీ చేయబోమని కామినేని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా మంచి పనులు చేసి, సమాజానికి ఉపయోగపడేలా పేరు తెచ్చుకుంటానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదే సమయంలో నియోజకవర్గంలో అక్రమాలు, అన్యాయాలు జరిగితే ఎవరినీ ఉపేక్షి ంచబోమని కఠిన హెచ్చరిక కూడా చేశారు. ఎవరైనా తప్పు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. మరోవైపు, సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలకు కామినేని శ్రీనివాసరావు మంచి సందేశం ఇచ్చారు. పండుగలో జూదాలు ఆడటం మానేసి.

# అగ్నిమాపక శాఖ డైరీ ఆవిష్కరణ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ అసోసియేషన్ డైరీని ఆవిష్కరిస్తున్న హోం మంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్- డైరీని హోం మంత్రి వంగలపూడి అనిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, శివరాం, మస్తాన్‌తో పాటు ఇతర అసోసియేషన్ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు హోం మంత్రి అనితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగుల సంఘం సభ్యులు హోం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు రెవెన్యూ శాఖకు సంబంధించిన నూతన సంవత్సర డైరీని మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర మహిళా విభాగం సభ్యులు హోం మంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలిశారు. వారి సంఘం తరఫున రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మంత్రి ఆవిష్కరించారు.

## సహకార ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీరుస్తాం : నెట్టెం రఘురాం హామీ

**విజయవాడ (గన్నవరం), జనవరి 7, ప్రభాతవార్త :** పిఏసిఎస్‌ల్లో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చటంతోపాటు, సహకార సంఘాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని కృష్ణాజిల్లా కేంద్రసహకారబ్యాంకు (డిసిసిబి) అధ్యక్షులు నెట్టెం రఘురాం హామీ ఇచ్చారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే పిఏసిఎస్ ఉద్యోగులు ఆందోళన విరమించి విధుల్లో చేరాలని ఆయన కోరారు. పిఏసిఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు జగ్గయ్యపేటలో బుధవారం నెట్టెం రఘురాంను కలిసి తమ డిమాండ్‌లు నెరవేర్చాలని వినతి పత్రం అందచేసారు. ఈసందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ సహకారం రంగంలో జిఓ 36ను అమలు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేసారు. ఈఅంశంపై ఆప్కాబ్ ఛైర్మన్‌తో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పిఏసిఎసిఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల హక్కులు, వేతనాలు, సేవాభద్రత, ఇతర సంక్షేమ పధకాలు అమలు చేయటంపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో సహకారరంగాన్ని బలోపేతం చేయటంలో పిఏసిఎస్ ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. రైతులు,

ఉద్యోగులు, సహకారసంస్థలు ఈమూడు వర్గాల ప్రయోజనాలు కాపాడటమే ప్రభుత్వ ధ్యేయంగా నెట్టెం రఘురాం పేర్కొన్నారు. పిఏసిఎస్ ఉద్యోగులు తక్షణం సమ్మెను విరమించి విధుల్లో చేరాలని కోరారు. ఈకార్యక్రమంలో కృష్ణా ఫార్మర్ సొసైటీ అధ్యక్షులు యానాల గోపీచంద్, గోపాలకృష్ణ సొసైటీ అధ్యక్షులు దూళిపాళ్ళ లక్ష్మణరావు, నెటె ్టం శివరాం, గౌరవరం సొసైటీ అధ్యక్షులు కట్టా వెంకటనరసి ంహారావు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



నెట్టెం రఘురాంకు వినతి పత్రం అందచేస్తున్న సహకార ఉద్యోగులు

## బాలికపై అత్యాచారం

**విజయవాడ, జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. చందర్లపాడు మండలం విపరింతలపాడులో ఓ మైనర్‌పై అత్యాచారం జరిగింది. ప్రేమ పేరుతో అదే గ్రామానికి చెందిన జాషువా(21) అనే యువకుడు అ బాలికను మోసం చేశాడు. వివరాల్లోకెళితే.. 14ఏళ్ల బాలిక.. పక్క గ్రామంలోని ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ జడ్పీహెచ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. క్రిస్మస్ సెలవుల సందర్భంగా స్వగ్రామానికి వచ్చింది. అదే గ్రామంలో ఉంటున్న జాషువా అనే యువకుడు ఆమెను ప్రేమిస్తున్నానంటూ మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు. డిసెంబర్ 26న.. ఆ బాలిక ఇంట్లో ఎవరూలేని సమయంలో చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం.. ఈ విషయం ఎవరికైనా చెబితే తనతో కలిసి దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బెదిరించాడు. బాలిక అనారోగ్యంగా ఉండటంతో.. ఆమె తల్లి ఏం జరిగిందని ప్రశ్నించగా అసలు విషయం చెప్పిందామె. తల్లిదండ్రులు గ్రామ పెద్దలను ఆశ్రయించగా అక్కడ రాజీ కుదరకపోవడం.

# మన్యం జిల్లాలో ఏనుగుల బీభత్సం

**కొమరాడ (పార్వతీపురం మన్యం జిల్లా), జనవరి 7 ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లా వాసులకు ఏనుగులు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గత రెండు దశాబ్దాల కాలంగా ఏనుగుల గుంపు పార్వతీపురం మన్యం జిల్లాలోని కొమరాడ, గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస, బల్జిపేట, పార్వతీపురం మండలాలలో సంచరిస్తూన్నాయి. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఏనుగుల గుంపు అలజడి సృష్టిస్తూనే ఉన్నాయి ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేసిన పంటలను పాడు చేస్తున్నాయి. మంగళవారం రాత్రి కొమరాడ మండలం గంగరేగవలస గ్రామంలో ఏనుగుల గుంపు ప్రవేశించి రైతులు పండించిన ధాన్యాన్ని తినడంతో పాటు చిందరవందర చేశాయి. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయలు మదుపులుగా పెట్టి పంట ఇంటికి తెచ్చిన తర్వాత ఏనుగుల గుంపు నాశనం చేయడంతో తీవ్రంగా నష్టపోయినట్లు రైతు కాటరాపు సోములు తెలిపారు. నష్టపోయిన రైతుల కూడా నష్టపరిహారం సకాలంలో అందడం లేదని సిపిఎం పార్టీ నాయకులు సాంబమూర్తి అన్నారు. ఇదిలా ఉంటే ఏనుగుల గుంపు పంటలను పాడు చేయడమే కాకుండా పదుల సంఖ్యలో ఇప్పటికే ప్రాణాలు విడిచినవారు ఉన్నారు. ఆయా సందర్భాలలో అటవీ శాఖ ఉన్నతాధికారులు వచ్చి పరామర్శించి వెళ్లడమే తప్ప ఏనుగులను తరలించే ఏర్పాట్లు నేటికీ చేయకపోవడం ఈ ప్రాంత ప్రజలలో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది. ఏనుగుల గుంపును ఈ ప్రాంతం నుంచి తరలిస్తారని అనేకసార్లు ప్రకటనలు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ తరలింపు ప్రక్రియ జరగపోవడంతో రైతులలో తీవ్ర నిరసన వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు ఏనుగులకు జిల్లా నుంచి తరలించే ఏర్పాట్లను తక్షణమే చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



బుధవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

## ఇక మనదే అధికారం.. బిజెపిలోకి తిరిగి రండి!

### ఎమ్మెల్యేలపై ఎంపి రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు

### బిఆర్ఎస్ సొంత కుటుంబానికే భారం

### మొక్కుబడిగా అసెంబ్లీ సమావేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో పదేళ్ల బిఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, ఇక రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అందువల్ల బిజెపిని వీడిన వారు తిరిగి వెనక్కి రావాలని పార్టీ ఎంపి రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మావైపు నుంచి జరిగిన ఒకటి, అర సంఘటనల వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందేతప్ప ఇది కాంగ్రెస్ బలమో, రేవంత్‌రెడ్డి పోరాటం కాదన్నారు. బిజెపి అధికారానికి మరో 10 అడుగుల దూరంలో ఉండగా యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి వంటి నాయకులు వేర్వేరు కారణాలతో పార్టీని వీడటంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. భవిష్యత్లో తెలంగాణ సమాజం కోసం నిలబడేది బీజేపీ మాత్రమేనని, అందువల్ల బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరిన వారు తిరిగి బీజేపీలోకి రావాలని పిలుపునిచ్చారు. బుధవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రఘునందన్‌రావు మీడియాతో మాట్లాడారు. కుటుంబంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటామని, సిద్ధాంతాలు ఇష్టపడి పనిచేసేవారినందరినీ స్వాగతిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు విశ్వాసం పోయిందని, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజలకు భారం అయిందన్నారు. వాళ్ల సొంత కుటుంబ సభ్యులకే పార్టీ భారంగా మారిందన్నారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మొక్కుబడిగా నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంటే ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ అసెంబ్లీ ఎందుకు ఛాట్ చేశారో వారికైనా అర్థమైందా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషించడంలో ఐదు రోజులు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నూటికి నూరు శాతం విఫలమైందన్నారు. 5 రోజులు సభలో కృష్ణా జలాలు, హిల్ట్ భూములపై ప్రధానంగా చర్చ జరిగుతుంటే బీఆర్ఎస్ ఎందుకు తోకముడుచుకు పారిపోయిందని రఘునందన్ రావు ప్రశ్నించారు.

## రాజీవ్‌గాంధీ అండర్-19 ఆల్‌ఇండియా క్రికెట్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:**రాజీవ్‌గాంధీ అండర్-19 ఆల్ ఇండియా క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఘనంగా ప్రారంభమయింది. బుధవారం అంబర్‌పేట వాటర్ వర్క్స్ గ్రౌండ్‌లో క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షులు ఆది అవినాష్, ప్రధాన కార్యదర్శి శంబుల శ్రీకాంత్‌గౌడ్‌ల నిర్వహణలో రాష్ట్ర మైనరిటీ సంక్షేమశాఖ మంత్రి, భారత క్రికెట్ మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ టోర్నమెంట్‌ను ప్రారంభించగా, పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా టోర్నమెంట్‌ను నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫైనల్ మ్యాచ్ ఈనెల 10వ తేదీ సాయంత్ర ఎల్‌బీ స్టేడియంలో జరుగుతుందని, రాష్ట్ర క్రీడల శాఖమంత్రి వాకిటి శ్రీహరి ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభిస్తారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేస్తారని వివరించారు. త్వరలో సీఎం స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తామని ప్రకటించటం అభినందనీయమని కొనియాడారు. మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీతో అత్యంత సన్నిహిత సంబంధం ఉన్న హనుమంతరావు గత 19 సంవత్సరాలుగా ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించటం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, గణేష్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ కే.శివసేనరెడ్డి, ఫిషరీస్ కార్పోరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖైరతాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మోతా రోహిత్ ముది రాజ్, టీజీఎం ఈఆర్ఐ ఈఎస్ అధ్యక్షులు ఫహీమ్ ఖురేషి, జాతీయ సీఎఫ్ఐ అధ్యక్షులు హైయెస్ట్ సాదిక్ పాషా, ప్రధాన కార్యదర్శి అమర జిత్‌కుమార్, టెక్నికల్ సెక్రటరీ రజనీకాంత్, మాజీ కార్పొరేటర్‌లు జ్ఞానేశ్వర్ గౌడ్, నారాయణస్వామి, దిడ్డి రాంబాబు, లకుపతి యాదగిరి, శ్రీధర్‌గౌడ్, మురళీకృష్ణ, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభిస్తున్న క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ వి.హనుమంతరావు, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ తదితరులు

## మార్చి 31 డెడ్‌లైన్‌కు మావోయిస్టు పార్టీ విరుగుడు వ్యూహం

### అబూజ్‌మడ్ నుంచి సురక్షిత ప్రాంతాలకు భారీగా మావోయిస్టులు వలస?

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** వచ్చే మార్చి నెలాఖరుకు దేశంలో మావోయిస్టుల ఉనికి లేకుండా చేస్తామని ప్రకటించిన కేంద్రం అందుకు అ నుగుణంగా ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాలలో ఆపరేషన్ కగార్ నిర్వహిస్తుండడం తెలిసిందే. వేల సంఖ్యలో భద్రతా బలగాలు నక్సలైట్ల కోసం కూంబింగ్ నిర్వహిస్తుండడం విదితమే. ఈ క్రమంలోనే ఛత్తీస్‌ఘడ్ సహా పలుచోట్ల ఓవైపు ఎన్‌కౌంటర్లు, మరోవైపు భారీగా లొంగుబాట్లు జరుగుతున్నా యి. అయితే మావోయిస్టులు మాత్రం కేంద్రంతో అమీతుమీకి సిద్ధమవుతున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఇప్పటి వరకు నక్సలైట్లు తమ ఆయుధాలతో లొంగిపోతారని భావించిన కేంద్రానికి తాజాగా వెలుగు చూస్తున్న సమాచారం కొంత ఇబ్బందికరంగా వుందని తెలిసింది. ఆపరేషన్ కగార్ కారణంగా చెల్లా చెదురైన పార్టీ క్యాడర్‌ను మళ్లీ ఎలాగైనా ఒకచోటికి చేర్చేందుకు మావోయిస్టు పార్టీ అగ్ర నాయకత్వం నిర్ణయించినట్లు తెలిసింది. దీనికి సంబంధించి కేంద్రానికి సమాచారం అందినట్లు తెలిసింది. మార్చి 31వ తేదీ సమీపిస్తుండడంతో నక్సలైట్లను ఏరివేసేందుకు భద్రతా బలగాలు ముందుకు కదలుతుండడంతో మావోయిస్టులు దీనికి విరుగుడుగా తమ క్యాడర్‌లో చాలా మందిని మైదాన ప్రాంతాలకు వెళ్లి అక్కడ తమ కు తెలిసిన వారి ఇళ్లలో, నమ్మకస్తులైన వారి ఇళ్లలో కొంతకాలం వుండాలని, వివరాలు ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడాలని పురమాయిం చినట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో అడవులను వదిలి బయటకు కావడం కష్టమే అయినా ఈ విషయంలో ఎలాగైనా రావాల్సిందేనని, పార్టీ బతకాలం టే ఈ సమయంలో కచ్చితంగా ధైర్యం చేయాలని అగ్ర నాయకత్వం పేర్కొనట్లు తెలిసింది. మావోయిస్టు పార్టీ అగ్ర నాయకత్వం ఆదేశాల దరిమి లా ఛత్తీస్‌ఘడ్‌లోని నక్సల్స్ కోట అబూజ్‌మడ్ నుంచి వందల సంఖ్యలో మావోయిస్టులు ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది. ఇందులో కొందరు ఆయుధాలతో వెళ్లగా మరికొందరు తమ ఆయు ధాలను అబూజ్ మడ్‌లోనే సురక్షిత స్థావరాలలో దాచివుంచారని సమాచారం. అ బూజ్‌మడ్‌ను వీడిన నక్సలైట్లు మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాలకు వలస వెళ్లినట్లుగా నిఘా వర్గాలు అనుమాని స్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాలలో నక్సల్స్ సానుభూతిపరుల ఇళ్లలో సోదాలు చేయాలని ఆదేశాలు అం దాయి. ఇటీవల తెలంగాణకు వచ్చి దొరికిపోయిన పలువురు నక్సలైట్లు కూడా ఇదే కోవకు చెందిన వారుగా ప్రచారం జరుగుతోంది.

## ఈగల్ పోలీసులకు పట్టుబడిన రాజస్థాన్ డ్రగ్స్ స్మగ్లర్

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** హైదరాబాద్‌తో పాటు శివార్లలో వుంటూ వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకుంటూ ఓపియంసహా ఇతర మాదకద్రవ్యాలకు అలవాటు పడిన ఉత్తరాది యువ కులను లక్ష్యం చేసుకుని డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన ఓ స్మగ్లర్‌ను ఈగల్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లా రూపాథాయ్ ప్రాంతానికి చెందిన రాజేందర్ అలియాస్ రాజు భాస్కర్ (31) కొన్నేళ్లుగా రాజస్థాన్ నుంచి ఓపియంతోపాటు ఎండిఎంఎ రకం మాదక ద్రవ్యాలను హైదరాబాద్‌కు బస్సు, రైలులో తరలించి అమ్మసాగాడు. ఈ క్రమంలో ఇతను దండిగానే సంపాదించాడు. ఇతని కదలికలపై నిఘా వుంచిన ఈగల్ పోలీసులు బుధవారం ఉదయం పేట్‌బషీరాబాద్ వద్ద కాపు కాయగా దొరికిపోయాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద 200 గ్రాముల ఎండిఎంతోపాటు 60గ్రాముల ఓపియం, ఒక సెల్‌ఫోన్ పట్టుబడింది. నిందితుడిని అరెస్టుచేసిన ఈగల్ పోలీసులు తదుపరి విచారణ నిమిత్తం పేట్ బషీరాబాద్ పోలీసులకు అప్పగించారు. కాగా ఈ కేసులో డ్రగ్స్ సరఫరాదారులుగా రాజస్థాన్‌కు చెందిన అనిల్ మోహన్‌రాం, ముఖేష్‌జాట్, పూనారాం, మధ్యప్రదేశ్‌కు చెందిన ధన్‌రాజ్ అలియాస్ ఓంప్రకాష్ ఉండగా వారి కోసం గాలిస్తున్నారు. ఈ కేసులో రాజేందర్ నుంచి నగరానికి చెందిన 10 మంది రెగ్యులర్‌గా డ్రగ్స్ కొంటున్నట్లు ఈగల్ పోలీసులు గుర్తించారు.

## కీసరలో మేకలు, గొర్రెల నుంచి రక్తం తీయడంపై తీవ్రంగా స్పందించిన కేంద్రం

### హర్యానాకు రక్తం తరలిస్తున్నట్లు వెల్లడి

### కీలక నిందితుడు నికేష్ కోసం గాలింపు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** నగర శివార్లలోని కీసరలో మటన్ షాపుకు వధించే నిమిత్తం తీసుకువచ్చిన మేకలు, గొర్రెలకు ఎలాంటి మత్తు ఇవ్వకుండానే, అవి బతికి వుండగానే నేరుగా సిరంజిలు గుచ్చి రక్తాన్ని తీస్తూ వాటిని ప్రైవేటు ల్యాబ్‌కు అమ్ముతున్న వైనంపై కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై వెంటనే నివేదిక ఇవ్వాలని రాష్ట్ర సర్కారును ఆదేశించడంతో డ్రగ్స్ కంట్రోల్ విభాగం అధికారులు రంగంలో దిగి నగరంలో ని కాచిగూడలో గల సిఎన్‌కె ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్టు అనే సంస్థపై దాడులు చేశారు. ఈ సందర్భంగా మేకలు, గొర్రెల నుంచి తీసిన వెయ్యి లీట ర్ల రక్తం బ్యాగులను డ్రగ్స్ కంట్రోల్ విభాగం అధికారులు జప్తు చేశారు. దీంతో పాటు ఆ సంస్థలో వున్న ఇంకొన్ని వస్తువులను, పత్రాలను కూడా జ ప్తు చేశారు. మటన్ షాపు యజమాని సోను సుందర్‌తో పాటు నకిలీ వెటర్నరీ వైద్యుడు సంజయ్ కిరాతక చర్యలకు ఆ మూగ జీవాలు బతికి వుండ గానే జీవచ్ఛవాలుగా మారి రక్తహీనత కారణంగా గంటా రెండు గంటల్లోపే చనిపోవడం తెలిసిందే. ఈ ఘటనలో సోను సుందర్‌తో పాటు సంజయ్ ను అరెస్టు చేయగా సిఎన్‌కె ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్టు కంపెనీ నిర్వాహకుడు నికేష్ కోసం గాలిస్తున్నారు.

8-1Pg5 9_8-1Pg5.qxd 07/Jan/26 9:56 PM Page 1



# మధ్యంతర ఎన్నికల్లో గెలవాలి..



## లేకుంటే డెమొక్రాట్లనఅభిశంసన

### రిపబ్లికన్లతో చిట్‌చాట్‌లో అధ్యక్షుడు ట్రంప్ ఆందోళన

**వాషింగ్టన్, జనవరి 7:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు పదవీ భయం పట్టుకుంది. ఈ ఏడాది నవంబర్ లో జరిగే మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ గెలవకపోతే తాను అభిశంసనకు గురి అవుతానని భావిస్తున్నారు. ఇదే విషయాన్ని రిపబ్లికన్లతో నిర్వహించిన సమావేశంలోనూ స్పష్టం చేశారు. మిడ్ టర్మ్ ఎన్నికల్లో గెలవకపోతే తన అభిశంసన తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. హౌస్ ఆఫ్ రెప్రజెటేటివ్స్, యూఎస్ కాంగ్రెస్ కు జరిగే ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా మెజారిటీ స్థానాలను దక్కించుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. వాషింగ్టన్‌లో జరిగిన హౌస్ రిపబ్లికన్ ఎంపీల రిట్రీట్ కార్యక్రమంలో డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. నవంబర్ లో జరగబోయే మధ్యంతర ఎన్నికల్లో తప్పక గెలవాలని, అలా జరక్కపోతే డెమోక్రాట్లు ఏదో ఒక కారణాన్ని వెదికి తనను అభిశంసిస్తారని తేల్చి చెప్పారు. యూస్ కాంగ్రెస్‌పై రిపబ్లికన్ల పట్టు బలహీనపడకూడదని, ఈ అవకాశం కోసమే డెమోక్రాట్లు ఎదురు చూస్తోన్నారని పేర్కొన్నారు.

మిడ్ టర్మ్ ఎన్నికల్లో గెలవకపోతే కొన్ని అజెండాలు అర్ధాంతరంగా నిలిచిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. డెమో క్రాట్లకు కాంగ్రెస్‌లో ఆధిక్యం దక్కితే, తనను అభిశంసన ప్రక్రియను ప్రారంభించే అధికారం వారికిలభిస్తుందని కుండబద్దలు కొట్టారు ట్రంప్. ఈ నవంబర్‌లో యూఎస్ హౌస్ ఆఫ్ రిప్రజెం టేటివ్స్‌లో మొత్తం 435 సీట్లకు, సెనేట్‌లో 100లో మూడింట ఒక వం తు సీట్లకు వచ్చే నవంబర్‌లో పోలింగ్ జరగనుంది. హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్, కాంగ్రెస్‌పై పట్టు నిలుపుకోవడం పార్టీకి అత్యంత ముఖ్య మని ట్రంప్ స్పష్టం చేశారు. ప్రస్తుతం హౌస్ లో రిపబ్లికన్లకు ఉన్న మెజారిటీ స్వల్పమే. అమెరికా చట్టం ప్రకారం దేశద్రోహం, లంచం, లేదా ఇతర తీవ్రమైన నేరాలు, దుష్ప్రవర్తన వంటి ఆరో పణలపై అధ్యక్షుడిని అభిశంసించే సర్వాధికా రాలు హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్ కు ఉంది. మూడింట రెండు వంతుల ఓట్లతో ఆయన్ను దోషిగానిర్ధారించి, పదవి నుంచి తొలగించవచ్చు.

నవంబర్‌లో ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలు, సెనేట్‌లోని 33 స్థానాలకు పోలింగ్ జరగనుంది. జనాభా ఆధారంగా విభజించిన నియోజకవర్గాల నుండి సభ్యులు హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్‌కు ఎన్నికవుతారు. సెనేటర్లు రాష్ట్రవ్యాప్త ఎన్నికల ద్వారా ఎంపికవుతారు. రిపబ్లికన్లకు అనుకూ లమైన కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ మ్యాప్‌లను ఆమోదిం చాలని ట్రంప్, రిపబ్లికన్ పాలిత రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తున్నారు. దీన్ని గెరి మాండరింగ్ అంటారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం. క్సాస్, మిస్సోరి, నార్త్ కరోలినా వంటి రాష్ట్రాలు ఇప్పటికే ఇలాంటి పునర్విభజనలు చేశాయి.

## అఫ్ఘాన్, పాక్ సరిహద్దుల్లో ఐసిస్ నేత మెహ్‌మెట్‌గోర్ అరెస్ట్

**వాషింగ్టన్, జనవరి 7:** ఆఫ్ఘనిస్థాన్, పాకిస్తాన్ సరిహద్దుల్లో టర్కీ నేషనల్ ఇంటెలిజెన్స్ సంస్థ నిర్వహించిన కోవర్ట్ ఆపరేషన్‌లో ఇస్లామిక్‌స్టేట్ ఖొరాసన్‌ప్రావిన్స్‌కు చెందిన సీనియర్ ఐసిస్ నాయకుడిని అరెస్టుచేయడంతో పాకిస్తాన్‌లో ఐసిస్ కార్యకలాపాలున్నాయని మరోసారి రుజువు అయింది. మెహ్‌మెట్‌గోరెన్ అనే ఐసిస్ నాయకుడిని టర్కీ దళాలు పట్టుకున్నాయి. ఐసిస్‌కె ప్రావిన్స్‌లో ఆత్మాహుతి దాడులకు కుట్రలు చేస్తున్నట్లు విచారణలో తేలింది. తాలిబన్ ప్రతినిధి జబియుల్లా ముజాహిద్ ఒక ఆడియో సందేశం విడుదలచేస్తూ పాకిస్తాన్ ఐసిస్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తోందని, తాలిబన్ దీర్ఘకాలికంగా పాక్ కార్యకలాపాలను పరిశీలించిందని, నిఘా సమాచారం కూడా అందించిందని వెల్లడించారు. ఖైబర్ ఫక్తూన్‌ఖ్వా, బలూచిస్తాన్ వంటి ప్రావిన్సుల్లో శిక్షణ నియామకాలకు సంబంధించి స్థావరాలు కల్పించిందని బలూచి ఆరోపించారు. పాకిస్తాన్‌లోని పలు కేంద్రాలు, బలూచ్‌లోని క్వెట్టాల్లో శిక్షణ కేంద్రాలు కూడా నిర్వహిస్తున్నారని బలూచ్ ఆరోపించారు. తాలిబన్ విదేశీగమంత్రి మైలావి అమీర్‌ఖాన్ ముత్తాకి మాట్లాడుతూ మూడు పొరుగుదేశాలు ఐసిస్‌కెకు ఆశ్రయం కల్పిస్తున్నా యని, యువకులను రిక్రూట్‌చేసుకుంటున్నా యని, మరోదేశంలో శిక్షణఇస్తూ మూడోదేశంలో కుట్రలకు పథక రచనచేస్తున్నాయని, మూడుదేశాలనుంచి వాటికి నిధులు కూడా అందు తున్నట్లు ఆరోపించారు. పాకిస్తాన్ ఆర్మీ పర్యవేక్షణలోనే బలోచిస్తాన్‌లో ఐసిస్ శిబిరాలు నడుస్తున్నాయని అన్నారు. పాకిస్తాన్ ఐఎస్ఐ అధికారులు పాక్‌లోనే ఉన్న హఫీజ్‌సయీద్ ఖాన్‌కు నిధులు అందిస్తున్నారన్నారు. ఐసిస్‌కెకు ఎమిర్‌గా వ్యవహరించినట్లు కూడా చెపు తున్నారు.

# ఆ దేశాలతో సంబంధాలు తెంచుకోవాలి

## వెనిజులా కొత్త ప్రభుత్వానికి ట్రంప్ హుకుం

**వాషింగ్టన్, జనవరి 7:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనిజువెలా దేశంపై తన ఆధిపత్యాన్ని చూపించాలని పట్టుదలతో ఉన్నారు. వెనిజువెలాలో ఇటీవల ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా దళాలు బంధించి తీసుకువెళ్లాయి. ఆ తర్వాత డెల్సీ రోడ్రిగెజ్ తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. అయితే ట్రంప్ మాత్రం వెనిజువెలాను తానే నియంత్రిస్తున్నానని ప్రకటిస్తున్నారు. ఇప్పుడు ఆ దేశానికి చెందిన చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే కొన్ని షరతులు పాటించాలని అమెరికా డిమాండ్ చేస్తోందని నిపుణులు అంచనాలువేస్తున్నారు. వెనిజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. అంతేకాదు, చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలి, ముఖ్యంగా హెవీక్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాలి. మరోవైపు, వెనిజువెలా దేశం చైనాతో చాలా సన్నిహిత సంబంధాలు కలిగి ఉంది. చైనా ఆ దేశం నుంచి అత్యధిక చమురు కొనుగోలు చేస్తుంది. ఇప్పుడు అమెరికా తన షరతులను ఎలా రుద్దుతుందనేది కీలకం. యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఒక ప్రైవేట్ మీటింగ్‌లో ఎంపీలతో మాట్లాడుతూ, వెనిజులా చమురు ట్యాంకర్లు పూర్తిగా నిండిపోయాయని, అందుకే వారు తమ డిమాండ్లకు లొంగక తప్పదని చెప్పారు. బ్లూంబర్గ్ రిపోర్ట్ ప్రకారం, డిసెంబర్ చివరి నుంచి వెనిజువెలా చమురు బావులను మూసేస్తోంది. ఎందుకంటే అమెరికా ఆంక్షల వల్ల స్టోరేజ్ స్పేస్ లేకుండా పోయింది. మరిన్ని బావులు మూసేస్తే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మరింత కుదేలవుతుంది, తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగెజ్ అధికారం కూడా ప్రమాదంలో పడుతుంది. అమెరికా అంచనాల ప్రకారం, వెనిజువెలా రాజధాని కారకాస్‌కు కేవలం కొన్ని వారాల్లోనే ఆర్థికంగా నిర్వీర్యమైపోయే పరిస్థితి వస్తుంది. చమురు విక్రయాలు లేకుండా దేశం తట్టుకోలేదని చెబుతున్నారు. సెనేట్ ఆర్మ్డ్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ రోజర్ వికర్ ఏబీసీ న్యూస్‌తో మాట్లాడుతూ, అమెరికా ప్రభుత్వం వెనిజువెలా చమురును తమ నియంత్రణలోకి తీసుకోవాలని భావిస్తోందని, ఆ ట్యాంకర్లు హవానా వంటి చోట్లకు వెళ్లకుండా చూసుకుంటామని అన్నారు. ఓపెన్ మార్కెట్‌లోకి వెళ్లకుండా ఉంటే మరిన్ని ట్యాంకర్లు నింపే అవకాశం లేదని అన్నీ పూర్తిగా నిండిపోయాయని ఆయన వివరించారు. అమెరికా ఆధిపత్యం వల్ల ఆ దేశం ఆర్థికంగా ఎలాంటి పరిణామాలు ఎదుర్కొంటుందోనని దేశప్రజలు ఆందోళనల్లో ఉన్నారు. ఇటువంటి ఒత్తిళ్లు ఇతర దేశాలతో సంబంధాలను ఎలా ప్రభావితం చేస్తాయనేది కూడా చర్చనీయాంశంగా మారింది.

# చట్టాలు ఉల్లంఘిస్తే వీసాలను రద్దుచేస్తాం

## అమెరికా కాన్సులేట్ తీవ్రస్థాయి హెచ్చరికలు



**వాషింగ్టన్, జనవరి 7:** భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం విద్యార్థులకు కీలక హెచ్చరిక జారీచేసింది. అమెరికా చట్టాలను ఉల్లంఘిస్తే వీసాలు రద్దు, దేశ బహిష్కరణ, భవిష్యత్తు ప్రయాణాలపై దీర్ఘకాలిక నిషేధం వంటి తీవ్ర పరిణామాలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చింది. అమెరికా వీసా హక్కుకాదని, అది కేవలం ఒకప్రత్యేకమైన వెసులుబాటు మాత్రమేనని, దేశంలోకి ప్రవేశం అక్కడ నిబంధనలకు పాటించడంపైనే ఆధారపడి ఉంటుందని కార్యాలయం స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా అమెరికా రాయబార కార్యాలయం పోస్టు పెట్టింది. అమెరికా చట్టాలను ఉల్లంఘిస్తే మీ విద్యార్థి వీసాకు తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి. మిమ్మల్ని అరెస్టు చేసినా లేదా ఏదైనా చట్టాన్ని ఉల్లంఘించినా, మీ వీసా రద్దు కావొచ్చు. మిమ్మల్ని బహిష్కరించవచ్చు. అలాగే భవిష్యత్తులో అమెరికా వీసాలకు మీరు అనర్హులు అయ్యే ప్రమాదం ఉంది. అందుకే ఈ నిబంధనలను పాటించండి, మీ ప్రయాణాన్ని ప్రమాదంలో పడేసుకోకండి. అమెరికా వీసా హక్కు కాదు, అది ఒక విశేషాధికారం మాత్రమేనని స్పష్టం చేసింది. అమెరికాలో వలస నిబంధనల అమలుపై పర్యవేక్షణ పెరిగిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వెలువడ్డాయి. విదేశీయులు చట్టపరంగా మాత్రమే అమెరికాలో నివాసం కొనసాగించాలని అధికారులు తరచుగా హెచ్చరిస్తున్నారు. దీనికి తోడు డిసెంబర్ 26 నుండి నాన్‌యూస్ పౌరులు (గ్రీన్ కార్డ్ హోల్డర్లతో సహా) అందరికీ సరిహద్దు పాయింట్ల వద్ద తప్పనిసరి బయోమెట్రిక్ తనిఖీలు అమల్లోకి వచ్చాయి. కొత్త నిబంధన ప్రకారం, అమెరికన్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సిబిపి) అధికారులు విమానాశ్రయాలు, సరిహద్దులు, సముద్ర మార్గాల ప్రవేశ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద నాన్‌యూఎస్ పౌరులందరి ఫోటోలు తీసుకుంటారు. 14 ఏళ్ల లోపు పిల్లల నుండి 79 ఏళ్లు పైబడిన వృద్ధుల వరకు, దేశంలోకి వచ్చేవారు లేదా బయలుదేరే వారందరికీ ఈ విధానం వర్తిస్తుంది. భద్రత, వీసా గడువుకు మించి నివాసం ఉండటం వంటి ఆందోళనలను పరిష్కరించడమే ఈ బయోమెట్రిక్ వ్యవస్థ లక్ష్యం అని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ (డిహెచ్ఎస్) తెలి పింది. గతంలో పైలట్ కార్యక్రమాలకు మాత్రమే పరిమితమైన నిష్క్రమణ బయోమెట్రిక్ సేకరణ ఇప్పుడు తప్పనిసరి చేసింది.



## మిలిటరీ శిక్షణలో చేరేందుకు సింగపూర్ వెళుతున్న లాలూ మనవడు

**పాట్నా, జనవరి 7:** బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ మనవడు ఆదిత్య సింగపూర్‌లో సైనిక శిక్షణకు వెళుతున్నాడు. రెండేళ్ల పాటు ఆయుధ శిక్షణతో పాటు యుద్ధ సన్నద్ధతకు సంబంధించిన ట్రైనింగ్ పొందనున్నాడు. ఈ విషయాన్ని ఆదిత్య తల్లి, లాలూ ప్రసాద్ యాదవ్ కూతురు రోహిణి ఆచార్య ఎక్స్‌లో వెల్లడించారు. రోహిణి ఆచార్య కుటుంబం సింగపూర్‌లో స్థిరపడిన విషయం తెలిసిందే. రోహిణితో పాటు ఆమె కుటుంబంలో అందరికీ భారత పౌరసత్వమే ఉంది. అయితే, వారంతా సింగపూర్ లో పర్మనెంట్ రెసిడెన్సీ స్టేటస్ పొందారు. సింగపూర్ చట్టాల ప్రకారం 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు రెండేళ్ల పాటు సైనిక శిక్షణ పొందాల్సి ఉంటుంది. సింగపూర్ పౌరులతో పాటు సింగపూర్ పర్మనెంట్ రెసిడెన్సీ పొందిన రెండో తరం పౌరులకు ఈ నిబంధన వర్తిస్తుంది. ఆదిత్యకు ఇటీవలే 18 సంవత్సరాలు నిండడంతో సైనిక శిక్షణకు హాజరవుతున్నాడు. రెండేళ్ల పాటు సాగే ఈ శిక్షణలో ఫిజికల్ ట్రైనింగ్ తో పాటు వివిధ ఆయుధాల వినియోగంపై ప్రాథమిక శిక్షణ అందిస్తారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న వారిని రిజర్వ్ దళాలుగా వ్యవహరిస్తారు. భవిష్యత్తులో యుద్ధం సంభవిస్తే ఈ రిజర్వ్ దళాల సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటుంది.

# అంబర్‌నాథ్ స్థానంకోసం ఒక్కటైన బిజెపి, కాంగ్రెస్



**అబర్‌నాథ్(మహారాష్ట్ర), జనవరి 7:** మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో విస్తుపోయే సమీకరణాలు నెలకొన్నాయి. అంబర్‌నాథ్ మున్సిపల్ మేయర్ ఎన్నిక కోసం కమలం, హస్తం ఒక్కటై డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేకు ఝలక్ ఇచ్చాయి. షిండే నేతృత్వంలోని శివసేనకు మేయర్ పదవి దక్కకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ సహకారం బీజేపీ తీసుకుంది. బీజేపీ, కాంగ్రెస్, ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) కలిసి అంబర్‌నాథ్ వికాస్ అఘాడి పేరుతో కొత్త కూటమిని ఏర్పాటు చేశాయి. ఈ కూటమి నుంచి బీజేపీ కౌన్సిలర్ తేజశ్రీ కరంజులే మేయర్‌గా ఎన్నికయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో సేన (షిండే వర్గం) అతిపెద్ద పార్టీగా అవతరించినా బీజేపీ రాజకీయ ఎత్తుగడతో అధికారం దక్కకుండా పోయింది. ఈ అనూహ్య పరిణామం మహారాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. బీజేపీ నుంచి 14 మంది, 12 మంది కాంగ్రెస్, నలుగురు ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం), ఒక స్వతంత్ర కౌన్సిలర్ కలిపి కొత్త కూటమి బలం 32కు చేరింది. దీంతో బీజేపీకి కౌన్సిల్‌లో స్పష్టమైన మెజారిటీ లభించింది. ఈ పొత్తును మహారాష్ట్ర కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు అంబర్‌నాథ్ బ్లాక్ చీఫ్ ప్రదీప్ పాటిల్‌తో పాటు, కాంగ్రెస్ తరఫున గెలిచిన కార్పొరేటర్లందరినీ పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇది పూర్తిగా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కాల్ అన్నారు. బీజేపీ సీనియర్ నేత, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ పొత్తు ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఎవరైనా స్థానిక నేత సొంతంగా అలాంటి నిర్ణయం తీసుకుంటే, అది క్రమశిక్షణకు విరుద్ధం. అలాంటి పొత్తు ఏర్పడితే, దానిని రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశాం అని ఆయన తెలిపారు. ఈ పరిణామాలపై షిండే సేన తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాన్ని బలంగా నిపించే బీజేపీ, ఆ పార్టీతో చేతులు కలపడం అనైతికమని మండిపడింది. బీజేపీ సిద్ధాంతాలకు విరుద్ధమైన, అనైతిక కూటమిగా శివసేన నాయకులు విమర్శించారు. అధికారం కోసం బీజేపీ తన సిద్ధాంతాలను పక్కన పెట్టిందని ఆరోపించారు. ఇది పూర్తిగా వెన్నుపోటు రాజకీయమేనని శివసేన ఎమ్మెల్యేబాలాజీ కినికార్ దుయ్యబట్టారు. స్థానిక బీజేపీ నేతలు మాత్రం అభివృద్ధి, సుపరిపాలన కోసమే ఈ పొత్తు పెట్టుకున్నామని సమర్థించుకోవడం గమనార్హం.



## సచిన్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ నిశ్చితార్థం

**ముంబయి, జనవరి 7:** భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ ఇంట్లో పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఆయన తనయుడు అర్జున్ టెండూల్కర్ వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. ముంబైకి చెందిన వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలైన సానియా చంధోక్ తో అర్జున్ ఎంగేజ్మెంట్ జరిగిన విషయం తెలిసిందే. తాజాగా వీరి పెళ్లి డేట్ ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మార్చిలోనే అర్జున్ సానియా వివాహం అంగరంగ వైభవంగా జరిపించేందుకు ఇరు కుటుంబ సభ్యులు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు టాక్. మార్చి 3, 4, 5 తేదీల్లో పెళ్లి వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకను అత్యంత సన్నిహితులు, బంధుమిత్రులు, కొద్దిమంది క్రికెటర్ల సమక్షంలో జరిపించేందుకు ఇరు కుటుంబాలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. టెండూల్కర్ కుటుంబానికి కాబోయే కోడలు సానియాది వ్యాపార నేపథ్యమున్న కుటుంబం. తను సచిన్ తనయ సారాకు మంచి స్నేహితురాలు కూడా.

## బిజెపి మహిళా కార్యకర్తపై పోలీసుల దాష్టీకం

**బెంగళూరు, జనవరి 7:** కర్ణాటకలోని హుబ్లీ నగరంలో దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. ఓటర్ల జాబితా సవరణ విషయంలో తలెత్తిన వివాదమే ఈ ఘటనకు దారితీసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబం ధించిన వీడియో బయటకు రావడంతో ఈ అమానుషం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే హుబ్లి కేశ్వాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బిజెపి కార్యకర్త సుజాత హుండి నివాసంలో ఉంటున్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్ర మంలో భాగంగా ఆమె ఓటర్ల మ్యాపింగ్ చేప ట్టారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ కార్పొరేట్ సువర్ణ కల్యకుంట్ల, సుజాతపై పోలీ సులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధా రంగా పోలీసులు సుజాతను అరెస్ట్ చేసేందుకు వెళ్లినప్పుడు ఈ ఘటన జరిగింది. మగ పోలీసులు తనపై దాడి చేసి, అసభ్య పద జాలంతో దూషిస్తూ, వివస్త్రను చేశారని బాధితురాలు ఆరోపిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలను పోలీసులు తోసిపుచ్చుతున్నారు.

సుజాత హుండి తనంతటతానే దుస్తులు విప్పుకుందని వారు చెబుతున్నారు. ఈ ఘటనపై రాష్ట్ర హోంమంత్రి చర్యలు తీసుకోవాలని, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళతామని బిజెపి నేతలు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసుల నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## రెండోదశ సర్‌లో 6.5కోట్ల ఓటర్ల తొలగింపు

**న్యూఢిల్లీ, జనవరి 7:** దేశంలోని తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలితప్రాంతాల్లో పూర్తిచేసిన ఓటర్ల ప్రత్యేక రివిజన్ ద్వారా మొత్తం 6.5కోట్లమంది ఓటర్లను తొలగించినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. రెండోదశ సర్‌ను గత అక్టోబరు 27వ తేదీ ప్రారంభించారు. మొత్తం 50.90 కోట్లమంది ఓటర్ల జాబితాలను పరిశీలించారు. 12రాష్ట్రాలు, తొమ్మిది కేంద్రపాలితప్రాంతాల్లో ఈ జాబితాలను పరిశీలించారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించిన తర్వాత మొత్తం ఓటర్లు 44.40 కోట్లకు చేరారు. ఎన్నికల అధికారుల వివరాలప్రకారం తొలగించిన పేర్లపరంగా ఎఎస్‌డి లేదా ఆబ్సెంట్, బదలీ, చనిపోవడం, డూప్లికేట్ ఓటర్ ఐడిలు కలిగి ఉన్నట్లు సర్వేలో గుర్తించారు. గ్రామీణ ప్రాంతాలకంటే పట్టణప్రాంతాల్లోనే ఈ లెక్కింపు పత్రాలు తక్కువ ఉన్నాయి. ముసాయిదా జాబితాలప్రకారం యుపిలో ముందురోజు జాబితానుప్రకటించారు. 12.55 కోట్లు ఓటర్లుండగా2.89 కోట్ల మందిని తొలగిం చినట్లు ప్రకటించింది. రెండోదశ సర్ అండమాన్‌నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, ఛత్తీస్‌ఘర్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, యుపి, పశ్చిమబెంగాల్‌లలో నిర్వహించారు. చివరిసారి ఓటర్ల ప్రత్యేకరివిజన రాష్ట్రాల్లో 2003ను ప్రాతిపదికగా తీసుకున్నారు. ఎక్కువ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌ను 2002నుంచి 2004మధ్య ఉన్నజాబితాలనే స్వీకరించారు. అక్రమవలసజీవులు ఎక్కువగా బంగ్లాదేశ్, మైన్మార్‌లనుంచి వస్తున్న వారిని కట్టడిచేసేందుకే ఈ సవరణ చేపట్టినట్లు ఈసీ చెపుతోంది.




## బంగ్లా అల్లరిమూకల దాడిలో మరో హిందువు మృతి

**ఢాకా,జనవరి 12:** బంగ్లాదేశ్ లో హిందూమైనార్టీలపై దాడులకు అంతూ పొంతూ లేకుండా ఉంది. కేర్‌టేకర్ యూనస్ ప్రభుత్వం కనుసన్నల్లోనే ఈ దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా అల్లరిమూకల దాడిలో మరో హిందువు మరణించాడు. స్థానికులు దాడికి ప్రయత్నిస్తుండగా పారిపోతూ ఒక కాలువలో దూకి, ప్రాణాలు కోల్పోయాడు. నౌగావ్ జిల్లాలోని, మొహదేవపూర్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. మృతుడిని 25 ఏళ్ల మిథున్ సర్కార్ గా గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం మిథున్ సర్కార్‌ను చోరీచేశాడనే నెపంతో స్థానికులు గుంపుగా వెంటాడి పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మిథున్ పారిపోతూ పక్కనే ఉన్న కాలువలో దూకి రక్షించుకోవాలనుకున్నాడు. కానీ, కాలువలో దూకి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతడి మృతదేహాన్ని ఫైర్ సిబ్బంది సహాయంతో బయటకు తీసి, పోస్టుమార్టమ్ నిమిత్తం తరలించారు. ఇటీవలి కాలంలో బంగ్లాలో హిందువులు సహా మైనారిటీలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. 2024 నుంచి ఈ దాడులు జరుగుతుండగా గత నెల నుంచి తీవ్రస్థాయికి చేరాయి. 2022 లెక్కల ప్రకారం బంగ్లాదేశ్ లో 13.1 మిలియన్ల హిందువులున్నారు. అంటే అక్కడి జనాభాలో 7.9 శాతం. మరో హిందూమహిళపై సామూహిక లైంగిక దాడిచేసి అనంతరం ఆమెను చెట్టుకు కట్టివేసి జుట్టుకత్తిరించి పైశాచికానందం పొందారు బంగ్లా ముస్లింఆందోళనకారులు. దీనితో అక్కడ హిందువులకు భద్రతకొరవడి. ఏరోజు ఏముప్పు వచ్చిపడుతుందోనని హిందూ మైనార్టీలు భయంతో జీవిస్తున్నారు.

## ఉస్మాన్ హాదీ హత్యకు సింగపూర్‌లో ప్రణాళిక

### ఛార్జిషీట్ దాఖలు చేసిన ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు



**ఢాకా, జనవరి 7:** రాజకీయ ప్రతీకారంతో విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ బిన్ హాదీని హత్య చేశారని, దానిని సింగపూర్‌లో ప్లాన్ చేశారని బంగ్లాదేశ్ పోలీసులు తాజాగా వెల్లడించారు. ఈ కేసులో 17 మందిని నిందితులుగా చేర్చుతూ ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. 'అవామీలీగ్‌తోపాటు దాని విద్యార్థి విభాగం ఛత్రా లీగ్‌పై ఉస్మాన్ హాదీ సోషల్ మీడి యా వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఛత్రా లీగ్‌తోపాటు దానితో సంబంధం ఉన్న ఇతర గ్రూప్‌ల సభ్యులకు ఆ వ్యాఖ్యలు ఆగ్రహాన్ని తెప్పించాయి. రాజకీయ ప్రతీకారం వల్లే ఈ హత్య జరిగిందని దర్యాప్తులో వెల్లడైంది' అని పోలీసులు వెల్లడించారు. మిర్‌పూర్ మాజీ కౌన్సిలర్ తైజుల్ ఇస్లాం చౌధురీ అలియాస్ బప్పి ఆదేశాల మేరకే హాదీని హత్య చేసినట్లు చెప్పారు. హత్య ప్రణాళిక కోసం జరిగిన సమావేశంలో తైజుల్‌తోపాటు మాజీ ఎంపి ఎలియాస్ మొల్లా, జహంగీర్ కబీర్ నాయక్, షూటర్ ఫైజల్ కరీం మసూద్ పాల్గొన్నారని పేర్కొన్నారు. మసూద్.. విద్యార్థి విభాగం మాజీ నాయ కుడు. కాల్పులు జరిపిన వారిలో ఫిలిప్ అనే వ్యక్తి కూడా ఉన్నాడని చెప్పారు. వీరిద్దరితో పాటు ప్రధాన నిందితుడు అలంగీర్ షేక్ పరారీలో ఉన్నారనన్నారు. కాగా.. చిన్నప్పటి నుంచే ఉద్యమ భావజాలం కలిగిన హాదీ (32), 2024 జూలైలో అవామీలీగ్ నేత, నాటి ప్రధాని షేక్‌హసీనాకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటులో కీలక పాత్ర పోషించాడు.

## హీరోయిన్ కోసం భార్యను చిత్రహింసలు పెట్టిన డైరెక్టర్: పూనమ్‌కౌర్

**ముంబయి, జనవరి 7:** టాలీవుడ్ నటి పూనమ్ కౌర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పూనమ్ మాట్లాడుతూ, టాలీవుడ్‌లోని ఓ ప్రముఖ డైరెక్టర్ ఓ హీరోయిన్ కోసం తన భార్యను తీవ్రంగా చిత్రహింసలకు గురి చేశాడని ఆరోపించింది. అతడు తన భార్యను దారుణంగా కొట్టడంతో ఆమె కోమాలోకి వెళ్లిపోయిందని, ఆసుపత్రిలో వారం రోజుల పాటు చికిత్స పొందాల్సి వచ్చిందని చెప్పింది. ఇలాంటి దారుణం జరిగినా ఆ భార్య ఎవరికీ చెప్పకుండా మౌనంగా ఉండిపోయిందని, అన్యాయం జరిగినా బయటకు రాలేదని పూనమ్ విచారం వ్యక్తం చేసింది. ఆ హీరోయిన్ సినిమా ఈవెంట్లకు కూడా హాజరవుతూ ఉండేదని, ఈ విషయం తెలిసినప్పుడు తాను చాలా షాక్ అయ్యానని, మనుషులు ఇలా కూడా ఉంటారా అనిపించిందని చెప్పింది. అయితే, పూనమ్ ఆ డైరెక్టర్ పేరును మాత్రం బహిరంగంగా చెప్పలేదు. హీరోయిన్ ఎవరన్నది కూడా రివీల్ చేయలేదు. దీంతో సోషల్ మీడియాలో ఈ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

# సంక్షిప్తంగా..

## వీధికుక్కలను షెల్టర్‌కు తరలించండి: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, జనవరి 7:** వీధి కుక్కల బెడదపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కుక్క కరిచే మూడ్‌లో ఉన్నప్పుడు దాని మనసును చదవలేరని, చికిత్స కంటే నివారణే ఉత్తమం అని ధర్మాసనం వ్యాఖ్యానిం చింది. గతేడాది నవంబర్ 7న సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్లలో కుక్క కాటులపై ఆందోళన వ్యక్తం చేసింది. ఆ ప్రాంతాల్లో కుక్కల బెడద లేకుండా చూడాలని ఆదేశించింది. స్టెరిలైజేషన్, టీకాల తర్వాత షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. తిరిగి పట్టుకున్న స్థలాల్లో విడిచి పెట్టొద్దని ముగ్గురు న్యాయమూర్తుల ప్రత్యేక ధర్మాసనం పేర్కొంది.

## భార్య కొడుతోందంటూ కన్నడ నటుడు పోలీసులకు ఫిర్యాదు



**బెంగళూరు, జనవరి 7:** కన్నడ చిత్రపరిశ్రమలో నటుడిగా, టివి సీరియళ్ల ద్వారా గుర్తింపు పొందిన ధను శ్‌రాజ్, తన భార్య అర్షితపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భార్య తనపై శారీరకంగా దాడి చేసిందని, వేధింపులకు గురిచేస్తోందని, ప్రాణహాని బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ బెంగళూరులోని గిరినగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ధనుశ్ తన ఫిర్యాదులో పేర్కొన్న వివరాలప్రకారం అర్షిత తనకు సరిగా చెప్పకుండా విదేశాలకు వెళ్లింది. ఈ విషయంపై తాను ప్రశ్నించినందుకు ఆమె తనపై దాడి చేసిందని తెలిపారు. అంతేకాకుండా రౌడీలను పంపి కొట్టిస్తానని, అవసరమైతే చంపేస్తానని కూడా బెదిరించినట్లు ఆయన ఆరోపించారు.

## పాకిస్థాన్‌లో ఏకమవుతున్న ఉగ్రసంస్థలు



**ఇస్లామాబాద్, జనవరి 7:** ఉగ్రవాద మద్దతు సంస్థలకు ఆశ్రయం కల్పించడంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన పాకిస్థాన్ తాజాగా ఉగ్ర ముఠా లష్కరే తయ్యిబా (ఎల్ఇటి), హమాస్ నేతల సమావేశానికి వేదికగా మారింది. ఇటీవల పాకిస్థాన్‌లోని గుజ్రాన్‌వాలాలో పాకిస్థాన్ మర్కజే ముస్లింలీగ్ (పిఎంఎంఎల్) నిర్వహించిన కార్యక్రమంలో హమాస్ సీనియర్ కమాండర్ నాజీ జహీర్ పాల్గొన్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. అతడు లష్కరే తయ్యిబా కమాండర్ రషీద్ అలీ సంధుతో భేటీ అయినట్లు తెలుస్తోంది. ఈ రెండు ఉగ్రవాద గ్రూపుల మధ్య సంబంధాన్ని మరింత పెంచుకోవడానికి ఈ సమావేశంలో చర్చలు జరిపినట్లు సమాచారం. వీరి సమావేశానికి సంబంధించిన విడియో సోషల్ మీడియాలో చక్కరు కొడుతోంది. కాగా ఈ కార్యక్రమంలో పాక్ ఆర్మీ అధికారులు కూడా పాల్గొనడం గమనార్హం.

## గ్రీన్‌లాండ్ స్వాధీనం..పరిశీలనలో సైనిక ఆప్షన్: వైట్‌హౌస్



**వాషింగ్టన్, జనవరి 7:** గ్రీన్‌లాండ్ అమెరికాలో భాగంగా మారాల్సిందేనని, అది తమ జాతీయ భద్రతకు అవసరమని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం పునరుద్ఘాటించింది. దానిపై నియంత్రణ సాధిం చేందుకు తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని, వాటిల్లో సైన్యాన్ని వాడే అంశం కూడా పరిశీలనలో ఉందని వైట్‌హౌస్ ప్రెస్‌సెక్రటరీ కరోలిన్ లీవిట్ పేర్కొన్నారు. గ్రీన్‌ల్యాండ్ వ్యూహాత్మకంగా కీలకమైందని, ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణఅవసరమని భావిస్తున్నారన్నారు. ఆ లక్ష్యం దిశగా ముందుకువెళ్ల డానికి అందుబాటులో ఉన్న అని మార్గాలను పరిశీలించాలని తన బృందానికి సూచించారని చెప్పారు.

## హిందువులు కానివారిపై ఆంక్షలు విధించాలి



**డెహ్రాడూన్, జనవరి 7:** హిందువులు కాని వ్యక్తులపై ఆంక్షలు విధించాలని విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) నాయకురాలు డిమాండ్ చేశారు. హిందువుల కాని వారు గంగా ఘాట్‌లలో ప్రవిత్ర స్నాన మాచరించడంపై నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో 2027లో అర్ధ కుంభమేళా జరుగనున్నది. ఈ నేపథ్యంలో వీహెచ్‌పీ నాయకురాలు సాధ్వి ప్రాచి మీడియాతో మాట్లాడుతూ కుంభమేళా ప్రాంతాన్ని అమృత క్షేత్రంగా ప్రకటించాలని, హిందువులు కాని వారి ప్రవేశంపై కఠినమైన ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కొంత మంది మహిళలు ఢిల్లీ నుంచి హరిద్వార్‌కు వచ్చి దురుద్దేశంతో పవిత్ర స్నానాలు చేశారని సాధ్వి ప్రాచి ఆరోపించారు. హిందువుల పవిత్ర స్థలాల్లో ఇలాంటి జిహాదీ కార్యకలాపాలు కుంభమేళా వంటి మతపరమైన సమ్మేళనాలకు ముప్పు కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన బాపట్ల జిల్లా పోలీసు అధికారులు

## సరైన ధ్రువపత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు సీజ్, 100 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

**బాపట్ల,జనవరి07,ప్రభాతవార్త:** గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడమే జిల్లాలో కార్డెన్ అండ్ సెర్చ్లు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు బుధవారం వేకువ జాము నుండి ఉదయం 9 గంటల వరకు బాపట్ల జిల్లా, చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్‌నగర్





న్యూ కాలనీ, మొగిలి రంగయ్య కాలనీ, ఆదినారాయణపురం ప్రాంతాల్లో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్లు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రధానంగా జిల్లాలో చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసే ఉద్దేశంతో, అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే నేరస్తులను గుర్తించేందుకు, నేరాల్లో ఉపయోగించిన వాహనాలను, దొంగిలించబడిన వాహనాలను గుర్తించేందుకు కార్డెన్ అండ్ సెర్చ్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచామన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, నాటు సారా తయారీ చేసినా, గంజాయి ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ తమ వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను అనుమానిత వాహనాలుగా పరిగణించి, వాటిని సీజ్ చేసి సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామన్నారు. యువత సరదా కోసం ఒక్కసారి గంజాయి వంటి మత్తు పదార్థాలు ఉపయోగించినా, వాటికి బానిసలుగా మారి ఆ ఊబిలో నుండి బయటకు రావడం కష్టతరమవుతుందన్నారు. ఉజ్వల భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు.యువత గంజాయి వంటి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా నాటు సారా తయారీ, విక్రయాలు, గంజాయి క్రయవిక్రయాలు, వినియోగం లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన యెడల వెంటనే సంబంధిత స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు లేదా డయల్ 112 నంబర్‌కు కాల్ చేసి ప్రజలు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్ ఆధ్వర్యంలో చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్‌నగర్ న్యూ కాలనీ, మొగిలి రంగయ్య కాలనీ, ఆదినారాయణపురం ప్రాంతాల్లో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో చీరాల 1 టౌన్, చీరాల 2 టౌన్, చీరాల రూరల్ సర్కిల్, ఇంకొల్లు సర్కిల్ సీఐలు ఎస్. సుబ్బారావు, బి. నాగభూషణం, పి. శేషగిరి, వై.వి. రమణయ్యలు, చీరాల 1 టౌన్, చీరాల 2 టౌన్, చీరాల రూరల్, ఇంకొల్లు, చిన్నగంజాం, కారంచేడు పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సీసీఎస్ పోలీస్ సిబ్బంది, చీరాల సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉదయం 5:00 గంటల నుండి 9:00 గంటల వరకు నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సరైన ధ్రువపత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలను, 2 ఆటోలను సీజ్ చేశారు. నాటు సారా తయారీకి భూమిలో గుంతలు తీసి దాచి ఉంచిన సుమారు 100 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి వెలికితీసి ధ్వంసం చేశారు.సమాజంలో గంజాయి, మాదక ద్రవ్యాలు, నాటు సారా వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, వాటి నిర్మూలనకు ప్రజలు సహకరించాలని చీరాల డిఎస్పీ తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.

# అక్రమంగా మట్టి తవ్వకాలు

## అధికారుల చర్యలు శూన్యం
## ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోని స్థానిక అధికారులు

**నగరం,జనవరి 7, ప్రభాతవార్త:** మండలంలో అక్రమంగా బుసక మట్టి తవ్వకాలు జరిగినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రేపల్లె అసెంబ్లీ ఇన్చార్జి దోవా రమేష్ రాంజీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరం మండలంలోని సిరిపుడి గ్రామంలో అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ మట్టిని తరలిస్తున్న క్రమంలో దళిత కాలనీకి సంబంధించి స్మశాన వాటిక వెళ్లే దారిలో కరెంట్ స్తంభాలు పడిపోవడం జరిగిందని కనీసం అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. పెదమట్లపూడి రెవెన్యూ ప్రాంత పరిధిలో గత సంవత్సర కాలం నాటి నుండి అక్రమంగా మైనింగ్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులకు జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా ప్రతినిధులు అనేకమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్థానికంగా నిరక్ష్యం వహిస్తున్నటువంటి రెవిన్యూ శాఖ సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. చుట్టూ పంట పొలాలను అక్రమంగా మట్టి తీసి వాటిని చెరువులుగా చేస్తున్నారని అక్కడ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట పండించే పొలాలను మట్టి తీయడానికి అనుమతులు ఎవరు ఇస్తున్నారు అని అక్కడ రైతులు ప్రశ్నిస్తున్నారు. ధనార్జన కోసం అక్రమ ఇసుక తవ్వకాలు జరిపి రైతులను కొల్లగొడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ బుసక మట్టి మాఫియాను అరికట్టాలని, దళిత స్మశాన వాటికకు వెళ్లే రహదారిలో విద్యుత్ స్తంభాలు కూలిపోవడం జరిగిందని విద్యుత్ అధికారులు సత్వరమే చర్యలు తీసుకోలని డిమాండ్ చేశారు.

# ఆర్థిక స్వావలంబన భవిష్యత్తుకు బలమైన పునాది టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ విద్య ప్రవళిక

**వట్టిచెరుకూరు రూరల్, జనవరి 7, ప్రభాతవార్త :** ఆర్థిక స్వావలంబన భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని చెన్నైకు చెందిన టాటా కన్సల్టెన్సీ



సర్వీసెస్ బిజినెస్ ప్రాసెస్ లీడ్ సిహెచ్. విద్య ప్రవళిక పేర్కొన్నారు. మండలంలోని వింజనంపాడు గ్రామం వద్దనున్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సిఎస్సి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ ఆధ్వర్యంలో ఎలైట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ బిజినెస్ ప్రాసెస్ లీడ్ కు చెందిన సిహెచ్.విద్యా ప్రవళిక హాజరై మాట్లాడుతూ..ఎలైట్ క్లబ్ అనేది విద్యార్థులను వివిధ కార్యకలాపాల్లో ఉత్సాహంగా పాల్గొనేలా ప్రోత్సహించి, విద్యార్థులలో కమ్యూనికేషన్ మరియు నాయకత్వ నైపుణ్యాలను మెరుగుపడే విధంగా సహాయపడుతుందని వివరించారు. అండర్ గ్రాడ్యుయేట్ చదువుతున్నంత మాత్రాన డబ్బు సంపాదించలేమని అనుకోవాల్సిన అవసరం లేదన్నారు. చదువుతో పాటు ఆదాయం పొందడం పూర్తిగా సాధ్యమేనని, ఇప్పటి కాలంలో అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. బ్యాంక్ బ్యాలెన్స్ వ్యక్తి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఆర్థిక స్వావలంబన భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. కాబట్టి విద్యార్థులు ఇప్పటినుంచే సంపాదనపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు, కార్యదర్శి కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె. హరిబాబు, సిఎస్సి ఏఐ విభాగాధిపతి డాక్టర్ జి.మురళి, ఎలైట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.నాగేంద్రం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రైతులకు శిక్షణ

వట్టిచెరుకూరు రూరల్, జనవరి 7, ప్రభాతవార్త : మండలంలోని సొపాడు గ్రామంలో రైతులు బుధవారం సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మ పీడీ జి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ సైంటిస్ట్ డాక్టర్ గంగాదేవి, గుంటూరు ఏడిఏ



ఎన్.మోహన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ.. రసాయనిక వ్యవసాయం వలన జరిగిన, జరుగుతున్న అనర్థాల గురించి బయటపడటానికి సేంద్రియ సాగు ఉత్తమమైన విధానమన్నారు. సేంద్రియ సాగు పద్ధతుల గురించి రైతులకు వివరిస్తున్న గాని సుభాష్ పాలేకర్ చెబుతున్న జీరో బడ్జెట్ న్యాచరల్ ఫార్మింగ్ పద్ధతి ఎక్కువమంది రైతు లోగిళ్ళకు చేరిందనుకోవచ్చు అన్నారు. శనగ లో వచ్చిన ఎండు తెగులు నివారించేందుకు ట్రైకోడెర్మా 2 కేజీలు, 90 కిలోల పశువుల ఎరువు కలిపి వాడితే ఎండు తెగులు తగ్గుతుందన్నారు. మొక్కజొన్నలో కత్తెరపురుగు మరియు కాండంతొలుచు పురుగులు మొక్కజొన్న నాటిన దగ్గర నుండి నష్టం కలుగజేస్తుంది. లద్దెపురుగు యొక్క మొదటి దశలు, ఆకు యొక్క పత్రహరితాన్ని గోకి తినడం వలన ఆకులు తెల్లబారినట్లుగా కనిపిస్తాయని, మొవ్వులోనికి ప్రవేశించి, ఆకులను కత్తిరించి తింటాయని వివరించారు. మొవ్వు విచ్చుకున్నప్పుడు రంధ్రాలు పెద్దవిగా వుంటే విండోపేన్స్ అంటారని చెప్పారు. ప్రత్యుత్పత్తి దశలో ఈ పురుగు కండెలోకి కూడా ప్రవేశించి గింజలను తిని నష్టం కలుగజేస్తుందని తెలిపారు.గ్రుడ్లు కనుక అధికంగా కనిపించినట్లయితే గ్రుడ్డు దశపై పనిచేసే 5శాతం వేపగింజల కషాయం పిచికారీ చేసుకోవాలని,తొలిదశ గొంగళి పురుగులను నివారించడానికి క్లోరిపైరిఫాస్ 500 మి.లీ. లేదా క్వినాల్ఫాస్ 400 మి.లీ. ఎకరానికి పిచికారీ చేసుకోవాలని సూచించారు.కత్తెర పురుగు ఉధృతి అధికంగా వుంటే ఇమామెక్టిన్ బెంజోయేట్ 5శాతం ఎస్.జి.80 గ్రా.ఎకరానికి లేదా స్పినోశాడ్ 45శాతం ఎస్సి 60 మి.లీ. పిచికారీ చేయాలన్నారు. పెద్దలార్వాలు కనిపించినట్లయితే విషపు ఎరలను మొవ్వులో వేసుకోవాలని, విషపు ఎరలను 10 కేజీల తవుడు, 2 కేజీల బెల్లం, 250 గ్రా.థయోడికార్బ్ లేదా 500 మి.లీ. క్లోరిపైరిఫాస్ ను కలిపి చిన్న ఉండలు చేసి మొవ్వులోపల పడేలా వేసుకోవాలని రైతులకు వివరించారు. అలాగే మొక్కజొన్న ఖరీఫ్ కాలంలో ఎక్కువగా మచ్చల/చారల కాండము తొలిచే పురుగు, రబీకాలంలో గులాబీ రంగు కాండం తొలిచే పురుగు ఆశించి నష్టం కలుగజేస్తాయని,దీని నివారణకు ఆజాడిరక్టిన్1500 పిపియం 1 లీటరు లేదా 5శాతం వేపగింజల కషాయం లేదా పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి, 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు తెలియచెప్పారు. 35 రోజుల పంట దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 4 కేజీలు మొక్క మొవ్వులో పడేలా వేయాలని, నీటి తడి ఉన్నప్పుడు గుళికలు వేసుకుంటే మంచి ఫలితం ఉంటుందన్నారు. మినుములలో టిబిజి 884, టిబిజిక 932, టిబిజి 129, టిబిజి 752, పు 39, వీబీన్ పది రకాల గురించి వివరించారు. కార్యక్రమంలో గుంటూరు ఏడిఏ ఎన్.మోహన్ రావు, వ్యవసాయధికారి చందవోలు సునీత, విఏఏ వైష్ణవి, న్యాచురల్ ఫార్మింగ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# పాడిపశువుల యాజమాన్యం పై శిక్షణ

**వట్టిచెరుకూరు రూరల్, జనవరి 7, ప్రభాతవార్త :** రైతులు పశుపోషణలో మెలకువలు పాటించాలని గుంటూరు డిటిసి డిఆర్సి సునీత పేర్కొన్నారు. మండల పరిధిలోని గారపాడులో బుధవారం పాడి పశువుల యాజమాన్యం, లింగ నిర్ధారిత వీర్యం ప్రాధాన్యతపై పశు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో గుంటూరు డిటిసి డిఆర్సి సునీత పాల్గొని మాట్లాడుతూ..పాడి పరిశ్రమను వాణిజ్యపరంగా చేయాలని, పశు రైతులను ప్రోత్సహించాలని వివరించారు. గ్రామస్థాయిలో పశు మిత్రుల సేవలను వినియోగించు కోవాలన్నారు. దూడల పోషణ జున్నుపాలు యొక్క ప్రాముఖ్యత, పాడి పశువుల యొక్క గృహ వసతి మరియు పునరుత్పత్తి యాజమాన్యం గురించి వివరించారు.



అప్పుడే పుట్టిన దూడలకు మొదటి అరగంటలో జున్నుపాలు తాగించాలని, తద్వారా దూడలలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. దూడలలో మరియు పాడి పశువులలో డీవార్మింగ్ మరియు టీకాల షెడ్యూల్, సీజనల్ వ్యాధులను నివారించడానికి అనుసరించాల్సిన నివారణ మరియు నియంత్రణ ప్రోటోకాల్ ను గురించి వివరించారు.పశువుల పెంపకంలో మెలకువలు పాటించడం ద్వారా అధిక పాల దిగుబడి సాధించవచ్చునని తెలియజేశారు. దూడ పుట్టిన 15 రోజుల నుండి క్రమం తప్పకుండా వైద్యుల సలహా మేరకు నట్టల నివారణ మందులు వాడడం, పశువు ఎద లక్షణాలను గమనించి సరైన సమయంలో ఇంజక్షన్లు వేయించాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన లింగ నిర్ధారిత వీర్యం (లిక్విడ్ ఎస్ సెవెన్) వినియోగించడం ద్వారా కేవలం ఆడదూడలు మాత్రమే పుట్టే అవకాశం ఉంటుందన్నారు. రైతులు ప్రధానమంత్రి కిసాన్ యోజన కార్యక్రమం ద్వారా అమలు చేస్తున్న మినీ గోకులం షెడ్డు, పశుగ్రాస సాగు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పెదనందిపాడు ఏడీ (ఏహెచ్) డాక్టర్ ఎస్.శైలజ, కాట్రపాడు, ముట్లూరు వివిఎస్ లు డాక్టర్ జి. భవ్యశాంతి, డాక్టర్ జి. శివకుమార్,చింతపల్లిపాడు వీఎల్ఓ బి.నాగేశ్వరరావు, ఏహెచ్ఏ భారత్, ఓఎస్ షబ్బు, టిడిపి సీనియర్ నేత తాటి వీరయ్య, తెలుగు రైతుసేన అధ్యక్షులు విజయ్ కుమార్, పశు పోషకులు, తదితరులు పాల్గొన్నారు.

# 12న వివేకానంద జయంతి

భట్టి ప్రోలు(రేపల్లె), జనవరి 7, ప్రభాతవార్త:ఈ నెల 12వ తేదీ వివేకానంద జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ బుధవారం తెలిపారు.భట్టిప్రోలు మండల సమరసత సేవా ఫౌండేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధనుర్మాస సందర్భంగా 14వ తేదీ తెల్లవారుజామున మేలు కొలుపు,నగర సంకీర్తన ముగింపు కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.వివేకానంద జయంతి కార్యక్రమాలు 12వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరుగుతాయని ఆయన తెలిపారు.హిందూ ధర్మ రక్షకు సంబంధించి 10వ తేదీ సత్సంగం ఉంటుందన్నారు. 15,29 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు.ప్రతి గ్రామంలో భారతమాత ధార్మిక సమితి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సత్ సనాతన హిందూ ధర్మ ప్రచారం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెల్లూరి శ్రీనివాసరావు, వి.కోటేశ్వర రావు,జంజనం హేమశంకరరావు, ఎం.రంగారావు, కె.బి.వెంకటరమణ,ఎం.శ్రీనివాసరావు,ఆర్.సత్యవాహనరావు,ఎం.తులసి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌విఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో రూపజ్ఞా 2026 నేషనల్ లెవెల్ ప్రోటోటైప్ ఛాలెంజ్

**గుంటూరు విద్య జనవరి 7 ప్రభాతవార్త :** గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారత్ అగ్రస్థానానికి చేరాలంటే విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, పరిశోధన మరియు ఆవిష్కరణల రంగంలో శక్తివంతమైన దేశంగా రూపొందేందుకు ప్రభుత్వ–ప్రైవేట్ రంగాల సమిష్టి సహకారం కీలకమని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు.స్థానిక చౌడవరం లోని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో "రూపజ్ఞా – 2026" జాతీయ స్థాయి ప్రోటోటైప్ ఛాలెంజ్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో దరఖాస్తులు రాగా, ప్రతిభ ఆధారంగా ఎంపికైన 46 టీమ్‌లకు చెందిన 180 మంది విద్యార్థులు తమ వినూత్న నమూనాలను ప్రదర్శించారు. మూడు విభాగాలుగా నిర్వహించిన ఈ పోటీల్లో బయోమెడికల్ విభాగంలో ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల , ఐటిటి (గ్రిగి) విభాగంలో అనురాగ్ యూనివర్సిటీ (హైదరాబాద్), అగ్రిటెక్ విభాగంలో క్విస్ ఇంజనీరింగ్ కాలేజీ (ఒంగోలు) ప్రథమ స్థానాలలో విజేతలుగా నిలిచి నగదు బహుమతులు, మెమెంటోలు మరియు సర్టిఫికెట్లు అందుకొన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన యువ ప్రతిభావంతుల ఆలోచనలతో రూపొందిన ఈ అద్భుత ఆవిష్కరణల ప్రదర్శనతో కళాశాల ఇంక్యూబేషన్ సెంటర్ ఒక సాంకేతిక విజ్ఞాన భాండాగారంగా మారింది.పరిశోధనలే ప్రగతి మార్గమని,"రూపజ్ఞా – 2026 ద్వారా యువ




మేధావుల సృజనాత్మక ఆలోచనలకు వేదికగా నిలిచి, టెక్నాలజీకి కొత్త దిశ చూపుతూ, శక్తివంతమైన టెక్‌భారత్ నిర్మాణానికి నూతన బాటలు వేసే దిశగా కళాశాల ముందుకు సాగుతోందని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు.ఈ పోటీల్లో ఉత్తమ ఆవిష్కరణలను ప్రదర్శించి ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలలో నిలిచిన విజేతలకు రూ.1 లక్ష వరకు నగదు బహుమతులు, మెమెంటోలు మరియు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా. కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాసరావు, డా.ఎమ్.వి.పి.చంద్రశేఖరరావు, డా.సజ్జా రాధిక, డా.శోభా, డా.ముద్దు ఆలపర్తి,వివిధ శాఖల విభాగాధిపతులు తదితరులు కలరు.

# భక్తిపారవశ్యాన్ని నింపుతున్న ధనుర్మాసోత్సవాలు

**పొన్నూరు, జనవరి 7,ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి భావనారాయణస్వామివారి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాలు భక్తుల్లో భక్తిపారవశ్యాన్ని నింపుతున్నాయి. ప్రతి నిత్యం వేకువ జామునుంచే విశేషార్చనలు నిర్వహిస్తున్నారు. భక్తులు కూడా వేకువ జామునే తలంటు స్నానాలు ఆచరించి దేవాలయానికి వచ్చి మొక్కులు తీర్చుకొంటున్నారు. శ్రీ గోదాదేవి అమ్మవారికి విశేషంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తిరుప్పావై పాశురాలు పఠిస్తున్నారు. బుధవారం 23వ రోజు పాశురాన్ని



పఠించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి, అయ్యవారి అలంకరణ భక్తుల్లో నూతనోత్సాహాన్ని నింపుతున్నాయి. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. అనంతరం శ్రీ గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలోకి వేంచేపు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. అర్చకస్వామి గోవర్ధనం రామకృష్ణ నేతృత్వతంలో గౌతమ్, తదితరులు పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు. ధర్మకర్తల మండలి సభ్యులు శిఖాకొల్లి గుర్నాధరావు, గుడివాడ పవన్ ల నేతృత్వంలో భక్తులు ఆకురాతి శ్రీనివాసరావు, ధరణికోట సాయికిరణ్ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని రద్దు చేయాలి

**గుంటూరు విద్య జనవరి 7 ప్రభాతవార్త:** ఎస్సి వర్గీకరణ పైన 2025 న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కు వ్యతిరేకం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్. చంద్రబాబు టీడీపీ. ఎన్డిఏ సర్కార్ చేసిన ఎస్సి వర్గీకరణ చట్టం ను తక్షణమే రద్దు చేయాలనీ దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు సుప్రీం కోర్టు అడ్వకేట్ వడ్లమూరి. కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు. ఆర్టికల్ 341 ని పార్లమెంట్ సవరించకుండా ఎస్సి వర్గీకరణ చేసుకొనే అధికారం లేనప్పటికీ ఉప వర్గీకరణ రాష్ట్రలు చేసుకొనే సమయం లో అమికబుల్ సర్వే చేయాలనీ ప్రస్తుత ఎస్సి. కుల.. ఉప కులాల జనాభా లెక్కలు.. వారి విద్యా. ఉద్యోగ. ఆర్థిక. రాజకీయ రంగాల్లో వెనుకబాటు తనం. ప్రాతినిధ్యం అవకాశాలను పరిగణలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు తమ జడ్జిమెంట్ లో స్పష్టంగా చెప్పిందన్నారు. 2011 జనాభా లెక్కలు ప్రకారం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సి వర్గీకరణ చేసి ఎస్సి



జాబితా లోని 58 కులాల బౌషత్ ను దెబ్బతీ సారని ఆందోళన వ్యక్తం చేసారు. సుప్రీం కోర్టు ఆదేశాలను సైతం దిక్కరించరాని కృష్ణ స్వరూప్ తెలిపారు. అక్రమంగా చేసిన ఎస్సి వర్గీకరణ చట్టం ను రద్దు చేయాలనీ సుప్రీం కోర్టు లో రివ్యూ పిటిషన్ హైదరాబాద్. అమరావతి రెండు హై కోర్టు ల్లో ను పెండింగ్ లో ఉందన్నారు.సుప్రీం కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా వర్గీకరణ చట్టం చేయడానికి బాధ్యులు ఐన రెండు రాష్ట్ర సర్కార్ సీఎం ల మీద కోర్టు దిక్కరణ క్రింద కేసులు నమోదు చేసి ప్రస్క్యూట్ చేయాలనీ డిమాండ్ చేసారు. రాజకీయ లబ్ది కోసం ఎస్సి కులాలను వర్గీకరణ చేసి 58 కులాల విద్య. ఉద్యోగ. ఉపాధి అవకాశాలు రాకుండా మనువాద దోపిడీ సర్కార్ లు కుట్ర చేసారని తెలిపారు. వర్గీకరణ ను రద్దు చేయాలనీ రెండు సర్కార్. లను డిమాండ్ చేస్తూ మార్చ్ 31 న చలో హైదరాబాద్. అమరావతి ల్లో సచివాలయం వద్ద నిరసన చే పడతామని తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమం నిర్వహణ కోసం ఈ నెలాఖరు లో వివిధ పక్షాలు తో ఐక్య కార్యచరణ సమావేశం నిర్వహిస్తామని కృష్ణ స్వరూప్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జె. ఎన్. రావు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లు నక్కా. దేవేందర్. పి. మోహన్ రావు. దళిత బహుజన పార్టీ నాయకులు చిప్పరి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# కోదండరామలయం గుడి గడప పై వీరాంజనేయు స్వామి ప్రతిమ

**పెదనందిపాడు జనవరి 7 (ప్రభాతవార్త)** గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం నాగులపాడు గ్రామం లోని శ్రీ శృంగేరి శారద పీఠ పాలిత శ్రీ కోదండరామలయంలో గత నెల 25వ తేదీ నుండి తృతీయ వార్షిక సప్తాహ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. 30వ తేదీ ముక్కోటి ఏకాదశి సందర్భంగా మధ్యాహ్నం వేళలో శ్రీ కోదండ రామ స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం ఆలయంలో వేసిన ధూపం లో ఏర్పడిన ప్రతిమ వీరాంజనేయ స్వామి వారి




ప్రతి బింబంగా ప్రకృతి నుండి ఏర్పడింది . మధ్యాహ్నం పూజలు చేసే సమయంలో ధూపం ఇచ్చే సమయం లో ధూపం లో వీరాంజనేయ స్వామి వారి రూపం ఆలయ ప్రధాన అర్చకులు వేప సత్య శ్రీకాంత్ శర్మ కు కనబడినది. ఈ ప్రతిమ శ్రీ కోదండ రామాలయ గర్భగుడి ప్రధాన ద్వారం గడపకు ఉన్న గ్రానైడ్ పై బంగారు రూపంలో కనబడుతుందని. గడప మీద ఉన్న స్వామివారి రూపం 3 అంగుళాల నుంచి ఈరోజుకు అడుగు సైజులో దర్శనమిస్తున్నారని అర్చక స్వామి తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటున్నారు.

# నేడు దివ్యాంగులు,వృద్ధుల వైద్య శిబిరం

**రేపల్లె, జనవరి 7, ప్రభాతవార్త:** పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు దివ్యాంగులు,వయోవృద్ధులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు,ఎంపిడిఓ రవిబాబు బుధవారం తెలిపారు.వయో వృద్ధులు,దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు,సహాయక పరికరాల పంపిణీకి సంబంధించి అర్హులను ఎంపిక చేస్తామని వారు పేర్కొన్నారు. ఒరిజనల్,జిరాక్స్‌లు కలిగిన సదరం వైద్య ధృవీకరణ పత్రం,ఆధార్ కార్డు,యూనిక్ డిజైబుల్ కార్డు,రేషన్ కార్డు,ఆదాయ ధృవీకరణ పత్రం,రెండు ఫోటోలతో,ఫోన్ నెంబరుతో వైద్య శిబిరానికి హాజరు కావాలని వారు కోరారు.

# ఘనంగా సాయిబాబా, దత్తాత్రేయునికి పూజలు

**భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 7, ప్రభాతవార్త:** భట్టిప్రోలులోని శ్రీ షిరిడీ సాయిబాబా,శ్రీ దత్తాత్రేయ దేవాలయాలలో 81 వార్షికోత్సవం, ధనుర్మాస జయంతి ఉత్సవాలను బుధవారం నిర్వహించారు.స్వామి వారికి సుప్రభాత సేవ,కాగడా హారతి,సుగంధ ద్రవ్యాలతో పంచామృతాలతో ఏకాదశ రుద్రాభిషేకం, పూజలు జరిగాయి.పూజా కార్యక్రమాలను ఆత్మూరి వాలేశ్వరరావు, భవానీ, తూనుగుంట్ల గంగాధరరావు,శ్రీవాణి దంపతులు నిర్వహించారు.స్వామి వారికి మధ్యాహ్న హారతినిచ్చారు.బ్రహ్మ విద్యా సాధన మండలి ఆధ్వర్యంలో నారాయణ



ఉపనిషత్తు,అమృతబిందోపనిషత్తు,గీతా పారాయణ తత్వం తదితర అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షుడు తమ్మన రమేష్‌బాబు,మెంటా సాంబశివరావు, బి.కిరణ్‌కుమార్,కె.రవికుమార్,బి.రమేష్‌బాబు పాల్గొన్నారు.

# ఎస్సీఎస్టీ కేసులో నిందితునికి జైలు శిక్ష

**రేపల్లె, జనవరి 7, ప్రభాతవార్త:** రేపల్లె ఆర్టీసీ డిపో మేనేజరు వై.అప్పాజీని దూషించిన నేరంపై నమోదైన ఎస్సీఎస్టీ కేసులో నిందితుడైన డ్రైవర్ కె.శ్రీనివాసరాజుకు సంవత్సరం జైలు శిక్ష,రూ.500 జరిమానా విధిస్తూ గుంటూరు ఎడిజె కోర్టు జడ్జి ఆర్.శరత్‌బాబు బుధవారం తీర్పు చెప్పారు.ఈ కేసుకు సంబంధించిన సంఘటన 2021 సంవత్సరం సెప్టెంబరు 8వ తేదీ జరిగింది.అప్పటి సిఐ వి.సూర్యనారాయణ కేసు నమోదు చేశారు.ప్రస్తుత రేపల్లె డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేసి ఛార్జి షీటు దాఖలు చేశారు.బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు డిఎస్పీ శ్రీనివాసరావు సూచనల ప్రకారం రేపల్లె సిఐ ఎ.మల్లికార్జునరావు సాక్షులకు సరైన తర్ఫీదునిచ్చి సకాలంలో న్యాయస్థానంలో హాజరుపరచి సాక్ష్యం చెప్పించారు.సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షేక్ మొబీనా బేగం ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

# ఆచార్య నాగార్జునుడి పరిశోధనలు మానవాళికి ఉపయోగపడాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి7, ప్రభాతవార్త:** ఆచార్య నాగార్జునుడి శాస్త్ర పరిశోధనలు లాభాల కోసం కాకుండా మానవాళి మనుగడకు, ప్రకృతి సమతుల్యతకు దోహదపడాలని ఏపి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి అన్నారు. ఏఎన్‌యు వేదికగా రసాయన శాస్త్ర విభాగం, సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్‌లు సంయుక్తంగా ఆచార్య నాగార్జునుడి ఆల్కెమికల్ వారసత్వం, సాంప్రదాయక, ఆధునిక దృక్పధాలు అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి సదస్సు కన్వీనర్ ఆచార్య డి.రామచంద్రన్ అధ్యక్షత వహించారు. విశిష్టఅతిధిగా పాల్గొన్న ఆచార్య మధుమూర్తి మాట్లాడుతూ ఆచార్య నాగార్జునుని పరిశోధనలు భారతీయ తత్త్వశాస్త్రం, బౌద్ధ దర్శనం, ప్రాచీన భారత శాస్త్రీయ ఆలోచనలకు ఒక సార్వకాలిక ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆల్కెమి అనేది కేవలం లోహాలను బంగారంగా మార్చే కళ మాత్రమే కాదన్నారు. అది శరీర, మనస్సు, పదార్థాల శుద్ధి, ఆరోగ్య పరిరక్షణ, దీర్ఘాయువు సాధన వంటి లక్ష్యాలతో కూడిన సమగ్ర విజ్ఞానం అన్నారు. యూజిసి జాయింట్ సెక్రటరీ డాక్టర్ మంత శ్రీనివాసు మాట్లాడుతూ ఆచార్య నాగార్జునుని జ్ఞాన శాస్త్రం నైతిక సమ్మేళనకు ఆధునిక ప్రతిరూపం అని పేర్కొన్నారు. మంగళయాతన్ యూనివర్సిటీ వీసి ఆచార్య కె.ఆర్.ఎస్.సాంబశివరావు కీలకోపన్యాసంలో మాట్లాడుతూ ఆచార్య నాగార్జునుని ఆల్కెమికల్ ఆలోచనలలో ప్రధానమైనది బాహ్య మార్పు కన్నా అంతర్గత పరివర్తన అనేది ప్రధానమైందిగా పేర్కొన్నారు. ఏఎన్‌యు ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ ప్రపంచ శాస్త్రీయ వేదికపై భారతీయ జ్ఞానవ్యవస్థకు ఉన్న ప్రాముఖ్యతను ఈ సదస్సు వెలికితీస్తుందన్నారు.

# వైద్య సేవల్లో భారత్‌కు ప్రముఖ స్థానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి7, ప్రభాతవార్త:** థర్డ్ వరల్డ్ కంట్రీస్ వవైద్య సేవల కోసం భారత్ వైపు చూస్తున్నారని ఏఎన్‌యు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్ అన్నారు. వైద్యరంగంలో క్వాలిటీ పితామహునిగా పేరుగాంచిన డాక్టర్ ఎవేడిస్ డోనాబేడియన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏఎన్‌యులోని ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం బుధవారం అంతర్జాతీయ హెల్త్‌కేర్ క్వాలిటీ ప్రొఫెషనల్స్ దినోత్సవం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురేష్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో నాణ్యమైన వైద్య సేవలు అందించే వైద్యరంగ నిష్ణాతులు ఉన్నారని పేర్కొన్నారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న గుంటూరు ఎస్టర్ రమేష్ హాస్పటల్ క్వాలిటీ మేనేజర్ డాక్టర్ షైనీ కొండమూడి మాట్లాడుతూ రోగులకు సంతృప్తికరమైన వైద్య సేవలు అందించేందుకు క్వాలిటీ ప్రొఫెషనల్స్ అవసరత, వారి పాత్ర చాలా కీలకంగా ఉందన్నారు. నేడు




సమకాలీన వైద్యరంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళకు క్వాలిటీ సమాధానం ఇవ్వగలరని పేర్కొన్నారు. ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి ఆచార్య బట్టు నాగరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థుల్లో, సమాజంలో అవగాహన కలిగించడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.శ్రీనివాసరావు, డాక్టర్ జి.డేవిడ్‌రాజు, డాక్టర్ సాధిక్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ చుండి ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారం : తహశీల్దార్

**తెనాలి టౌన్ జనవరి 7 (ప్రభాతవార్త):** భూ సమస్యల పరిష్కారానికి రీసర్వే దోహద పడుతుందని తెనాలి మండల తహసీల్దార్ కెవి.గోపాలకృష్ణ తెలిపారు. బుధవారం రూరల్



మండల గ్రామమైన కొలకలూరు లో పర్యటించిన ఆయన క్కడ జరుగుతున్న రీ సర్వే ను పరిశీలించి స్థానిక రైతులతో మాట్లాడారు. రీ సర్వే తో అపరిష్కృతంగా ఉన్న భూసమస్యలను పరిష్కరించు కోవచ్చునని, ఈ సర్వేను సమర్ధవంతంగా, ఎంతో పారదర్శకంగా అమలు చేస్తున్నామని, కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అంతేకాకుండా రీ సర్వే ను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, ముందుగా గ్రామంలోని రైతులకు నోటీసులు ఇచ్చి వారి సమక్షంలోనే భూముల సర్వే జరుపుతున్నామని, ఒకవేళ రైతులు అందుబాటు లో లేకుంటే వీడియో కాల్ ద్వారా వివరాలు తెలుసుకోవడం, సమాచారం ఇవ్వటం జరుగుతుందన్నారు. ఎవరికైనా విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు ఉన్నా సరిగ్గా కొలతలు వేయలేదని భావించిన మరోసారి సర్వే చేయాలని కోరిన, తిరిగి దరఖాస్తు చేసుకోవాలని రైతులకు తహసీల్దార్ సూచించారు.

# దాడి కేసులో నిందితుల అరెస్టు

**తెనాలిటౌన్, జనవరి7, (ప్రభాతవార్త):** యజమాని ఉద్యోగం నుండి తొలగించటానికి కారణమ య్యాడన్న అనుమానంతో, సొంత మేనమామ పైనే దాడికి పాల్పడిన నిందితుడు అతనికి సహకరించిన మిగతా వారిని అరెస్టు చేసిన తెనాలి రూరల్ పోలీసులు. వివరాల్లోకి వెళితే, జనవరి 4వతేదీ రాత్రి సుమారు 9 గంటల సమయంలో బుర్రిపాలెం రోడ్ లోగల చౌడంబ దాల్ మిల్ నందు పనిచేసుకునే మిషన్ ఆపరేటర్ సత్యనారాయణ పై దాడి చేసిన కేసులో ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరచగా, తెనాలి మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించి రేపల్లె సబ్ జైలుకు పంపించారు. ఈ కేసులో సత్యనారాయణ పై దాడి చేసిన అతని సొంత మేనల్లులు మణికంత, సాయికృష్ణ మరియు సత్యనారాయణ సొంత బావ అయిన మురళి అదేవిధంగా మణికంత స్నేహితులు పట్టణానికి చెందిన నాగబాబు, రాజు మొత్తం ఐదు మందిని హత్యాయత్నం కేసు కింద



ది జనవరి 6వతేదీ మధ్యాహ్నం మూడు గంటల సమయంలో బుర్రిపాలెం రోడ్ లో గల, ఏఎస్ఎన్ కాలేజీ గ్రౌండ్ నందు అరెస్టు చేసినట్లు, ఇంకా ఈ కేసులో మరి కొంతమందిని అరెస్టు చేయవలసిఉందని, త్వరలోనే వారిని కూడా పట్టుకుంటామని రూరల్ ఎస్సై ఆనంద్ తెలిపారు.

# గంజాయి నిర్మూలనలో భాగంగా పోలీసుల విస్తృత తనిఖీలు

**తెనాలి మున్సిపాలిటీ జనవరి7(ప్రభాతవార్త):** గంజాయి నిర్మూలనలో భాగంగా పట్టణ పోలీసులు స్థానిక చంద్రబాబు నాయుడు



కాలనీలో బుధవారం ఉదయం నుండి విస్తృత తనిఖీలు నిర్వహించారు. తెనాలి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి బి జనార్ధన రావు నేతృత్వంలో పట్టణంలో పరిధిలోని నలుగురు సీఐలు తమ సిబ్బందితో, బృందాలుగా విడిపోయి జరిపిన విస్తృత తనిఖీల్లో భాగంగా పలువురు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. డ్రోన్ కెమెరాతో నిఘా పెట్టి సరైన పత్రాలు లేని నలభై ద్విచక్ర వాహనాలను, నాలుగు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్థానిక ప్రజలకు గంజాయి వినియోగం పై అవగాహన కల్పించి ఎవరైనా గంజాయి కలిగి ఉన్న లేదా గంజాయి సేవిస్తున్న, తమకు సమాచారం ఇవ్వాలని, వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని, గంజాయి రహిత పట్టణంగా తెనాలిని తీర్చిదిద్దటానికి మీ వంతు సహకారం అందించాలని సూచించారు. అనంతరం గంజాయికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న సంకల్పం కార్యక్రమంలో భాగంగా, గంజాయి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో, సర్కిల్ ఇన్స్పెక్టర్లు మల్లికార్జునరావు, రాములు నాయక్, సాంబశివరావు, నాయబ్ రసూల్, పలువురు ఎస్సైలు, పెద్దఎత్తున పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మోతాదుకు మించి ఎరువులు వాడోద్దు

## మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి

కొల్లిపర, జనవరి 7 ప్రభాతవార్త: మోతాదుకు మించి ఎరువులు వాడకంతో తాత్కాలికంగా లాభం కనిపించిన ధీర్ఘకాలంలో పంటల పడుతుందన్నారు. అధిక మొత్తంలో ఎరువులతో భవిష్యత్తులో పంటలు సరిగ్గా పండవని తెలియజేసారు. లాభదాయకమైన సూక్ష్మజీవులు




ఉత్పాదక తగ్గిపోతుందని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దావులూరులో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అవసరమైన మేరకు ఎరువులను వాడి భూములను కాపాడుకోవాలన్నారు. ఇటీవల నిర్వహించిన మట్టి నమూనా పరీక్షలలో భూమిలో సేంద్రియ గర్భశాతం 1 శాతం నుండి 3 శాతానికి తగ్గిపోవటం ఆందోళనకరమైన అంశం అని తెలియజేసారు. యూరియా వినియోగం దుష్ఫలితమేనని ఇదే పరిస్థితి కొనసాగితే భూసారం తగ్గిపోయి భూమి గట్టి నశించి రైతులకు ఖర్చు పెరుగుతుంద న్నారు. రబీ సీజన్‌లో ఈ పంట నమోదు చేయటం జరుగుతుందని రైతులందరూ తమ యొక్క ఆర్ఎస్కేలలో ఈ పంటను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పంట నమోదు చేయించుకోవటం వలన ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలకు అర్హత ఉంటుందన్నారు. ప్రభుత్వానికి ధాన్యం అమ్మాలన్నా.. ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం అందాలన్నా... క్రాప్ ఇన్స్యూరెన్స్ వర్తింవంచా లన్నా ఈ పంట నమోదు చేయించుకుని ఉండాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు రబి పంటను ఈ క్రాప్ చేయించుకోవాలి

**కొల్లూరు, జనవరి 6 (ప్రభాతవార్త) :** ప్రతి రైతు రబీ పంటను ఈ క్రాప్ చేయించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ.లక్ష్మీ అన్నారు. బుధవారం కొల్లూరు మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కొల్లూరు మండలం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కొల్లూరులోని రైతు సేవ కేంద్రం నందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ.లక్ష్మి మాట్లాడుతూ నేలను సారవంతంగా ఉంచాలి అంటే యూరియా, రసాయన ఎరువులను తక్కువగా వాడి నేల భూసారాన్ని కాపాడుకోవాలని రైతులకు తెలియజేశారు. డాక్టర్ కె.అచ్యుతరాజు డాట్ సెంటర్ శాస్త్రవేత్త మాట్లాడుతూ మొక్కజొన్న, జొన్న పంటలలో సస్యరక్షణ చర్యలు మరియు విత్తనశుద్ధి, విత్తన రకాన్ని ఏ విధంగా ఎంచుకోవాలో రైతులకు వివరించారు. అదే విధంగా ప్రతి ఒక్క రైతు యూరియా వాడకాన్ని తప్పించుకోవాలని మోతాదుకు మించి యూరియా వాడరాదని దానితోపాటు ఇతర రసాయన ఎరువులను కూడా అధికంగా వాడరాదని శాస్త్రవేత్తలు సూచించిన మోతాదుకు మాత్రమే వాడాలని రైతులకు సూచించారు. భూసారాన్ని తప్పనిసరిగా పెంచుకోవాలని ప్రతి ఒక్కరూ పశువుల ఎరువు మరియు పచ్చిరొట్ట



పైరులను తప్పనిసరిగా వేసుకుని భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ విస్తరణాధికారి, ఎంపీఈవోలు, విఎఎలు, విహెచ్ఈలు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లిపర శ్రీజనార్ధనస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు


**కొల్లిపర, జనవరి 7 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస మహోత్సవాలు



భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు.. పరాశరం దీపక్ ఆద్వర్యంలో స్వామివారికి తులసీదళాలలో పూజలు చేసి వివిధ అభిషేకాలు నిర్వహించటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. మహిళలు అమ్మవారికి పసుపు కుంకుమలతో పూజలు చేసి తమ భక్తిభావాన్ని చాటుకున్నారు.

# ధాన్యం కొనుగోళ్ల సమస్యలు తీర్చిన తహశీల్దార్

**తెనాలి టౌన్ జనవరి7(ప్రభాతవార్త):** ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా, గ్రామంలో తలెత్తిన సమస్యలను పరిష్కరించినందుకు తెనాలి మండల తాసిల్దార్ కెవి. గోపాలకృష్ణను కొలకలూరు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం



తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కె వి గోపాలకృష్ణను కొలకలూరు గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిసి తమ అభినందనలు తెలియజేశారు. గత వర్షాల సమయంలో ధాన్యం గురించి అర్ధరాత్రి సమయంలో మిల్లర్లతో మాట్లాడి రైతుల నుండి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి భారీ వర్షాల సమయంలో రైతులకు అండగా నిలబడిన సందర్భాన్ని గుర్తుచేసుకొని వారు భావోద్వేగానికి గురయ్యారు. తాసిల్దార్ సరైన సమయానికి స్పందించి, మిల్లర్లతో మాట్లాడటం వలన రైతులు ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం అమ్మకాలు చేశారని, ఈ సందర్భంగా తాసిల్దార్ కెవి. గోపాలకృష్ణకు తమ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా మన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయాన్ని రీమోడల్ చేసిన సందర్భ ముగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి ప్రశంసలు అందుకోవటంపై వారు హర్షం వ్యక్తం చేశారు.

# సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

**రేపల్లె, జనవరి 7, ప్రభాతవార్త:** రబీ పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని రేపల్లె మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్‌బాబు అన్నారు. బుధవారం



రేపల్లె రూరల్ మండలంలోని కామరాజుగడ్డ, చాట్రగడ్డ గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో ఎటువంటి తెగుళ్ళు ఆశించకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని ఆయన సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాల ద్వారా రైతులలో అవగాహన పెరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌ను అరికట్టాలి

**రేపల్లె, జనవరి 7, ప్రభాతవార్త:** రేపల్లె నియోజకవర్గంలోని నగరం మండలం పరిధిలో గల సిరిపూడి గ్రామంలో ప్రభుత్వ అధికారుల అను మతి లేకుండా అక్రమంగా మైనింగ్ మట్టిని తరలిస్తున్న నేపథ్యంలో



దళిత కాలనీ స్మశానికి వెళ్ళే దారిలోని విద్యుత్ స్తంభాలు కూలిపోతున్నాయని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రేపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి దోవా రమేష్ రాంజీ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పెదమట్లపూడి రెవెన్యూ ప్రాంతం పరిధిలో 16 నెలలు కాలంగా అక్రమ మైనింగ్ జరుగుతున్నా అనేక ఫిర్యాదులు పంపినప్పటికీ బాపట్ల జిల్లాస్థాయి అధికారులు నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్న రెవెన్యూ శాఖ సిబ్బందిపై చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. మట్టి మాఫియాను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రెవెన్యూ, విద్యుత్ శాఖల చట్టాలపై మట్టి మాఫియాపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని దోవా రాంజీ కోరారు.

# 22నుంచి విజ్ఞాన్స్‌లో ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్-2026

## -ప్రత్యేకాకర్షణగా సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్-2026

**పొన్నూరు, జనవరి 7, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ, హైదరాబాదులోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 24 వరకు ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమ్మిట్-2026ను నిర్వహిస్తున్నట్లు



వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా సమ్మిట్‌కు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. అదేవిధంగా అమరావతిలోని సైన్స్ సిటీ ఆఫ్ ఏపి ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్-2026ను కూడా మూడు రోజులపాటు ఇదే సమ్మిట్‌లో భాగంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో కాలేజి స్థాయి విద్యార్థులకు కెమికల్ రాకెట్రీ, స్కూల్ స్థాయి విద్యార్థులకు హైడ్రో రాకెట్రీ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఏపి స్పేస్ టెక్ సమ్మిట్‌ను లివరేజింగ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ వికసిత్ భారత్-2047 అనే ఇతి వృత్తంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అంతరిక్ష సాంకేతిక రంగంలో పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమ-అకాడమీ కలయికలను ప్రోత్సహించడం లక్ష్యంగా సమ్మిట్ కోసం విశాలమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. భారత అంతరిక్ష కార్యక్రమం 1960లో ప్రారంభమై, దేశ అభివృద్ధికి అంతరిక్ష సాంకేతికతను వినియోగించడం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని గుర్తు చేశారు. అదే దిశగా రాష్ట్రంలో అంతరిక్ష రంగ అభివృద్ధి ద్వారా సువర్ణ ఆ ంధ్రప్రదేశ్ వికసిత్ భారత్-2047 లక్ష్యాల సాధనకు అవసరమైన నైపుణ్యాలు నవీన ఆవిష్కరణలు పరిశోధనలను ప్రోత్సహించడం సమ్మిట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ ్బంది, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయండి

## -మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి

పొన్నూరు, జనవరి 7, ప్రభాతవార్త: నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తనను కలిసిన పొన్నూరు నాయకులకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చెప్పినట్లు ఆ పార్టీ వాణిజ్యవిభాగం మాజీ అధ్యక్షుడు షేక్ షఫాయితుల్లా చెప్పారు. షేక్ షఫాయితుల్లా వైకాపాలో గతంలో వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారు. పార్టీలో యాక్టివ్‌గా ఉండాలనే ఉద్దేశంతో మాజీ సీఎం జగన్ నాయకులను పిలిపించి మాట్లాడుతున్నారు. పార్టీలో యాక్టివ్‌గా ఉండాలని షఫాయితుల్లాకు సూచించారు. నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులను, నాయకులు, కార్యకర్తల మనోభావాలను అడిగి తెలుసుకొన్నారు. పార్టీలో క్రియాశీలకంగా ఉండి అధికార పక్షం చేస్తున్న తప్పిదాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. షఫాయితుల్లాతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు జగన్‌ను కలిశారు.



# విద్యార్థులకు వార్షిక ఆర్ట్, క్రాఫ్ట్, లిటరేచర్ పోటీలు

**గుంటూరు విద్య జనవరి 7 ప్రభాతవార్త:** వార్షిక ఆర్ట్, క్రాఫ్ట్, లిటరేచర్ కాంపిటీషన్ అయిన స్లాష్ 2025 పోటీలకు దేశవ్యాప్తంగా 995 పైగా పాఠశాలల నుంచి విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. యాక్సిస్ బ్యాంక్ బ్రాండ్ సిద్ధాంతమైన - దిల్ సే ఓపెన్ స్ఫూర్తితో, తమలోని సృజనాత్మకతను వెలికితీసేలా విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఈ ఏడాది "డ్రీమ్స్ అనే



థీమ్‌పై నిర్వహించిన పోటీల్లో 2.66 లక్షల మంది పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. దక్షిణాది రీజియన్‌లో హైదరాబాద్, బెంగళూరు, గుంటూరు, బాగల్‌కోట్, విశాఖపట్నం, కడప, నెల్లూరు తదితర నగరాల్లో 308 పాఠశాలలవ్యాప్తంగా నిర్వాహకులు ఈ పోటీలను నిర్వహించింది. వీటిల్లో 1.01 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారు. 710 ఏళ్ల వయస్సు వారు "ఎ డే ఇన్ మై డ్రీమ్ లైఫ్ పేరిట, 1114 ఏళ్ల వారు "ది ఫ్యూచర్ యాజ్ ఐ డ్రీమ్ ఇట్ పేరిట రెండు థీమ్‌ల కింద ఎంట్రీలను సమర్పించారు. ఈ థీమ్‌కి అనుగుణంగా తమ ఆకాంక్షలకు రూపునివ్వడంలో పిల్లలకు తోడ్పడేలా యాక్సిస్ బ్యాంక్ ప్రత్యేకంగా "ఏఐ డ్రీమ్ జెనరేటర్ పేరిట ఒక ఇంటరాక్టివ్ డిజిటల్ టూల్‌ని రూపొందించింది. ఎగిరే కార్లు, మాట్లాడే జంతువుల నుంచి చందమామ మీద నగరాలను నిర్మించడం వరకు పిల్లలు తమ డ్రీమ్స్‌ని ఎంటర్ చేసి, ఫేవరెట్ మాధ్యమాన్ని, అంటే – ఆర్ట్, క్రాఫ్ట్ లేదా లిటరేచర్ ఎంచుకుని, తమ ఊహలకు ఒక రూపమిచ్చి, ఆస్వాదించేందుకు ఇది తోడ్పడుతుంది. ఈ పోటీల్లో ఆరుగురు నేషనల్ విన్నర్లు, ఆరుగురు నేషనల్ రన్నర్సప్ ఉంటారు. వీరికి వరుసగా తలో రూ. 1 లక్ష మరియు రూ. 50,000 బహుమతి ఉంటుంది. అలాగే వారు దుబాయ్‌లోని తాష్కీల్‌లో జరిగే ప్రత్యేక ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వర్క్‌షాప్‌కి హాజరయ్యేందుకు కూడా అవకాశం లభిస్తుంది. విజేతల ఆర్ట్‌వర్క్‌లు బెంగళూరులోని మ్యూజియం ఆఫ్ ఆర్ట్ అండ్ ఫొటోగ్రఫీ లో ప్రదర్శించబడతాయి. అంతేగాకుండా టాప్ 400 క్వాలిఫయర్లకు ఇక్సిగో మరియు అమెరికన్ టూరిస్టర్‌లాంటి భాగస్వామ్య బ్రాండ్స్ నుంచి ఆకర్షణీయమైన బహుమతులు మరియు ఓచర్లు లభిస్తాయి.

# ఘనంగా ఫీడ్ ద హంగర్

**పొన్నూరు, జనవరి 7, ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ ప్రవేశపెట్టిన వారం రోజుల కార్యక్రమం




ఫీడ్ ద హంగర్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అనాధలకు, వృద్ధులకు, అభ్యాగతులకు ఆహార పొట్లాలను అందిస్తూ ఆకలి తీరుస్తున్నారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలోని అమ ఆశ్రమంలోని వృద్ధులకు భోజన ఏర్పాట్లు చేశారు. భవన నిర్మాణం కోసం తమ వంతుగా రూ.10వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీరాణి, రీజినల్ ఛైర్మన్ పరాశరం రంగవల్లి, కార్యదర్శి పి.మోహనలక్ష్మి, కోశాధికారి నిర్మలాదేవి, సభ్యులు జి.కృష్ణకుమారి, జి. శోభాకలూష, టి.శ్రీలక్ష్మి, కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అమేజాన్ పే ఫిక్స్‌డ్ డిపాజిట్ల ప్రారంభోత్సవం

**విజయవాడ, జనవరి 7, ప్రభాతవార్త :** అమెజాన్ పే దేశవ్యాప్తంగా లక్షలాది కస్టమర్లకు ఫిక్స్ డ్ డిపాజిట్ ఆప్షన్స్ ను అందిస్తున్నామని అమేజాన్ పే ప్రతినిథులు తెలిపారు. వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా, శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్, అయిదు బ్యాంకులుశివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సర్వోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్, స్లైస్, ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ద్వారా రూ.1,000 నుండి ప్రారంభించి ఫిక్స్ డ్ డిపాజిట్లు ప్రారంభించవచ్చన్నారు. ప్రతి సంవత్సరం 8 వరకు వడ్డీ రేట్లు, సీనియర్ సిటిజన్స్‌కు, మహిళాపెట్టుబడిదారులకు 0.5 వడ్డీ రేటు అదనంగా ఇస్తాయన్నారు.

# వివిఐటి విశ్వవిద్యాలయానికి ప్రతిష్టాత్మక " సిమెన్స్ ఈడిఏ సెంటర్ "


**గుంటూరు విద్య జనవరి 7 ప్రభాతవార్త:** విద్యాలయాలలో అత్యాధునిక రీసెర్చ్ మరియు ఆవిష్కరణల రూపకల్పనతోపాటు పరిశ్రమలతో అనుసంధానం చేయడానికి సిమెన్స్ సంస్థ ఏర్పాటు చేసిన "సిమెన్స్



ఎలక్ట్రానిక్ డిజైన్ ఆటోమిషన్ సెంటర్ " ( సిమెన్స్ ఈడిఏ సెంటర్) ఏర్పాటుకు వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీ ఎంపికైనట్లు వివిఐటియూ ప్రోఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. యూనివర్శిటీలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం సిమెన్స్ అకడమిక్ పార్టనర్ గ్రాంట్ కు సమర్పించిన విద్యార్థుల ప్రాజెక్ట్ సమూనాలు, అధ్యాపకుల పరిశోధనల ఆధారంగా ఈ కేంద్రం ఎంపిక కాబడిందని తెలిపారు. ఈ సెంటర్ ఏర్పాటుకు మూడు సంవత్సలకుగాను కోటిన్నర విలువచేసే ఐసి డిజైన్ అండ్ వెరిఫికేషన్, ఎంబెడెడ్ సిస్టమ్స్ మరియు పిసిబి డిజైన్స్ అనుబంధ ఈడిఏ సాధనాలను సిమెన్స్ సంస్థ అందించినట్లు వివరించారు. ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ ఇంజనీరింగ్ మరియు డిజిటల్ తయారీ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులకు ఈ సెంటర్ ద్వారా అత్యాధునిక సాంకేతిక పరిశోధన మరియు ప్రాజెక్ట్ లను రూపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. విఎల్ఎస్ఐ డిజైన్, ఆటోమేషన్ రంగాలలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఈడిఏ సెంటర్ ఉపయోగపడుతుదనీ తద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం ఈ.సి.ఈ విభాగాధిపతి, ఈడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా౹౹ ఎమ్.వై. భానుమూర్తి, సైట్ అడ్మినిస్ట్రేటర్ డా++ ఎస్.కె, ఇనావుల్ హక్ లను వివిఐటియూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ ,వైస్ ఛాన్సలర్ ప్రో++కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డా౹౹ వై. మల్లికార్జునరెడ్డి. అకడమిక్ డీన్ డా++ కె. గిరిబాబు అభినందించారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి ముత్యం

**గుంటూరు విద్య జనవరి 7 ప్రభాతవార్త :** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ఏసీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, వైసిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి పోలే ముత్యం, న్యూజిలాండ్ నుండి వచ్చిన తన తనయుడు విన్సన్ వినూత్ దేవ్ తో కలిసి మర్యాద పూర్వకంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. జగన్మోహన్ రెడ్డికి పుష్పగుత్యాన్ని అందించి శాలువాను కప్పి మర్యాద పూర్వక నమస్కారాలు చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి వినూత్ దేవ్ ను అభినందించారు. పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకు వెళ్లవలసిందిగా డాక్టర్ పోలే ముత్యం కి సూచించారు. క్రిస్టియన్ మైనారిటీ ప్రజలలో మరింత చైతన్యం తీసుకురావాలని, పార్టీ పరంగా దళిత క్రైస్తవులను కూడా మరింత బలోపేదిశగా నడిపించాలని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి సూచించారు. క్రైస్తవ మైనార్టీల సామాజిక సాంఘిక అభివృద్ధికి పార్టీ పరంగా వచ్చే ప్రతి సందేశాన్ని తూచా తప్పకుండా ఆయా వర్గాల ప్రజల్లోకి తీసుకువెళతానని పోలేముత్యం ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వకంగా తెలియజేశారు.



# ట్రెండ్స్ సంక్రాంతి స్పెషల్ ప్రచారం

**విజయవాడ, జనవరి 7, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ ఆనందాన్ని జరుపుకోవడానికి రూ.3,499 షాపింగ్ చేస్తే అద్భుత బహుమతులందిస్తామని, రిలయన్స్ ట్రెండ్స్ ప్రతినిథులు సంక్రాంతి స్పెషల్"ను ప్రారంభించినట్లు ప్రకటించారు. ప్రాంతీయ అభిరుచులు, పండుగ సంప్రదాయాలతో ట్రెండ్స్ స్టోర్లు ఆధునిక వాతావరణం, విస్తృత శ్రేణి అధికనాణ్యత ఫ్యాషన్ వస్తువులతో శక్తివంతమైన షాపింగ్ అనుభవాన్ని మొత్తం కుటుంబానికి ఇష్టమైన వన్‌స్టాప్ ఫ్యాషన్ గమ్యస్థానంగా మారుతుందన్నారు.

# వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సులు

**విజయవాడ, జనవరి 7, ప్రభాతవార్త :** వైబ్రెంట్ గుజరాత్ కార్యక్రమం విజయంతో, గుజరాత్ ప్రభుత్వం ఈనెల 11 నుండి 12 వరకు నిర్వహించే ప్రతిష్టాత్మక వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సులకు ఆతిథ్య వేదికగా మార్వాడి విశ్వవిద్యాలయం వుంటుందని ఆసంస్థ ట్రస్టీ ధ్రువ్ మార్వాడీ తెలిపారు. సౌరాష్ట్రతో పాటు గుజరాత్ రాష్ట్రాన్ని విద్యా రంగంలో ప్రపంచ స్థాయిలో నిలిపే లక్ష్యంతోగుజరాత్ ప్రభుత్వ విద్యా విభాగానికి రూ. 1,000 కోట్ల పెట్టుబడికి సంబంధించిన ఎంఓయు ప్రతిపాదన సమర్పించామన్నారు.

08-01pg10 12 VJA_08-01pg10.qxd 07/Jan/26 9:52 PM Page 1



# అగ్రస్థానానికి తమిళనాడు డ్రాగన్స్

## సూర్మా హాకీ క్లబ్ ఓడించి



**న్యూఢిల్లీ:** పురుషుల హాకీఇండియా లీగ్(హెచ్ఐఎల్)2025లో సూర్మా హాకీ క్లబ్‌ను 3-2 తేడాతో ఓడించి తమిళనాడు డ్రాగన్స్ పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. డ్రాగన్స్ తరఫున సెల్వరాజ్ కనగరాజ్ (28వ నిముషంలో), ఉత్తమ్ సింగ్ (30), బ్లేక్ గోవర్స్ (47) గోల్స్ చేయగా, మణీందర్ సింగ్ (45), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (58) సూర్మా క్లబ్‌ను చివరి క్షణాల వరకు పోటీలో నిలిపారు. సూర్మా గోల్‌తో మ్యాచ్‌ను ప్రారంభించినా తొలి నిమిషంలోనే గోల్ కీపర్ విన్సెంట్ వనాష్ 12వ నిమిషంలో డ్రాగన్స్ జట్టుకు తొలి పెనాల్టీ కార్నర్ సంపాదించాడు. రెండవ క్వార్టర్‌లో తీవ్రత పెరిగి సాండర్ కౌఫ్‌మన్ ప్రదర్శనతో డ్రాగన్స్ మరో పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. 28వ నిమిషంలో సెల్వరాజ్ కనగరాజ్ చందన్ యాదవ్ ఇచ్చిన పాస్‌ను క్లీన్‌గా ముగించడంతో పురోగతి సాధ్యమైంది. 30వ నిమిషంలో ఉత్తమ్ సింగ్ రివర్స్ హిట్‌తో ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. మూడవ క్వార్టర్‌లో సూర్మా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ 36వ నిమిషంలో ఫెనాల్టీ కార్నర్‌ను గెలుచుకున్నా దాన్ని గోల్‌గా మార్చడంలో విఫలమయ్యాడు. మణీందర్ సింగ్ కేవలం ఒక సెకను మిగిలి ఉండగానే గోల్ చేసి లోటును 2-1కి తగ్గించాడు. డ్రాగన్స్ బ్లేక్ గోవర్స్ 47వ నిమిషంలో ఆటను ముగించి స్కోరును 3-1గా మార్చాడు. చివరికి 58వ నిమిషంలో డ్రాగ్‌ఫ్లిక్‌తో గోల్‌గా మార్చడంతో డ్రాగన్స్ స్కోరు 3-2తో ముగిసింది. దీంతో 5 పాయింట్లతో పురుషుల హీరో హాకీ ఇండియా లీగ్ పట్టికలో అగ్రస్థానానికి డ్రాగన్స్ చేరుకుంది.




# బ్రిటిష్ ఓపెన్‌లో.. అనాహత్‌కు రజతం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బ్రిటిష్ జూనియర్ అండర్19 ఓపెన్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన టాప్ సీడ్, వర్ధమాన టీనేజర్ అనాహత్ సింగ్ రజత పతకాన్ని గెలుచుకుంది. బర్మింగ్‌హామ్‌లో ఈ టోర్నమెంట్లో అనాహత్ రన్నరప్‌గా నిలిచింది. టోర్నమెంట్ ఫేవరెట్ అయిన సింగ్, ఫైనల్లో ఫ్రాన్స్‌కు చెందిన లారెన్ బాల్టయన్ చేతిలో 9-11, 11-7, 3-11, 9-11 తేడాతో ఓడిపోయింది. పోటీలో అగ్రస్థానంలో ఉన్న అథ్లెట్ అనాహత్ 2026 బ్రిటిష్ జూనియర్ ఓపెన్‌లో మొదటి రౌండ్ బై పొందిన తర్వాత రెండవ రౌండ్‌లో హాంకాంగ్‌కు చెందిన వింగ్ కై గ్లాడిస్ హోపై 11-0, 11-3, 11-0 తేడాతో వరుస గేమ్‌లతో తన ప్రచారాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత ఆమె రౌండ్ ఆఫ్ 16లో ఇద్దరు ఈజిప్షియన్లు మలక్ ఎల్మరాఘీని 11-1, 11-3, 11-3 తేడాతో ఓడించి, క్వార్టర్ ఫైనల్స్‌లో బార్బ సమేహ్‌ను 11-4, 10-12, 11-9, 11-3 తేడాతో ఓడించింది. సెమీఫైనల్లో మరో ఈజిప్షియన్ క్రీడాకారిణిపై 11-8, 11-7, 11-9 తేడాతో మలికా ఎల్ కరాక్సీని వరుస గేమ్‌లలో ఓడించింది. ఇక ఫైనల్లో ఈ ఓటమి కారణంగా బ్రిటిష్ జూనియర్ ఓపెన్‌లో నాల్గవ టైటిల్ కోసం అనాహత్ అన్వేషణ నిలిచిపోయింది. ఆమె గత సంవత్సరం అండర్17 బాలికల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. గతంలో 2023లో అండర్15 బాలికల సింగిల్స్ ఛాంపియన్‌గా, 2019లో అండర్11 బాలికల సింగిల్స్ ఛాంపియన్‌గా కూడా నిలిచింది.



# మలేసియా ఓపెన్‌లో రెండో రౌండ్‌లోకి సింధు, సాత్విక్

**న్యూఢిల్లీ:** మలేషియా ఓపెన్‌లో భారత షట్లర్లు పివి సింధు తోపాటు, డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించగా, ట్రీసా-గాయత్రి జంట నిష్క్రమించింది. ఈ ఏడాది తొలి టోర్నమెంట్ అయిన మలేషియా ఓపెన్‌లో బుధవారం జరిగిన తొలి రౌండ్‌లో భారత స్టార్ స్టార్ సింధు వరుస గేమ్‌ల విజయాన్ని నమోదు చేసి శుభారంభం చేసింది. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత అయిన ఆమె 51 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో చైనీస్ తైపీకి చెందిన సుంగ్ షువోయున్‌ను 21-13, 22-20 తేడాతో ఓడించింది. ఈ టోర్నీలో సింధు పేలవమైన ఆరంభంతో మొదటి గేమ్‌లో 5 పాయింట్లు వెనుకబడి ఉంది. కానీ తర్వాత ఆమె వరుసగా 10 పాయింట్లు గెలుచుకుని ఆటను ముగించింది. పురుషుల డబుల్స్‌లో రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-శెట్టి చిరాగ్ కూడా చైనీస్ తైపీ జంట లీ జెహుయ్-యాంగ్ పోహ్సువాన్‌పై 21-13, 21-15 తేడాతో వరుస గేమ్‌లతో గెలుపొందారు.

లీయాన్‌పై భారత ద్వయం సాధించిన ఆరో విజయం ఇది. ఇక భారత మహిళల డబుల్స్ జోడీ ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ 32వ రౌండ్‌లో ఇండోనేషియా జంట చేతిలో 9-21, 23-21, 19-21 తేడాతో మూడు గేమ్‌ల్లో ఓటమి ఎదుర్కొన్నారు. అలాగే భారత మిక్స్‌డ్ డబుల్స్ జంట ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. 56 నిమిషాల పాటు జరిగిన 32 రౌండ్ల పోరులో అమెరికా ద్వయం ప్రెస్లీ స్మిత్-జెన్నీ గై 21-15, 18-21, 21-15 తేడాతో భారత జంటను ఓడించారు.

# వన్డేల్లో డేంజరస్ ప్లేయర్లు




**న్యూఢిల్లీ:** ప్రపంచంలో వన్డే ఫార్మాట్ ఎప్పుడూ రికార్డులకు నిలయం. ఇందులో ప్రతిరోజూ పెద్ద రికార్డులు నమోదవుతున్నాయి. ఎంతో మంది గొప్ప ఆటగాళ్లు తమ బ్యాటింగ్‌తో ప్రపంచాన్ని అలరించినా నిలకడగా పరుగులు చేస్తూ 11 వేల పరుగుల మార్కును వేగంగా చేరుకోవడం కొందరికి మాత్రమే సాధ్యమైంది. ఈ జాబితాలో భారతఆటగాళ్ల హవా ఎక్కువగా కనిపిస్తోంది. భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ నుంచి క్రికెట్ దేవుడు సచిన్‌టెండూల్కర్ వరకు, ఈ మైలురాయిని అతి తక్కువఇన్నింగ్స్‌ల్లో అందుకున్నారు. టీమిండియా రన్‌మెషిన్ విరాట్ కోహ్లీ ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. కోహ్లీ కేవలం 222 ఇన్నింగ్స్‌ల్లోనే 11 వేల పరుగుల మైలురాయిని దాటాడు. 2019 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌తో హై వోల్టేజ్ మ్యాచ్‌లో ఈ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. వన్డేల్లో అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన ఆటగాడిగా కోహ్లీ రికార్డు ఇప్పటికీ పదిలంగా ఉంది. అలాగే టీమిండియా మాజీ కెప్టెన్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. 261 ఇన్నింగ్స్‌ల్లో 11 వేల పరుగుల మార్కును చేరుకున్నాడు. 2025లో దుబాయ్‌లోబంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ ఈ ఘనతను సాధించాడు. ఓపెనర్‌గా మారిన తర్వాత రోహిత్ గణాంకాలు అద్భుతంగా మెరుగుపడ్డాయి. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ మూడో స్థానంలో ఉన్నాడు. సచిన్ 276 ఇన్నింగ్స్‌ల్లో 11 వేల పరుగులను పూర్తి చేశాడు. 2002లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆయన ఈ మైలురాయిని అందుకున్నాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఇప్పటికీ సచిన్ పేరిటనే ఉండటం విశేషం. ఇక ఆస్ట్రేలియా విజయవంతమైన కెప్టెన్ రికీ పాంటింగ్ నాలుగో స్థానంలో నిలిచాడు. పాంటింగ్ 286 ఇన్నింగ్స్‌ల్లో 11 వేల పరుగుల మార్కును దాటాడు. 2008లో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆయన ఈ ఘనత సాధించాడు. ఆస్ట్రేలియా తరఫున వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు కూడా ఆయనే. భారత మాజీ కెప్టెన్ దాదా సౌరవ్ గంగూలీ ఐదో స్థానంలో ఉన్నాడు. గంగూలీ 288 ఇన్నింగ్స్‌ల్లో 11వేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. తన అద్భుతమైన ఆఫ్‌సైడ్ డ్రైవ్‌లతో గాడ్‌ఆఫ్ ఆఫ్‌సైడ్ అనిపేరు తెచ్చుకున్న గంగూలీ, వన్డేల్లో భారత్ తరఫున అత్యంత వేగంగా పరుగులు చేసిన ఆటగాళ్లలో ఒకరిగా నిలిచాడు.




# యాషెస్ టెస్ట్‌లో ఓటమి అంచున ఆస్ట్రేలియా

## 119 రన్స్ ఆధిక్యంలో ఇంగ్లండ్

**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్ 2025-26లో భాగంగా ఆఖరి టెస్ట్‌లోనూ ఇంగ్లండ్ ఓటమి దిశగా సాగుతోంది. 184 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ నాలుగో రోజు బుధవారం ఆట ముగిసే సమయానికి 75 ఓవర్లలో 8 వికెట్లకు 302 పరుగులు చేసింది. దీంతో 119 పరుగుల తేడాతో ఓటమికి దగ్గరలో ఉంది. క్రీజులో జాకోబ్ బెతెల్(232 బంతుల్లో 15 ఫోర్లతో 142 నాటౌట్)తో పాటు, మాథ్యూ పాట్స్(0 బ్యాటింగ్) ఉన్నారు. జోరూట్(6), విల్ జాక్స్(0), బెన్ స్టోక్స్(1), జాక్ క్రాలీ(1) తీవ్రంగా నిరాశపర్చగా, బెన్ డకెట్(42), హ్యారీ బ్రూక్(42) పర్వాలేదనిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో బ్యూ వెబ్‌స్టర్(3/51) 3 వికెట్లు, స్కాట్ బోలాండ్(2/34) 2 వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్, మైకేల్ నెసర్ తలో వికెట్ తీసారు. ప్రస్తుతం ఇంగ్లండ్ 119 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. 518/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ 133.5 ఓవర్లలో 567 పరుగులకు ఆలౌటైంది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్(166 బంతుల్లో 24 ఫోర్లు, సిక్స్‌తో 163), కెప్టెన్ స్టీవ్ స్మిత్(220 బంతుల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 138 నాటౌట్) భారీ శతకాలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/130), జోష్ టంగ్(3/97), మూడు వికెట్లు తీయగా, బెన్ స్టోక్స్(2/95) రెండు వికెట్లు పడగొట్టాడు. విల్ జాక్స్, జాకోబ్ బెతెల్ తలో వికెట్ తీసారు. ఆఖరి రోజు ఇంగ్లండ్‌ను త్వరగా ఆలౌట్ చేస్తే ఆస్ట్రేలియాకు విజయం దక్కుతుంది. ఈ మ్యాచ్‌లో గట్టెక్కాలంటే ఇంగ్లండ్ ఆఖరి రోజంతా బ్యాటింగ్ చేయాలి. ఇది అసాధ్యం.

# భారత్ ఆర్థికవృద్ధి 7.4%

## కేంద్ర అర్థగణాంకశాఖ అంచనా



**న్యూఢిల్లీ, జనవరి 7:** భారత్ ఆర్థికవ్యవస్థ ఈ ఆర్థికసంవత్సరం ముగిసేనాటికి 7.4శాతం వృద్ధిచెందుతుందని కేంద్ర అర్థగణాంకశాఖ ముందస్తు అంచనాలనుప్రకటించింది. 2026 మార్చినాటికి భారత్ ఆర్థిక వృద్ధి 7.4శాతంగా ఉంటుందని వెల్లడించింది. ప్రభుత్వం అంతకుముందు అంచనాలు 6.3 నుంచి 6.8శాతం కంటే పెరుగుతుందని వెల్లడించింది. మారుతున్న గణాంకాల వృద్ధి ఆధారంగా అర్థగణాంకశాఖ జిడిపి వివరాలను మార్పులుచేసింది. 2025లో భారత్ ఆర్థిక వ్యవస్థ 6.5శాతం వృద్ధినమోదుచేసిందని తెలిపింది. అలాగే 2023-24లో 8.2శాతం వృద్ధి నమోదుచేసిందన్నారు. సేవలరంగంలోవృద్ధి 9.9శాతంగా ఉందని తెలిపిన అర్థగణాంకశాఖ ఆర్థికసేవలు, రియల్ఎస్టేట్, వృత్తిపరమైన సేవలు, ప్రభుత్వపాలన యంత్రాంగంలో గణనీయమైన వృద్ధినమోదయినట్లు చెపుతోంది. వాణిజ్యం, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ అండ్ సర్వీసెస్ సంబంధిత రంగాల్లో వృద్ధి 7.5శాతంగా ఉందని అధికారికంగా వెల్లడించింది. తయారీరంగం, నిర్మాణరంగాల వృద్ధి ఏడుశాతంగా ఉందని, వ్యవసాయరంగంలో వృద్ధిరేటు 3.1శాతంగా ఉన్నట్లు కేంద్ర మంత్రిత్వశాఖప్రకటించింది. ఇక వాస్తవరూపంలో ప్రైవేటు తుది వినియోగ వ్యయం కూడా ఏడుశాతం వృద్ధినమోదుచేసిందని, ఆదాయపు పన్ను మినహాయింపుల రూపంలోను, జిఎస్టీ రేట్ కట్స్ రూపంలోను కొంతమేర వృద్ధి నమోదయిందన్నారు. ఇక మూలధన వ్యయంపరంగా 7.8శాతం వ1ద్ధిఉందని, స్థిరమైన ధరలవద్ద వ్యయాలు కూడా పెరుగుతున్నందున ఆర్థికవృద్ధికూడా పెరుగుతుందని అంచనావేస్తోంది. జులై సెప్టెంబరు రెండోత్రైమాసికంలో జిడిపి 8.2శాతానికి నమోదయింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 5.6శాతంమాత్రమే ఉన్న సంగతి తెలిసిందే. ఇక సెకండరీ, టెరిటరీ రంగాలు పరంగాచూస్తే 8.1శాతం, 9.2శాతంగా ఉంది. జిడిపి వ1ద్ధిరెండోత్రైమాసికంలో 8శాతానికి మించి ఉంటుందని అధికారయంత్రాంగం చెపుతోంది. తయారీ రంగం ఎన్నడూలేనివిధంగా 9.1శాతం వ1ద్ధినినమోదుచేస్తే నిర్మాణరంగం 7.2శాతం వృద్ధితో ఉంది. ఆర్థికరంగం, రియల్ఎస్టేట్, వృత్తిపరమైన సేవలు టెరిటరీ సెక్టార్‌లో రెండంకెల వృద్ధిని నమోదుచేసాయి. 10.2శాతంగా ఉంది. వ్యవసాయరంగంలో 3.5శాతం విద్యుత్, గ్యాస్‌మంచినీటిసరఫరా, ఇతర యుటిలిటీ సేవల్లో 4.4శాతం వృద్ధినమోదయిందని అర్థగణాంకశాఖ వెల్లడించింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అంచనాలప్రకారం చూస్తే ఆరుశాతం వ1ద్ధిరేటుతో ఉంటుదని తెలుస్తోంది. అమెరికా ఆంక్షలు ఉన్నప్పటికీ కూడా కొంతమేర వాణిజ్యరంగం ఒడిదొడుకులు ఎదుర్కొన్నా ఆర్థికవృద్ధి ఆగదని అంచనావేసింది.

# మూడోరోజు సెన్సెక్స్, నిఫ్టీలకు తప్పని నష్టాలు!



**ముంబయి, జనవరి 7:** దేశీయ స్టాక్ సూచీలు వరుసగా మూడోరోజు కూడా నష్టాల్లోనే ముగిసాయి. భారీస్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడులు పెరిగాయి. నిఫ్టీ సూచీ 26,150 దిగువన ముగిసింది. గ్లోబల్‌మార్కెట్ ధోరణులు మిశ్రమంగా కనిపించడం, భౌగోళిక ఉద్రిక్తతలు, వెనిజులా పరిస్థితులు మార్కెట్లపై ప్రభావంచూపించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 120.20 పాయింట్లు ఒఊణించ 84,961.14 పాయింట్లవద్ద ముగిస్తే నిఫ్టీ 50 సూచీ 37.95 పాయింట్లు క్షీణించి 26,140.75 వద్ద నిలిచింది. వరుసగా మూడు ట్రేడింగ్‌లలో సెన్సెక్స్ 0.93శాతం, నిఫ్టీ 0.71శాతం క్షీణించాయి. మారుతిసుజుకి ఇండియా 2.81శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.24శాతం, బజాజ్‌ఫైనాన్స్ 0.78శాతం చొప్పున ముగిసాయి.

ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.47శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.12శాతంచొప్పున పెరిగాయి. మార్కెట్‌లపరంగా బిఎస్ఇలో 2104 షేర్లుపెరిగితే 2068 షేర్లు క్షీణించగా 179 షేర్లు స్థిరంగా మార్పులులేకుండా కొనసాగాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 89.8750వద్ద నిలిచింది. అంతకుముందురోజు 90.18 వద్ద ముగిస్తే మరికొంత క్షీణించింది. ఎంసిఎక్స్‌లోపసిడి ఫ్యూచర్లు ఫిబ్రవరి నెలనాటికి ధరలు రూ.1.38,222 వద్ద ముగిసాయి. కమోడిటీల మార్కెట్‌లోబెంట్‌ముడిచమురు మార్చినెల సెటిల్‌మెంట్ జరిగింది 54 సెంట్లు క్షీణించి బ్యారెల్‌కు 60.16 డాలర్లుగా కొనసాగింది. మారుతి సుజుకి, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్, హిందుస్తాన్ యునీలివర్, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్ వంటి సంస్థలు నష్టపోగా టైటాన్, హెచ్ సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, సన్ ఫార్మా వంటి సంస్థలు లాభాలు చవిచూశాయి. అలాగే ఇండియన్ హోటల్స్ 1.36శ్రాతం దిగజారింది. మీషో కూడా దిగువస్థాయిలోనే ఐదుశాతం క్షీణించి 173.20 వద్ద ముగిసింది. సిఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ 2.31శాతంగా పెరిగింది. పనోరమ స్టూడియోస్ ఇంటర్నేషనల్‌కూడా 3.52శాతంపెరిగింది.

ఇన్ఫోఎడ్జ్ ఇండియా 1.95శాతంపెరిగింది. త్రైమాసిక ఫలితాలు పటిష్టం కావడమే ఇందుకు కారణం. కళ్యాణ్‌జ్యూయెలర్స్ 4.03శాతం పెరిగింది. పిటిసి ఇండస్ట్రీస్ 0.85శాతం పడిపోయింది. టాటాపవర్‌కంపెనీ 1.40శాతం జూబిలియంట్ ఫుడ్‌వర్క్స 1.70శాతంచొప్పున క్షీణించాయి. ఇక ఐఆర్‌బి ఇన్‌ఫ్రా డెలవపర్స్ 1.15శాతం పెరిగాయి.

## జొమాటో మాతృసంస్థ ఎటర్నల్‌కు

# రూ.3.70 కోట్ల జిఎస్టీనోటీసులు

**ముంబయి, జనవరి 7:** జొమాటో, బ్లింకిట్ మాతృసంస్థ ఎటర్నల్‌కు 3.70 కోట్ల జీఎస్టీ నోటీసులు వచ్చాయి. ఏప్రిల్ 2019 నుంచి 2020 మార్చినెలలమధ్యకాలంలో జీఎస్టీ ఎగవేసిందని, అసలు వడ్డీ, జరిమానాతో కలిపి మొత్తం రూ.3.69,80,242 రూపాయలు చెల్లించాలని నోటీసులు జారీచేసింది. పశ్చిమబెంగాల్‌లోని స్టేట్‌ట్యాక్స్ అప్పీల్స్ విభాగం అదనపు




కమిషనర్ ఈ ఉత్తర్వులు జారీచేసారు. డిమాండ్ ఆర్డర్ వచ్చిందని,అ యితే కొంత మొత్తం మాత్రమే చెల్లించాల్సి ఉందని, దీనిపై వడ్డీ, జరిమానాలు విధించారని ఎటర్నల్ స్టాక్ ఎక్స్ఛేంజిలకు నివేదికి ఇచ్చింది. ఈ జరిమానా ఉత్తర్వులపై తాము తగిన అప్పీలేట్ అథారిటీలో పిటిషన్ వేసి సవాల్ చేస్తామని ఎటర్నల్ చెపుతోంది. అసలు జీఎస్టీ 1,92,43,792 రూపాయలు కాగా వడ్డీ 1,58,12,070 రూపాయలు, జరిమానాగా 19,24,380 రూపాయలు చెల్లించాలని జీఎస్టీ విభాగం నోటీసుల్లో పేర్కొంది.

## అమెరికాకు 50 మిలియన్ బ్యారెళ్ల

# వెనిజులా చమురు

## రవాణా చేయాలని ట్రంప్ తక్షణ ఆదేశాలు

**వాషింగ్టన్, జనవరి 7:** వెనిజులాపై సైనిక చర్య అనంతరం ఇపుడు పూర్తి అమెరికా పాలనలో ఉన్న ఆదేశంనుంచి తమకు 30 నుంచి 50 మిలియన్ బ్యారెళ్ల అత్యున్నత నాణ్యతకలిగిన ముడిచమురు వస్తుందని, మార్కెట్‌ధరలకే లభిస్తుందని అద్యక్షుడు ట్రంప్ తెలిపారు. తన సోషల్‌మీడియా



ట్రూత్‌లోపోస్టుచేసిన ట్రంప్ అమెరికాకు వెనిజులా చమురు ఇస్తుందని ఈ విక్రయంద్వారా వచ్చే నిధులు తన అధీనంలోనే ఉంటాయని, ఈ మొత్తం వెనిజులా ప్రజల లబ్ధికోసం అమెరికాప్రయోజనాలకు అనుగుణంగా వ్యయంచేస్తామని తెలిపారు. వెనిజులా ఈ చమురును మార్కెట్‌ధరలకే తమకు విక్రయిస్తుందని, సొమ్ములు మాత్రం నా కంట్రోల్‌లోనే ఉంటాయని ట్రంప్ వెల్లడించారు. ఈ నిధులు వెనిజులా, అమెరికా ప్రయోజనాలకే ఖర్చుచేస్తామన్నారు. ఈ చమురుసరఫరా వెంటనే ప్రారంభం అవుతుందని ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్‌ను ఇందుకు సంబంధించి ప్రణాళిక సిద్ధంచేయాలని ఆదేశించామన్నారు. స్టోరేజి నౌకలద్వారా చమురు సరఫరా అవుతుందని, నేరుగా అమెరికా ఓడరేవుల్లోనే దిగుమతి అవుతుందని చెప్పారు.



# రూ.46వేల కోట్ల విలువైన బంగారం స్విస్‌కు తరలింపు

## వెనిజులా మాజీ అధ్యక్షుడు మదురోపై అభియోగాలు

**కారకాస్,జనవరి 7:** అమెరికా నిర్బంధంలో ఉన్న వెనిజులా మాజీ అధ్యక్షుడు నికొలస్ మదురో పెద్దమొత్తంలో బంగారాన్ని స్విట్జర్లాండ్‌కు తరలించారని ప్రచారంలోకి వచ్చింది. మొత్తం 5.20 బిలియన్ డాలర్లు అంటే భారతకరెన్సీలో సుమారు రూ.46 వేలకోట్ల వరకూ ఉన్న బంగారాన్ని తరలించినట్లు కస్టమ్స్ డేటా ఆధారాలతో మీడియా కథనాలు వెలువడ్డాయి. ఆర్థికసంక్షోభంలో ఉన్న ప్రభుత్వం నిలబెట్టేందుకు ప్రభుత్వం బంగారం విక్రయాలుచేస్తున్న సమయంలోనే ఈ తరలింపు జరిగినట్లు స్విస్ బ్రాడ్‌కాస్ట్‌సంస్థ వివరించింది. 2013 నుంచి 2016వరకూ వెనిజులా సెంట్రల్ బ్యాంకునుంచి సుమారు 113 మెట్రిక్‌టన్నుల విలువైన బంగారం తరలించినట్లు తెలుస్తోంది. మొత్తం 113 మెట్రిక్‌టన్నుల విలువైన బంగారం తరలింపుజరిగిందని తెలుస్తోంది. ఈయూ ఆంక్షలక్రమంలో 2017-2025వరకూ వెనిజులానుంచి స్విస్‌కు ఎలాంటి తరలింపులు జరగలేదు. మదురో ఆయన సహచరులకున్న ఆస్తులు స్తంభింపచేయాలని స్విట్జర్లాండ్ కూడా ఆదేశాలు జారీచేసింది. అయితే వాటి మొత్తం విలువ ఎంత ఉంటుందన్న సమాచారంలేదు. శుద్ధి సర్టిఫికేషన్‌కోసమే వెనిజులా ఈ బంగారం తరలించిందని తెలుస్తోంది. స్టోన్ ఎక్స్ మార్కెట్ ఆర్థికవేత్త రోనా ఒకానెల్‌మాట్లాడుతూ మదులో తొలిసారి అధ్యక్షుడుగా ఉన్న హయాంలో సెంట్రల్‌బ్యాంకునుంచి పెద్ద ఎత్తున అత్యవసర విక్రయాలుజరిగాయని, వాటిలో ఎక్కువ స్విస్‌కే వెళ్లాయని తెలిపారు. వెనిజులా ఆర్థికచెల్లింపులు అన్నీ కూడా బంగారం రూపంలో జరిగి ఉండవచ్చన్న సందేహం కూడా వ్యక్తంచేసారు. అలాగే ఆసియా ఇతర దేశాలకు చిన్నచిన్న కడ్డీలు, బార్‌లరూపంలో విక్రయాలు కూడాచేసి ఉండవచ్చని ఆమె అన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14